జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి | శనివారం 6 సెప్టెంబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## ఆందోళన వద్దు

**53 వేల మెట్రిక్ టన్నుల యూరియా వస్తోంది**

**అధికారిక లెక్కలు - గ్రౌండ్ లెవెల్ నిల్వలపై తనిఖీ చేయాలి**

**కలెక్టర్లతో టెలీకాన్ఫరెన్స్‌లో వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు**

**అమరావతి**

రాష్ట్రంలో యూరియా నిల్వలు, పంపిణీ, సరఫరాలపై క్రిష్ణా, ఎన్టీఆర్, శ్రీకాకుళం, బాపట్ల, విజయనగరం, కడప, ఏలూరు, శ్రీ సత్యసాయి జిల్లాల కలెక్టర్లతో వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు విజయవాడలోని క్యాంప్ కార్యాలయంలో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్లతో మంత్రి మాట్లాడుతూ జిల్లాల్లో యూరియా సరఫరా సమస్యలపై కలెక్టర్లు ప్రత్యేక దష్టి సారించి సమస్యలను అధిగమించాలని సూచించారు. అధికారిక లెక్కలు - గ్రౌండ్ లెవెల్ నిల్వల్లో ఎలాంటి తేడా లేకుండా పర్యవేక్షణ జరగాలని ఆదేశించారు. జిల్లాల్లో ఉన్న యూరియా నిల్వల వివరాలను తక్షణం - మిగతా3లో

## మధ్యవర్తిత్వంతో సత్వర న్యాయం




- ఇంటర్నేషనల్ మీడియేషన్ కాన్ఫరెన్సులో సీఎం చంద్రబాబు
- విశాఖలో ఏడీఆర్ సెంటర్ ఏర్పాటుకు సిద్ధం
- ఆల్టర్నేటివ్ డిస్ప్యూట్ రిజల్యూషన్ ద్వారా న్యాయం అందరికీ అందుబాటులోకి రావటంతో పాటు వేగంగా సమర్థవంతంగా చేరుతుంది
- మీడియేషన్ అంశం భారత్ కు కొత్తకాదని తరాలుగా మనకు అందుబాటులో ఉంది

**విశాఖపట్నం**

"పురాణాల్లో శ్రీకృష్ణుడు ఓ సమర్ధవంతమైన మధ్యవర్తిగా వ్యవహరించారు. గతంలో మన పూర్వీకులు, గ్రామపెద్దలు సమర్థంగా మధ్యవర్తిత్వప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ఈ వ్యవస్థలో మీడియేషన్, ఆర్బిట్రేషన్ ప్రక్రియలే ముఖ్య భూమిక పోషిస్తాయని అన్నారు. శుక్రవారం విశాఖలో జరిగిన ఇంటర్నేషనల్ మీడియేషన్ కాన్ఫరెన్సుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆల్టర్నేటివ్ డిస్ప్యూట్ రిజల్యూషన్ ద్వారా న్యాయం అందరికీ అందుబాటులోకి రావటంతో పాటు వేగంగా సమర్థవంతంగా చేరుతుందన్నారు. మీడియేషన్ అంశం భారత్ కు కొత్తకాదని తరాలుగా మనకు అందుబాటులో ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి ఇంకా మాట్లాడుతూ.. ' విశాఖపట్నంలో జ్యుడీషియల్, మధ్యవర్తిత్వ రంగాలపై చారిత్రాత్మక కాన్ఫరెన్స్ నిర్వహించటం - మిగతా3లో



## భారత్‌కు దూరమయ్యాం!

- "భారత్, రష్యాలను చైనాకు కోల్పోయినట్లు కనిపిస్తోంది. ఆ మూడు దేశాలకు ఉజ్వల, సుసంపన్నమైన భవిష్యత్తు ఉండాలని కోరుకుంటున్నా"
- ట్రంప్ తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో వ్యంగ్యంగా పోస్టు
- ట్రంప్ తీరువల్లే ఆ మూడు దేశాలు ఒక్కటయ్యాయనేది అమెరికాలోచర్చ



## అవి తప్పుదారి పట్టించేవి

- పీటర్ నవారో వ్యాఖ్యలపై మండిపడిన భారత్
- "ఈ రెండు దేశాలు వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పంచుకుంటున్నాయి
- మన ఉమ్మడి ప్రయోజనాలు, ప్రజాస్వామ్య విలువలు ఇందులో ఉన్నాయి"
- పరస్పర గౌరవం, ఉమ్మడి ప్రయోజనాల ఆధారంగా ఇరు దేశాల మధ్య సంబంధాలు ముందుకు సాగుతాయి
- అలస్కాలో జరుగుతున్న సంయుక్త సైనిక విన్యాసాలు ఇందుకు నిదర్శనం

## కొత్త దశలోకి భారత్-చైనా సంబంధాలు

- 2020 గల్వాన్ ఘర్షణ తర్వాత ఉద్రిక్తతలతో నిండిన ఈ సంబంధాలు, ఇప్పుడు ఆర్థిక, రాజకీయ అవసరాల ఆధారంగా సానుకూల మార్పుల వైపు సాగుతున్నాయి.
- మరోవైపు భారత్‌కు అనేక ప్రశ్నలు ఎదురవుతున్నాయి. కానీ మొదటి సమాధానం ట్రంప్ టారిఫ్ వారే చైనా-భారత్‌ను దగ్గర చేశాయి
- ట్రంప్ పరిపాలన భారత్‌పై 50 శాతం వరకు టారిఫ్‌లను విధించడం, రష్యా నుంచి చమురు కొనుగోళ్లను సాకుగా చూపడం ద్వారా భారత్-అమెరికా సంబంధాలకు గట్టి దెబ్బ





## మోదీ సర్కార్ మెగా డిఫెన్స్ ప్లాన్ రెడీ

- న్యూక్లియర్ వార్ షిప్స్, హైపర్ సోనిక్ మిస్సైల్స్, లేజర్, రోబోటిక్స్, ఏఐ ఆయుధాలతో భారీ ప్రణాళిక సిద్ధం
- నౌక దళం కోసం సరికొత్త ఎయిర్ క్రాఫ్ట్ క్యారియర్ నిర్మించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.
- పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ అనంతరం మోదీ ప్రభుత్వం అతిపెద్ద రక్షణ అభివృద్ధి ప్రణాళిక

## 18 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు

గవర్నర్ అబ్దుల్ నజీర్ నోటిఫికేషన్ విడుదల




**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ఈ నెల 18వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ శుక్రవారం నోటిఫికేషన్ విడుదల చేశారు. 18న ఉదయం 9 గంటలకు శాసనసభ ప్రారంభం కానుండగా అదే రోజు ఉదయం 10 గంటలకు శాసన మండలి ప్రారంభం కానుంది. అసెంబ్లీ ఎన్ని రోజులు నిర్వహిస్తారనేది బీఏసీ సమావేశంలో నిర్ణయం తీసుకుంటారు

## రాష్ట్రాభివృద్ధికి సహకారం అందించండి

- ప్రధాని మోదీని కోరిన మంత్రి లోకేశ్
- విశాఖలో యోగాంధ్ర నిర్వహణపై రూపొందించిన కాఫీ టేబుల్ బుక్‌ను ప్రధానికి ఇచ్చిన లోకేశ్
- ఏపీలో సెమీ కండక్టర్ యూనిట్ మంజూరు చేసినందుకు కతజ్ఞతలు
- రాష్ట్రంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల స్థాపనకు చేయూత అందించాలి
- విద్యాప్రమాణాల మెరుగుదలకు రాష్ట్ర విద్యారంగంలో అనేక సంస్కరణలు అమలు చేస్తున్నామని.. ఉన్నతవిద్యలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు సహకారం అందించాలి



**న్యూ ఢిల్లీ**

రాష్ట్రాభివృద్ధికి అన్నివిధాలా సహకారం అందించాలని మంత్రి నారా లోకేశ్ ప్రధాని నరేంద్రమోదీని కోరారు. ఈ సందర్భంగా విశాఖపట్నంలో యోగాంధ్ర నిర్వహణపై రూపొందించిన కాఫీ టేబుల్ బుక్‌ను ఈ సందర్భంగా ప్రధానికి లోకేశ్ బహుకరించారు. ప్రధాని నరేంద్ర మోదీతో మంత్రి నారా లోకేశ్ శుక్రవారం భేటీ అయ్యారు. కేంద్ర సాయం, పెండింగ్ ప్రాజెక్టులు, కేంద్ర పథకాల అమలు, తాజా రాజకీయ పరిస్థితులపై ప్రధానితో ఆయన చర్చించారు. సుమారు 45 నిమిషాల పాటు ఈ భేటీ సాగింది. రాష్ట్రంలో పెట్టుబడుల ఆకర్షణకు సహకారం అందించాలని ప్రధానిని లోకేశ్ కోరారు. ఏపీలో సెమీ కండక్టర్ యూనిట్ మంజూరు చేసినందుకు కతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల స్థాపనకు చేయూత అందించాలని - మిగతా3లో



## వందే భారత్ స్లీపర్ వర్షెన్ వచ్చేస్తోంది

- ఈ నెలాఖరికి పట్టాలెక్కనున్న తొలి రైలు
- ఈ రైళ్లకు ప్రయాణికుల నుంచి ఆదరణ లభిస్తుండడంతో సుదూర ప్రాంతాల ప్రయాణికులను దృష్టిలో పెట్టుకొని వందే భారత్‌లో స్లీపర్ వెర్షన్‌ను తీసుకువస్తున్న విషయం తెలిసిందే.
- ఈనెల చివరి నాటికి దేశంలోనే తొలి వందే భారత్ స్లీపర్ రైలు అందుబాటులోకి రానున్నట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడి

# కొత్త దశలోకి భారత్-చైనా సంబంధాలు



**న్యూఢిల్లీ :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన టారిఫ్‌లు భారత్‌పై ఒత్తిడి పెంచిన నేపథ్యంలో, భారత్?చైనా సంబంధాలు కొత్త దశలోకి అడుగుపెడుతున్నాయి. 2020 గల్వాన్ ఘర్షణ తర్వాత ఉద్రిక్తతలతో నిండిన ఈ సంబంధాలు, ఇప్పుడు ఆర్థిక, రాజకీయ అవసరాల ఆధారంగా సానుకూల మార్పుల వైపు సాగుతున్నాయి. మరోవైపు భారత్‌కు అనేక ప్రశ్నలు ఎదురవుతున్నాయి. కానీ మొదటి సమాధానం ట్రంప్ టారిఫ్ వారే చైనా?భారత్‌ను దగ్గర చేశాయి. ట్రంప్ పరిపాలన భారత్‌పై 50 శాతం వరకు టారిఫ్‌లను విధించడం, రష్యా నుంచి చమురు కొనుగోళ్లను సాకుగా చూపడం ద్వారా భారత్?అమెరికా సంబంధాలకు గట్టి దెబ్బ తీసింది. ఈ టారిఫ్‌లు భారత ఎగుమతులు, ముఖ్యంగా వస్త్రాలు, రత్నాలు, ఆభరణాలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఫలితంగా, భారత్ తన ఆర్థిక స్థిరత్వం కోసం చైనాతో వాణిజ్య సంబంధాలను బలోపేతం చేసుకునే దిశగా అడుగులు వేస్తోంది. 2024 అక్టోబర్‌లో రష్యాలో జరిగిన బ్రిక్స్ సదస్సులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ భేటీ, షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ (ఎస్‌సీఓ) సమావేశాల్లో ఇరు దేశాల నాయకుల సమావేశం ఈ మార్పుకు నాంది పలికింది. అమెరికా ఒత్తిడి ఎదుర్కొనేందుకు భారత్, చైనా కలిసి నిలబడాలనే సందేశాన్ని ఈ సమావేశాలు ఇచ్చాయి. చైనా కూడా ఈ టారిఫ్‌లను వ్యతిరేకిస్తూ, భారత్‌తో సహకారాన్ని పెంచుకునే దిశగా చర్యలు తీసుకుంటోంది. ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో చైనా రాయబారి జు ఫీహాంగ్, ఇరు దేశాల స్నేహం ఆసియా, ప్రపంచ ఆర్థిక వృద్ధికి మేలు చేస్తుందని పేర్కొన్నారు. 2020 గల్వాన్ లోయ ఘర్షణలో 20 మంది భారత సైనికులు, నలుగురు చైనా సైనికుల మరణం ఇరు దేశాల మధ్య సంబంధాలను తీవ్రంగా దెబ్బతీసింది. లద్దాఖ్‌లోని వాస్తవాధీన రేఖ (ఎల్ఏసీ) వెంబడి ఇరు దేశాలు భారీగా సైన్యాన్ని మోహరించాయి, ఇది మూడు నాలుగేళ్లపాటు ఉద్రిక్తతలను కొనసాగించింది. అయితే, 2014 తర్వాత చైనా భారత భూభాగంలో ఒక్క అంగుళం కూడా స్వాధీనం చేసుకోలేదని, గల్వాన్, డోక్లాం వంటి ప్రాంతాల్లో భారత సైన్యం దృఢంగా నిలబడిందని గమనించాలి. ఇక 1962 భారత్?చైనా యుద్ధంలో చైనా అక్సాయ్ చిన్‌లో 30 వేల చ.కి.మీ భూమిని ఆక్రమించుకుంది. ఆ తర్వాత కూడా అనేక సందర్భాల్లో చైనా సరిహద్దు అతిక్రమణలకు పాల్పడింది. అయితే, ఇటీవలి కాలంలో చైనా యుద్ధం కాకుండా శాంతి, సహకారాన్ని కోరుకుంటున్నట్లు కనిపిస్తోంది. 2024లో ఎస్‌సీవో సమావేశం తర్వాత చైనా సైనికులను ఉపసంహరించుకోవడం, కమాండెంట్ స్థాయి చర్చలు, విదేశాంగ మంత్రుల పరస్పర పర్యటనలు ఈ దిశలో సానుకూల సంకేతాలు. భారత ఆర్థిక స్థిరత్వం ఈ కొత్త విధానానికి పునాదిగా నిలుస్తోంది. 655 బిలియన్ డాలర్ల విదేశీ మారక నిల్వలు, 1% కన్నా తక్కువ జీడీపీ లోటు, నెలవారీ 68.7 బిలియన్ డాలర్ల ఎగుమతులు, 2.4% రిటైల్ ఇన్‌ఫ్లేషన్, 8.9% సివిల్ ఉత్పాదక రంగ వృద్ధి, 7.8% స్టీల్ వినియోగం వంటి గణాంకాలు భారత్ యొక్క ఆర్థిక బలాన్ని సూచిస్తున్నాయి. ప్రపంచంలో ఐదో అతిపెద్ద స్టాక్ మార్కెట్‌గా, 81 బిలియన్ డాలర్ల విదేశీ పెట్టుబడులతో భారత్ ఆర్థిక శక్తిగా ఉద్భవిస్తోంది. ఈ బలమైన ఆర్థిక నేపథ్యంలో భారత్ యుద్ధాన్ని కోరుకోవడం లేదు. అదే సమయంలో, చైనాతో వాణిజ్య సంబంధాలను బలోపేతం చేసుకుంటూనే, స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా చైనాపై ఆధారపడటాన్ని తగ్గించింది. గల్వాన్ ఘటన తర్వాత నీటిలో కరిగే ఎరువుల తయారీ టెక్నాలజీని అభివృద్ధి చేసుకోవడం ద్వారా చైనా నుంచి ఎరువుల దిగుమతులను గణనీయంగా తగ్గించింది. భారత్ చైనాతో సంబంధాలను మెరుగుపరుచుకుం టున్నప్పటికీ, పూర్తిగా నమ్మడం లేదు. 1962 యుద్ధం, నెహ్రూ హయాంలో చైనా దురాక్రమణలు, టిబెట్ విషయంలో అనుమానాలు వంటి గత అనుభవాల నేపథ్యంలో భారత్ అతి జాగ్రత్తగా వ్యవహరిస్తోంది. విదేశాంగ మంత్రి జైశంకర్ ప్రతిపాదించిన ఎనిమిది సూత్రాలు సరిహద్దు ఒప్పందాలకు కట్టుబడటం, ఎల్ఏసీని గౌరవించడం, శాంతి కొనసాగించడం చైనాతో సంబంధాలను నిర్వహించడంలో భారత్ యొక్క వ్యూహాత్మక దృష్టిని చూపిస్తున్నాయి. అదే సమయంలో, భారత్ అమెరికా ఆధిపత్యానికి చెక్ పెట్టేందుకు రష్యా, చైనా, జపాన్ వంటి దేశాలతో వాణిజ్య, రాజకీయ సంబంధాలను బలోపేతం చేస్తోంది. జపాన్‌తో 10 బిలియన్ డాలర్ల వాణిజ్య ఒప్పందం, బుల్లెట్ రైలు చర్చలు, ఆగ్నేయాసియా దేశాలతో వాణిజ్య ఒప్పందాలు భారత్ యొక్క బహుముఖ విధానాన్ని సూచిస్తున్నాయి. ఈ వ్యూహం ద్వారా భారత్ చైనాకు దగ్గరవుతూనే, దాని ఆధిపత్యానికి లొంగకుండా, అమెరికా ఒత్తిడిని తట్టుకునే సమతూక విధానాన్ని అవలంబిస్తోంది.

**BEFORE THE LD. ASSISTANT CHARITY COMMISSIONER-II,**
**IN THE PUBLIC TRUSTS REGISTRATION OFFICE**
**GREATER MUMBAI REGION, MUMBAI.**
Dharmadaya Ayukta Bhaavan, 1st Floor,
Sasmira Building, Sasmira Road, Worli, Mumbai- 400 030.
**PUBLIC NOTICE OF INQUIRY**
Change Report No. **ACC/II/7066/2025**
Filed by: **Shri Baikuntha Bihari Pati alias Brajhari Das,**
In the matter of : **"International Society for Krishna Consciousness" (ISKCON),** Mumbai,
**P.T.R. No. F/2179 (Mumbai).**

**To,**
**All concerned having interest -**

**WHEREAS** THE Reporting Trustee of the above trust has filed a Change Report under section 22 of the Maharashtra Public Trusts Act, 1950 for bringing the below described property on the record of the above-named trust and an inquiry is to be made by the Ld. Assistant Charity Commissioner -II, Greater Mumbai Region, Mumbai, viz.,

(1) Whether this property is the property of the trust? and could be registered in the name of the above Trust?

**DESCRIPTION OF THE IMMOVABLE PROPERTY-**

All that Agricultural land bearing in **Survey No. 275/AA3/2,** admeasuring **Ac.1-00Gts, Survey No. 275/AA4/1/2,** admeasuring **Ac.0-07Gts, Survey No. 275/AA5/2,** admeasuring **Ac.0-08Gts, Survey No. 275/AA2** admeasuring **Ac.0-08Gts, & Survey No. 275/EE,** admeasuring **Ac.0-01Gts,** Total admeasuring **Ac.1-24Gts,** Situated at **Medipally** Village, **Medipally** Grampanchayath, **Moinabad** Mandal, **Ranga Reddy** District, A.P., Registration at District Sub-Registrar Shankarpally, Ranga Reddy District and bounded as follows:-

**Boundaries in Sy. No. 275/AA3/2, Ac.1-00Gts,**
NORTH : Agriculture land of K. Ananthaiah & K. Laxmi
SOUTH : Agriculture land of Narender Goud & Aruna
EAST : Agriculture land of Santosh Reddy
WEST : Agriculture land of K. Dasharath & others

**Boundaries in Sy. No. 275/AA4/1/2, Ac.0-07Gts,**
NORTH : Agriculture land of K. Laxmaiah
SOUTH : Agriculture land of Aruna
EAST : Agriculture land of Santosh Reddy
WEST : Agriculture land of K. Laxmaiah.

**Boundaries in Sy. No. 275/AA5/2, Ac.0-08Gts,**
NORTH : Agriculture land of K. Dasharath & Kumar
SOUTH : Agriculture land of Narender Goud
EAST : Agriculture land of K. Laxmaiah
WEST : Agriculture land of Aruna

**Boundaries in Sy. No. 275/AA2 Ac.0-08Gts,**
NORTH : Agriculture land of Ashaiah & 16 Feet Wide Road
SOUTH : Agriculture land of K. Laxmaiah
EAST : Agriculture land of Santosh Reddy
WEST : Agriculture land of K. Dasharath & Kumar

**Boundaries in Sy. No. 275/EE, Ac.0-01Gts,**
NORTH : Agriculture land of K. Dasharath & Kumar
SOUTH : Agriculture land of K. Anthaiah
EAST : Agriculture land of Santosh Reddy
WEST : 16 Feet Wide Road.

**Total Valuation – Rs. 21,00,000/- (Rupees Twenty-One Lakhs only).**

This is to call upon you to submit your objections, if any, in the matter before the Ld. Assistant Charity Commissioner-II, Greater Mumbai Region, Mumbai at the above address in person or by a pleader within 30 days from the date of publication of this notice.

Given under my hand and seal of the Hon'ble Joint Charity Commissioner, Greater Mumbai Region, Mumbai.

This **3rd** day of the month of **September, 2025.**

Seal

**Sd/-**
**Superintendent (J)**
**Public Trusts Registration Office,**
**Greater Mumbai Region, Mumbai**

**BEFORE THE LD. ASSISTANT CHARITY COMMISSIONER-II,**
**IN THE PUBLIC TRUSTS REGISTRATION OFFICE**
**GREATER MUMBAI REGION, MUMBAI.**
Dharmadaya Ayukta Bhaavan, 1st Floor,
Sasmira Building, Sasmira Road, Worli, Mumbai- 400 030.
**PUBLIC NOTICE OF INQUIRY**
Change Report No. **ACC/II/7067/2025**
Filed by: **Shri Baikuntha Bihari Pati alias Brajhari Das,**
In the matter of : **"International Society for Krishna Consciousness" (ISKCON), Mumbai,**
**P.T.R. No. F/2179 (Mumbai).**

**To,**
**All concerned having interest -**

**WHEREAS** THE Reporting Trustee of the above trust has filed a Change Report under section 22 of the Maharashtra Public Trusts Act, 1950 for bringing the below described property on the record of the above-named trust and an inquiry is to be made by the Ld. Assistant Charity Commissioner -II, Greater Mumbai Region, Mumbai, viz.,

(1) Whether this property is the property of the trust? and could be registered in the name of the above Trust?

**DESCRIPTION OF THE IMMOVABLE PROPERTY-**

**All that agricultural land admeasuring Ac.0.3600Gts. in Medipalle Village, Moinabad, Rangareddy District having Pattadar pass book-cum-title deed Number T05180010773 and bounded by :**

| S. No. | Survey No. | Extent Transferred (Ac.Gts) | NORTH | SOUTH | EAST | WEST |
|---|---|---|---|---|---|---|
| 1 | 275/AA/2/1/1 | 0.0742 | SURVEY NUMBER: 275/PART | SURVEY NUMBER: 275/PART | SURVEY NUMBER: 275/PART | SURVEY NUMBER: 275/PART |
| 2 | 275/EE/2/1/2 | 0.0200 | SURVEY NUMBER: 275/PART | SURVEY NUMBER: 275/PART | SURVEY NUMBER: 275/PART | SURVEY NUMBER: 275/PART |
| 3 | 275/EE2/1/1/2 | 0.0335 | SURVEY NUMBER: 275/PART | SURVEY NUMBER: 275/PART | SURVEY NUMBER: 275/PART | SURVEY NUMBER: 275/PART |
| 4 | 275/EE2/1/1/ 1/13 | 0.0464 | SURVEY NUMBER: 275/PART | SURVEY NUMBER: 275/PART | SURVEY NUMBER: 275/PART | SURVEY NUMBER: 275/PART |
| 5 | 275/EE2/1/1/1 /1/2 | 0.0478 | SURVEY NUMBER: 275/PART | SURVEY NUMBER: 275/PART | SURVEY NUMBER: 275/PART | SURVEY NUMBER: 275/PART |
| 6 | 275/AA2/2/2 | 0.0260 | SURVEY NUMBER: 275/PART | SURVEY NUMBER: 275/PART | SURVEY NUMBER: 275/PART | SURVEY NUMBER: 275/PART |
| 7 | 275/EE2/1/1/ 1/2 | 0.0045 | SURVEY NUMBER: 275/PART | SURVEY NUMBER: 275/PART | SURVEY NUMBER: 275/PART | SURVEY NUMBER: 275/PART |
| 8 | 275/EE2/2 | 0.0478 | SURVEY NUMBER: 275/PART | SURVEY NUMBER: 275/PART | SURVEY NUMBER: 275/PART | SURVEY NUMBER: 275/PART |
| 9 | 275/AA2/2/1/2 | 0.0598 | SURVEY NUMBER: 275/PART | SURVEY NUMBER: 275/PART | SURVEY NUMBER: 275/PART | SURVEY NUMBER: 275/PART |

**Total Valuation- Rs. 11,81,250/-**
**(Total Rupees Eleven Lakhs Eighty-one Thousand Two Hundred Fifty Only).**

This is to call upon you to submit your objections, if any, in the matter before the Ld. Assistant Charity Commissioner-II, Greater Mumbai Region, Mumbai at the above address in person or by a pleader within 30 days from the date of publication of this notice.

Given under my hand and seal of the Hon'ble Joint Charity Commissioner, Greater Mumbai Region, Mumbai.

This **3rd** day of the month of **September, 2025.**

Seal

**Sd/-**
**Superintendent (J)**
**Public Trusts Registration Office,**
**Greater Mumbai Region, Mumbai**

# భారత్‌కు దూరమయ్యాం!

**ఇంటర్నెట్ డెస్క్:** భారత్- అమెరికా సంబంధాలపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరు దేశాల మధ్య సంబంధాలు దిగజారాయనే అర్థంలో మాట్లాడిన ఆయన.. తాము భారత్, రష్యాలకు దూరమైనట్లే అని వ్యాఖ్యానించారు. షాంఘై సహకార సంస సదస్సులో మోదీ, పుతిన్, జిన్‌పింగ్‌లు కలిసి ఉన్న ఫొటోను షేర్ చేసిన ట్రంప్.. ఆ మూడు దేశాలకు ఉజ్వల భవిష్యత్తు కలిగి ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు.

"భారత్, రష్యాలను చైనాకు కోల్పోయినట్లు కనిపిస్తోంది. ఆ మూడు దేశాలకు ఉజ్వల, సుసంపన్నమైన భవిష్యత్తు ఉండాలని కోరుకుంటున్నా" అని ట్రంప్ తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో వ్యంగ్యంగా పోస్టు పెట్టారు.

**సుంకాలతో.. అమెరికాకు నెలలో రూ.2.73లక్షల కోట్ల ఆదాయం!**

ప్రతీకార సుంకాలతో ప్రపంచ దేశాలపై ట్రంప్ విరుచుకుపడు తున్న వేళ.. తియాన్‌జిన్ వేదికగా జరిగిన ఎస్‌సీవో సదస్సులో రష్యా, చైనా, భారత్ అధినేతలు ఒకే వేదికపై కనిపించారు. అంతర్జాతీయంగా ఎదురవుతున్న సవాళ్లపై చర్చించిన వీరు.. తామంతా ఏకతాటిపై ఉన్నట్లు సంకేతాలిచ్చారు. వీరి సమావేశంపై ప్రపంచవ్యాప్తంగా చర్చ జరిగింది. ట్రంప్ తీరువల్లే ఆ మూడు దేశాలు ఒక్కటయ్యాయనే వాదన కూడా అమెరికాలో వినిపించింది. ఈ నేపథ్యంలో మిత్ర దేశంగా ఉన్న భారత్ దూరమైనట్లు ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

ఈసారి ఆ ముగ్గురి ఫోటో.. ట్రంప్‌లో వణుకు మొదలైంది..!

డొనాల్డ్ ట్రంప్.. నిన్న, మొన్నటి వరకూ ప్రపంచ దేశాలకు నిద్ర లేకుండా చేశారు. సుంకాల విధింపుతో పలు దేశాలకు నిద్ర లేకుండా చేసిన ట్రంప్‌కు ఇప్పుడు నిద్ర కరువైనట్లుంది. చైనా వేదికగా జరిగిన షాంఘై కో-ఆపరేషన్ ఆర్గనైజేషన్ (ఎస్‌సీఓ) సదస్సు తర్వాత ట్రంప్ నోటి మాటలు కచ్చితంగా రావడం లేదు.. వెన్నులో వణుకు పుట్టిన మనిషి ఎలా బాధ పడతాడో అలా వ్యవహరిస్తున్నారు ట్రంప్. చైనా, భారత్, రష్యాల మైత్రిపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఏమన్నారంటే.. ఆ మూడు దేశాల మైత్రి చాలా కాలం కొనసాగవచ్చు అంటూనే, తాము భారత్, రష్యాలను కోల్పోయామన్నారు. అదే సమయంలో కుట్ర పూరిత చైనాతో భారత్, రష్యాలు జట్టు కట్టడం విచారకమరన్నారు. తమతో దాదాపు ఆ రెండు దేశాల సత్సంబంధాలు తెగిపోయినట్లేనని మరొకవైపు విచారం వ్యక్తం చేశారు.

చైనా వేదికగా జరిగిన షాంఘై సదస్సు, ఆ దేశం నిర్వహించిన అతిపెద్ద.. శక్తివంతమైన సైనిక పరేడ్‌పైనే ట్రంప్ ప్రధానంగా దృష్టి సారించారు. చైనా సైనిక పరేడ్‌కు పుతిన్‌తో పాటు ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జాంగ్ ఉన్ హాజరు కావడం కూడా ట్రంప్ నోటిలో ఎలక్కాయ పడ్డట్లు అయ్యింది. నోటి మాట రాక, తన సోషల్ మీడియా సైట్ 'ట్రూత్' వేదికగా వరుస పోస్ట్‌లు పెడుతున్నారు ట్రంప్. ముందుగా చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు పుతిన్, నార్త్ కొరియా అధ్యక్షుడు కిమ్ జాంగ్ ఉన్ ఫోటోలు పెట్టి.. తన అసహనం వ్యక్తం చేసిన ట్రంప్.. మళ్లీ గంటల వ్యవధిలోనే చైనా అధ్యక్షుడు, భారత్ ప్రధాని మోదీ, రష్యా అధ్యక్షులతో ఉన్న ఫోటోలను తన సోషల్ మీడియా సైట్‌లో పెట్టి మూడు దేశాల మైత్రిపై స్పందించారు. ఆ మూడు దేశాల మైత్రి చాలా కాలం కొనసాగుతుందంటూనే ఎక్కడో తెలియని అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఇక భారత్, రష్యాలు తమతో లేవనే బాధను కక్కలేక మింగలేక అన్న చందంగా పంచుకున్నారు.

**ట్రంప్‌పై వ్యతిరేక స్వరం**

ఇక అమెరికాలో ట్రంప్‌పై వ్యతిరేక స్వరం ఎక్కువైంది. ట్రంప్ వ్యతిరేక వర్గం ప్రత్యేకంగా ఆయన చర్యలను తప్పుబడుతోంది. చైనాతో భారత్, రష్యాలు జట్టు కట్టడం కచ్చితంగా ప్రతీ అమెరికన్ వెన్నులో వణుకు పుట్టిస్తుందంటూ ఆ దేశ రాజకీయ విశ్లేషకుడు వేన్ జోన్స్ అభిప్రాయపడ్డారు. చైనాలో జరిగిన షాంఘై సదస్సు మూడు దేశాల(చైనా, రష్యా, భారత్)ల మధ్య జరిగిన చారిత్రాత్మక సదస్సుగా అభివర్ణించారు. 'ఒక్కసారి వెనక్కి తిరిగి చూస్తే ఆ మూడు దేశాలు భారీ ఒప్పందాల దిశగా అడుగులు వేశాయి. మోదీ, పుతిన్, జిన్‌పింగ్ కలిసి దిగిన ఫోటోలే అందుకు నిదర్శనం. ఇక్కడ ఇరాన్, నార్త్ కొరియాలు కూడా కలిశాయి. ఇది ప్రతీ అమెరికన్‌కు వెన్నులో వణుకుపుట్టించే అంశం' అంటూ ట్రంప్ పరిపాలనపై పరోక్షంగా సెటైర్లు వేశారు వేన్ జోన్స్

**ట్రంప్‌లో అది పశ్చాత్తాపమేనా?**

ఈసారి జరిగిన షాంఘై సదస్సు ప్రతీ అమెరికన్ వెన్నులో వణుకే పుట్టించేది అన్న వేన్ జోన్స్ వ్యాఖ్యలకు బలం చేకూరుస్తూ ట్రంప్ పదే పదే పోస్టులు పెట్టడం ఇప్పుడు ఆయనకు వెన్నులో వణుకు మొదలైందనడానికి సంకేతంగా చెప్పొచ్చు.

**BEFORE THE LD. ASSISTANT CHARITY COMMISSIONER-II,**
**IN THE PUBLIC TRUSTS REGISTRATION OFFICE**
**GREATER MUMBAI REGION, MUMBAI.**
Dharmadaya Ayukta Bhaavan, 1st Floor,
Sasmira Building, Sasmira Road, Worli, Mumbai- 400 030.
**PUBLIC NOTICE OF INQUIRY**
Change Report No. **ACC/II/7068/2025**
Filed by: **Shri Baikuntha Bihari Pati alias Brajhari Das,**
In the matter of : **"International Society for Krishna Consciousness" (ISKCON), Mumbai,**
**P.T.R. No. F/2179 (Mumbai).**

**To,**
**All concerned having interest -**

**WHEREAS** THE Reporting Trustee of the above trust has filed a Change Report under section 22 of the Maharashtra Public Trusts Act, 1950 for bringing the below described property on the record of the above-named trust and an inquiry is to be made by the Ld. Assistant Charity Commissioner -II, Greater Mumbai Region, Mumbai, viz.,

(1) Whether this property is the property of the trust? and could be registered in the name of the above Trust?

**DESCRIPTION OF THE IMMOVABLE PROPERTY-**

**All that agricultural land admeasuring Ac.0.3600Gts. in Medipalle Village, Moinabad, Rangareddy District having Pattadar pass book-cum-title deed Number T05180010774 and bounded by :**

| S. No. | Survey No. | Extent Transferred (Ac.Gts) | NORTH | SOUTH | EAST | WEST |
|---|---|---|---|---|---|---|
| 1 | 275/AA3/3/2/2 | 0.0335 | SURVEY NUMBER: 275/PART | SURVEY NUMBER: 275/PART | SURVEY NUMBER: 275/PART | SURVEY NUMBER: 275/PART |
| 2 | 275/AA2/3/1/2 | 0.0324 | SURVEY NUMBER: 275/PART | SURVEY NUMBER: 275/PART | SURVEY NUMBER: 275/PART | SURVEY NUMBER: 275/PART |
| 3 | 275/EE3/1/2 | 0.0324 | SURVEY NUMBER: 275/PART | SURVEY NUMBER: 275/PART | SURVEY NUMBER: 275/PART | SURVEY NUMBER: 275/PART |
| 4 | 275/EE3/2 | 0.0478 | SURVEY NUMBER: 275/PART | SURVEY NUMBER: 275/PART | SURVEY NUMBER: 275/PART | SURVEY NUMBER: 275/PART |
| 5 | 275/EE3/1/1/2 | 0.0324 | SURVEY NUMBER: 275/PART | SURVEY NUMBER: 275/PART | SURVEY NUMBER: 275/PART | SURVEY NUMBER: 275/PART |
| 6 | 275/AA5/3/2/ 1/2 | 0.0335 | SURVEY NUMBER: 275/PART | SURVEY NUMBER: 275/PART | SURVEY NUMBER: 275/PART | SURVEY NUMBER: 275/PART |
| 7 | 275/AA5/3/2/1/3 | 0.0030 | SURVEY NUMBER: 275/PART | SURVEY NUMBER: 275/PART | SURVEY NUMBER: 275/PART | SURVEY NUMBER: 275/PART |
| 8 | 275/AA2/3/1/1/2 | 0.0074 | SURVEY NUMBER: 275/PART | SURVEY NUMBER: 275/PART | SURVEY NUMBER: 275/PART | SURVEY NUMBER: 275/PART |
| 9 | 275/AA2/3/1/1/1 | 0.0742 | SURVEY NUMBER: 275/PART | SURVEY NUMBER: 275/PART | SURVEY NUMBER: 275/PART | SURVEY NUMBER: 275/PART |
| 10 | 275/EE3/1/1/3 | 0.0174 | SURVEY NUMBER: 275/PART | SURVEY NUMBER: 275/PART | SURVEY NUMBER: 275/PART | SURVEY NUMBER: 275/PART |
| 11 | 275/AA2/3/2 | 0.0460 | SURVEY NUMBER: 275/PART | SURVEY NUMBER: 275/PART | SURVEY NUMBER: 275/PART | SURVEY NUMBER: 275/PART |

**Total Valuation – Rs. 11,81,250/-**
**(Total Rupees Eleven Lakhs Eighty-one Thousand Two Hundred Fifty Only).**

This is to call upon you to submit your objections, if any, in the matter before the Ld. Assistant Charity Commissioner-II, Greater Mumbai Region, Mumbai at the above address in person or by a pleader within 30 days from the date of publication of this notice.

Given under my hand and seal of the Hon'ble Joint Charity Commissioner, Greater Mumbai Region, Mumbai.

This **3rd** day of the month of **September, 2025.**

Seal

**Sd/-**
**Superintendent (J)**
**Public Trusts Registration Office,**
**Greater Mumbai Region, Mumbai**

## అవి తప్పుదారి పట్టించేవి..



**ఇంటర్నెట్ డెస్క్:** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో ఇటీవల భారత్‌పై నోరుపారేసుకున్న విషయం తెలిసిందే. కొన్ని వర్గాలను లక్ష్యంగా చేసుకుని రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై తాజాగా భారత్ స్పందించింది. వీటిని తీవ్రంగా ఖండించింది. నవారో వ్యాఖ్యలపై దేశ విదేశాంగ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మండిపడ్డారు. అవి సరైనవి కావని.. తప్పుదారి పట్టించేవని తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. భారత్, అమెరికాల మధ్య సంబంధాలు ఎంతో కీలకమని ఈ సందర్భంగా జైస్వాల్ పేర్కొన్నారు. "ఈ రెండు దేశాలు వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పంచుకుంటున్నాయి. మన ఉమ్మడి ప్రయోజనాలు, ప్రజాస్వామ్య విలువలు ఇందులో ఉన్నాయి" అని వెల్లడించారు. పరస్పర గౌరవం, ఉమ్మడి ప్రయోజనాల ఆధారంగా ఇరు దేశాల మధ్య సంబంధాలు ముందుకు సాగుతాయని తాను ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. అలస్కాలో జరుగుతున్న సంయుక్త సైనిక విన్యాసాలు ఇందుకు నిదర్శనమని చెప్పారు. ఇరు దేశాల మధ్య చర్చలు కొనసాగుతున్నాయని.. అమెరికాతో సంబంధాలను బలోపేతం చేసుకునేందుకు భారత్ కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.

"రష్యాకు భారత్ లాండ్రోమ్యాట్‌లా పనిచేస్తోంది. మీకు తెలుసా.. ఓ వర్గం లబ్ధి పొందేందుకు భారత ప్రజలను పణంగా పెడుతోంది. మనం దానిని అడ్డుకోవాలి. అది ఉక్రెయిన్ వాసులను చంపుతోంది. మనం (అమెరికన్లు) చెల్లింపుదారులుగా ఏం చేయాలో అది చేయాలి" అని ఇటీవల నవారో వ్యాఖ్యలు చేశారు. అదే సమయంలో మాస్కో, బీజింగ్‌తో భారత్ సంబంధాలు ప్రపంచ స్థిరత్వాన్ని దెబ్బతీస్తాయంటూ నవారో ఆందోళన వ్యక్తంచేశారు. "అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి అధినేత అయిన మోదీ ఓ గొప్ప నాయకుడు. కానీ, పుతిన్, జిన్‌పింగ్‌తో ఎందుకు అంటకాగుతున్నారో నాకు అర్థం కావడంలేదు" అని వ్యాఖ్యానించారు.

## మోదీ సర్కార్ మెగా డిఫెన్స్ ప్లాన్ రెడీ

**ఢిల్లీ:** మోదీ సర్కార్ 15 ఏళ్ల ప్రణాళికను ఆవిష్కరించింది. సైనిక దళాల ఆధునికీకరణకు భారత రక్షణ మంత్రిత్వ శాఖ మెగా డిఫెన్స్ ప్లాన్ రూపొందించింది. న్యూక్లియర్ వార్ షిప్స్, హైపర్ సోనిక్ మిస్సైల్స్, లేజర్, రోబోటిక్స్, ఏఐ ఆయుధాలతో భారీ ప్రణాళిక సిద్ధం చేసింది. నౌక దళం కోసం సరికొత్త ఎయిర్ క్రాఫ్ట్ క్యారియర్ నిర్మించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ అనంతరం మోదీ ప్రభుత్వం అతిపెద్ద రక్షణ అభివృద్ధి ప్రణాళికను ప్రకటించింది. దీని ద్వారా భారత సాయుధ దళాలను బిలియన్ల డాలర్ల పెట్టుబడితో అత్యాధునిక సాంకేతికతతో ఆధునీకరించనున్నారు. ఈ రోడ్ మ్యాప్ ప్రకారం, భారత్ తన ఆయుధాగారంలోకి అణుశక్తితో నడిచే యుద్ధ నౌకలు, నెక్ట్స్ జనరేషన్ యుద్ధ ట్యాంకులు, హైపర్‌సోనిక్ క్షిపణులు, స్టెల్త్ బాంబర్ డ్రోన్లు, %ూ×%- ఆధారిత ఆయుధాలు, అంతరిక్ష ఆధారిత యుద్ధ సాంకేతికతను చేర్చనుంది. భారత సైన్యం.. టి-72 యుద్ధ ట్యాంకులకు బదులుగా దాదాపు 1,800 అత్యాధునిక ట్యాంకులను, పర్వత ప్రాంత యుద్ధం కోసం 400 తేలికపాటి ట్యాంకులను, 50,000 ట్యాంకులకు అమర్చే యాంటీ-ట్యాంక్ గైడెడ్ క్షిపణులను, 700 రోబోటిక్ కౌంటర్-%×జుణ% వ్యవస్థలను చేర్చుకోనుంది. నౌకా దళం ఒక కొత్త విమాన వాహక నౌక, 10 అధునాతన యుద్ధ నౌకలు, 7 ఆధునిక కార్వెట్‌లు, 4 ల్యాండింగ్ డాక్ ప్లాట్‌ఫారమ్‌లను పొందనుంది. యుద్ధ నౌకల కోసం అణు చోదక వ్యవస్థ, ఎలక్ట్రోమాగ్నెటిక్ ఎయిర్‌క్రాఫ్ట్ లాంచ్ సిస్టమ్‌లకు కూడా ఆమోదం లభించింది.

## ఫేస్‌బుక్‌లో జుకర్ బర్గ్ బ్యాన్.. కేసేసిన జుకర్ బర్గ్




**వాషింగ్టన్:** ఫేస్‌బుక్‌లో తనని బ్యాన్‌చేయడంపై జుకర్ బర్గ్ కోర్టులో కేసు వేశాడు. ఈ కేసు ఇప్పటిది కాదు.. గత ఎనిమిదేళ్లుగా కోర్టులో నలుగుతూనే ఉంది. ఇంతకీ.. ఫేస్‌బుక్ తనని బ్యాన్ చేయడంపై జుకర్ బర్గ్ కేసు ఎందుకు పెట్టారని అనుకుంటు న్నారా? అమెరికాలో 38వ అతిపెద్ద రాష్ట్రం ఇండియానా. ఇప్పుడీ రాష్ట్రానికి చెందిన మార్క్ స్టీవెన్ జుకర్‌బర్గ్ అనే న్యాయవాది.. మెటా అధినేత మార్క్ జుకర్‌బర్గ్‌పై న్యాయపోరాటం చేస్తున్నారు. గత ఎనిమిదేళ్లుగా మెటా(గతంలో ఫేస్‌బుక్) తన అకౌంట్‌ను బ్యాన్ చేసిందని, ఫలితంగా భారీ మొత్తంలో నష్టపోయినట్లు కోర్టులో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ న్యాయవాది పేరు మార్క్ జుకర్ బర్గ్. కానీ అతను మెటావర్స్ నిర్మించడంలో కాదు. దివాళా కేసుల్లో వాదిస్తుంటారు. 2017 నుండి తన న్యాయ సేవలను ప్రచారం చేసేందుకు ఫేస్‌బుక్ పేజీని ప్రారంభించారు. ఇందుకోసం 11వేల డాలర్ల కంటే ఎక్కువ మొత్తంలో ఖర్చు చేశాడు. కానీ అతని పేజీని తరచూ ఫేస్‌బుక్ బ్లాక్ చేస్తూనే ఉంది. ఎందుకు అని ప్రశ్నిస్తే.. మీరు ఫేస్‌బుక్ అధినేత జుకర్‌బర్గ్‌ను అనుకరిస్తున్నారనే సమాధానం చెబుతోంది. తనను తానే నిరూపించుకోవడం అతనికి రోజువారీ తలనొప్పిగా మారింది. ఇదే విషయంపై స్థానిక టీవీ ఛానల్‌కు మాట్లాడుతూ, "బిలియనీర్ జుకర్‌బర్గ్ స్కూల్ పూర్తిచేసేలోపే నేను న్యాయవాదిగా పని చేస్తున్నాను' అని చెప్పారు. ఇది మీకు వ్యంగ్యంగా అనిపించవచ్చు. కానీ ఆర్థికంగా నష్టపోయేది నేనే కదా. డబ్బుపోయా, శనిపట్టుకుంది అన్న చందంగా ఫేస్‌బుక్ నా అకౌంట్‌ను బ్యాన్ చేయడంతో బిజినెస్‌ను కోల్పోయాను. అనే వెబ్‌సైట్‌ను ప్రారంభించి అందులో తన సర్వీసులు అందిద్దామంటే ఆఫ్‌లైన్‌లో క్లయింట్స్‌కాల్స్ చేస్తే ప్రాంక్ కాల్ అనుకుని కట్ చేస్తున్నారని కోర్టులో వాపోతున్నారు. 'నేను మార్క్ స్టీవెన్, అతను మార్క్ ఎలియట్. ఇది సరదాగా చెప్పడం లేదు. మెటా నిర్ణయం వల్ల నేను వేలాది డాలర్లు నష్టపోవడం నాకు కోపం తెప్పించింది. 40 ఏళ్లుగా న్యాయవృత్తిలో ఉన్నా. ఫేస్‌బుక్ వ్యవస్థాపకుడు మార్క్ ఎలియట్ జుకర్‌బర్గ్ చిన్నపిల్లవాడిగా ఉన్నప్పటి నుంచే నేను ఈ వృత్తిలో ఉన్నా. నన్ను మెటాలో బ్యాన్ చేయడం తగదు అని అన్నారు. ఈ సందర్భంగా ఫేస్‌బుక్ వ్యవస్థాపకుడికి ఓ ఆఫర్ కూడా ఇచ్చాడు. ఈ గ్రహం మీద అత్యంత ధనవంతులలో ఒకరైన జుకర్‌బర్గ్ తనని క్షమించమని కోరవచ్చు. లేదంటే అతని పడవలో గడిపేందుకు నాకు ఓ వారం రోజుల పాటు అనుమతిస్తే.. కోర్టులు, కేసులు అవసరం ఉండదని చెప్పాడు. మార్క్ స్టీవెన్ దావా వేయడంపై మెటా స్పందించింది. జుకర్‌బర్గ్‌కి కృతజ్ఞతలు తెలుపుతున్నాం. ఈ సమస్య మళ్లీ జరగకుండా చర్యలు తీసుకుంటున్నాం'అని పేర్కొంది.

# కూటమి నేతల్లో ఓవర్ కాన్ఫిడెన్స్

**విజయవాడ :** అత్యధిక స్థానాలు గెలిచినప్పుడు అతి విశ్వాసం ఎక్కువగా ఉంటుంది. ఇక మనకు తిరుగేలేదనిపిస్తుంది. మరో కొన్ని దశాబ్దాల పాటు తమదే విజయం అని భ్రమిస్తుంది. అది ఎవరికైనా అంతే జరగుతుంది. అంతా ఫీల్ గుడ్ ఫ్యాక్టరే కనపడుతుంది. గతంలో వైసీపీ అధినేత జగన్ కూడా 151 నియోజకవర్గాల్లో గెలుపు సాధించగాలనే ఆయనను ఎవరూ పట్టుకోలేకపోయారు. ఇక మరో ముప్పయేళ్లు తానే సీఎం అని చెప్పుకొచ్చారు. టీడీపీ పూర్తిగా పతనమయిందని కూడా వ్యాఖ్యానించారు. ఇప్పుడు కూడా చంద్రబాబు, పవన్ కల్యాణ్ లు అదే తరహాలో కనిపిస్తున్నారు. మొన్నటి ఎన్నికల్లో వచ్చిన ఫలితాలను చూసి 2029 ఎన్నికల్లోనూ తమదే విజయం అని గట్టిగా నమ్ముతున్నారు. తాము చేస్తున్నసంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి తమను మరోసారి అందలం ఎక్కిస్తుందని గుడ్డి నమ్మకంతో ఉన్నట్లు కనిపిస్తుంది. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు అలా లేవు. ఎమ్మెల్యేలపై ఏడాదిలోనే తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుంది. చంద్రబాబు ఎంత కష్టపడినా, పవన్ కల్యాణ్ తాను నీతి నిజాయితీగా ఉన్నానని చెబుతున్నప్పటికీ లోకల్ పాలిటిక్స్ కూటమిని గెలుపుదిశగా నడిపించలేవన్న విషయాన్ని గ్రహించాలి. ఎమ్మెల్యేలు చేస్తున్న పనికి ఏం చర్యలు తీసుకున్నప్పటికీ రానున్న ఎన్నికల్లో గెలుపు అనేది చాలా కష్టమేనని రాజకీయ విశ్లేషకులు సయితం అంగీకరిస్తున్నారు. ఎందుకంటే ఎమ్మెల్యేలను మార్చినా, వారి ప్రభావం ఖచ్చితంగా నియోజకవర్గంలో పడుతుందని గత ఎన్నికల్లో వైసీపీ అధినేత తీసుకున్న నిర్ణయాలే ఉదాహరణ అని గుర్తుంచుకుంటే మంచిది. గత ఎన్నికల్లో 164 స్థానాల్లో కూటమి గెలిచిన తర్వాత ఎక్కువమంది నియోజక వర్గ ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గానికి సామంతరాజుగా మారిపోయారు. అక్కడ చంద్రబాబు, లోకేశ్ ఆదేశాలు చెల్లుబాటు కావు. ప్రతిపక్ష బలహీనంగా ఉండటంతో చంద్రబాబు గుడ్డినమ్మకంతో ముందుకు వెళుతున్నారు. పవన్ కల్యాణ్ కూడా వైసీపీని ఇక అధికారంలోకి రానిచ్చేది లేదని బీరాలు పలుకుతున్నారు. కాని 2024 వరకూ ఆ మాటలను జనం నమ్మారు. ఇక పవన్ కల్యాణ్ మాటలను కూడా జనం విశ్వసించే పరిస్థితుల్లో లేరన్నది వాస్తవం. ఎంత చెప్పినా,



ఎన్ని శపథాలు చేసినా.. ఎంత గ్లామర్ ఉన్నప్పటికీ రాజకీయాలనేవి అందలం ఎక్కించినంత సులువుగానే కిందకు పడేస్తాయన్నవిషయాన్ని మరచి ఇద్దరు నేతలు వ్యవహరిస్తున్నారన్న కామెంట్స్ బలంగా వినపడుతున్నాయి. ఎంత బాగా పరిపాలన చేసినా.. ఎన్ని సంక్షేమ పథకాలను అమలు చేసినా.. ఇదిగో అభివృద్ధి అని చాటి చెప్పినా ప్రజలు మార్పు కోరుకుంటారు. అది చంద్రబాబును, పవన్ కల్యాణ్ ను చూసి ఓటెయ్యరు. తమ నియోజకవర్గంలో ఎమ్మెల్యేలు ఈ ఐదేళ్ల పాటు వ్యవహరించిన తీరును బేరీజు వేసుకుని జనం ఓట్లేస్తారు. పథకాలు ఎవరు వచ్చినా ఇస్తారు. అభివృద్ధి అనేది ఎవరు వచ్చినా జరుగుతుందన్న నమ్మకం జనంలో ఉంటుంది. అదే సమయంలో నియోజకవర్గంలో ఎమ్మెల్యేలను చూసి మాత్రమే ఒక నిర్ణయానికి వచ్చేస్తారు. అది పార్టీలకు శాపంగా మారుతుందని గుర్తుంచుకోవాలి. అందుకే గుడ్డిగా నమ్మకుండా మరో నాలుగేళ్ల సమయంలో ఏదైనా పెనుమార్పు లు తీసుకు రాగలిగితే తప్ప కూటమి ఓటమి నుంచి బయటపడే అవకాశాలు లేవన్నది విశ్లేషకులు బలంగా చెబుతున్నారు. మరి చంద్రబాబు ఏం చేస్తారన్నది చూడాలి.

# ఉత్తరాంధ్రపై కూటమి ఫోకస్

**విశాఖపట్టణం :** చంద్రబాబు- పవన్ ఫోకస్ అక్కడే. గత తెలుగుదేశం ప్రభుత్వంలో అమరావతి జపం చేశారని ఉత్తరాంధ్రని విస్మరించారని విమర్శలు ఉన్నాయి. ఏపీలో టీడీపీ కూటమి నేతలు ఉత్తరాంధ్ర మీద పూర్తి ఫోకస్ పెట్టేశారు అందుకే వరుసగా పర్యటనకు చేస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఒకరి తరువాత ఒకరు ఉత్తరాంధ్రాకు వస్తూనే ఉన్నారు. చంద్రబాబు విషయమే తీసుకుంటే గత నెల 29న వచ్చి అనేక కార్యక్రమాల్లో పాల్గొన్న బాబు సెప్టెంబర్ 2న మరోసారి విశాఖ వచ్చి స్థానిక అధికార కార్యక్రమాల్లో పాల్గొన్నారు తిరిగి ఈ నెల 5న ఆయన విశాఖ వస్తున్నారు. ఒక వారంలో మూడు సార్లు బాబు రావడం అంటే రాజకీయంగా ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుంది. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అయితే గత నేల చివరిలో నాలుగు రోజుల పాటు విశాఖలో ఉన్నారు ఆయన జనసేన పార్టీ సమావేశాలను నిర్వహించారు బహిరంగ సభతో ఆయన విశాఖ జనాలను పలకరించారు. తిరిగి పవన్ కళ్యాణ్ ఈ నెల 5న విశాఖ వెళ్లారు ఆయన అల్లూరి జిల్లా అరకులోని గిరిన ప్రాంతాలలో పర్యటన చేస్తున్నారు. ఆదివాసీల పండుగలో ఆయన పాల్గొంటారు అని అంటున్నారు. నారా లోకేష్ కూడా గత నెలలో మూడు రోజుల పాటు విశాఖలో ఉంటూ స్థానికంగా ప్రభుత్వ ప్రైవేటు కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఆయన ఢిల్లీ పర్యటన తరువాత వచ్చే వారంలో విశాఖకు వస్తారని అంటున్నారు. కూటమిలోని ముగ్గురు అగ్ర నాయకులు విశాఖతో పాటు ఉత్తరాంధ్ర మీద దృష్టి పెట్టడానికి కారణం ఈ ప్రాంతాన్ని తాము విస్మరించడం లేదని బలంగా చెప్పడానికే అని అంటున్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో అమరావతి జపం చేశారని ఉత్తరాంధ్రని విస్మరించారని విమర్శలు ఉన్నాయి. దానిని వైసీపీ కూడా హైలెట్ చేసింది. దాంతో 2019 ఎన్నికల్లో టీడీపీ బాగా దెబ్బ తిన్నది. వైసీపీ అధికారంలోకి వచ్చాక రాజధాని విశాఖ అని ప్రకటించింది కానీ అమలు



చేయలేకపోయింది. విశాఖ వాసులతో పాటు ఉత్తరాంధ్ర ప్రజలు రాజధాని అమరావతిగా ఉండడానికి సమ్మతి తెలిపినా తమ ప్రాంతం కూడా అభివృద్ధి చెందాలని తీవ్రంగా కోరుకుంటున్నారు. ఈ విషయంలో ఎలాంటి రాజీ అయితే లేదని అంటున్నారు. ఇపుడు చూస్తే అమరావతి చుట్టూనే కూటమి ప్రభుత్వం ఆలోచనలు ఎక్కువగా తిరుగుతున్నాయని వైసీపీ విమర్శిస్తోంది. తాజాగా వైసీపీ మాజీ మంత్రి గుడివాడ అమరనాథ్ మీడియాతో మాట్లాడుతూ విశాఖలో ఈవెంట్లు అమరవతిలో పేమెంట్లు అని హాట్ కామెంట్స్ చేశారు. విశాఖను కేవలం వాడుకుని వదిలేస్తున్నారు అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బహుశా ఇలాంటి విమర్శలు కూడా కూటమిని ఆలోచనల్లో పడవేసి ఉంటాయని అంటున్నారు అందుకే ఉత్తరాంధ్రాను తాము ఎంతగానో అభివృద్ధి చేస్తున్నామని చెప్పడానికి వరసగా పర్యటనలు చేయడమే కాకుండా ఎవరో ఒకరు తరచూ అధికారిక పర్యటనలతో ప్రభుత్వ కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా జనాలలో ఉండేలా చేసుకుంటున్నారు అని అంటున్నారు. అయితే మాటలు ప్రకటనలు ఎంత ఘనంగా ఉన్నా అభివృద్ధి కూడా అంతే గంభీరంగా సాగితేనే ఫలితం ఉంటుంది అని అంటున్నారు.

# కొత్త పాలసీలు అక్కరకు వచ్చేనా

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో పెట్టుబడుల కోసం అనేక ప్రయత్నాలు చేస్తుంది. ఉపాధి అవకాశాలు పెంచడమే కాకుండా, నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూపాలన్న ఉద్దేశ్యంతో పరిశ్రమలకు బంపర్ ఆఫర్ ఇస్తుంది. పారిశ్రామికాభివృద్ధి కోసం విన్నూత్న నిర్ణయాలను తీసుకుంటుంది. ప్రపంచ ప్రఖ్యాత ఐటీ కంపెనీలను రాష్ట్రానికి తీసుకు వచ్చేందుకు భూములకు తక్కువ ధరకు ఇచ్చేందుకు కూడా సిద్ధపడింది. దీని వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభిస్తే తలసరి ఆదాయం పెరిగే అవకాశముందని అంచనా వేసి సరికొత్త విధానాన్ని ప్రకటించింది. ఈ విధానం కింద ఎకరా భూమిని కేవలం 99 పైసల నామమాత్రపు లీజు ధరకు కేటాయించనున్నారు. ఈ నిర్ణయంతో రాష్ట్రానికి భారీ పెట్టుబడులు వస్తాయని ప్రభుత్వం ఆశిస్తోంది. .. ప్రభుత్వం తెచ్చిన 'టెక్‌హబ్ పాలసీ 4.0' ప్రకారం, విశాఖపట్నం, అమరావతి, తిరుపతి నగరాల్లో భూములు కేటాయించనున్నారు. ఫార్చ్యూన్-500, ఫోర్బ్స్ గ్లోబల్ జాబితాలో ఉన్న పెద్ద ఐటీ సంస్థలు మాత్రమే ఈ పథకానికి అర్హులుగా పేర్కొనడంతో బడా కంపెనీలను



ఆకట్టుకునే ప్రయత్నమని చెప్పక తప్పదు. కంపెనీలు మూడేళ్లలో కనీసం మూడు ఉద్యోగాలు సృష్టించాలన్నది ప్రభుత్వం విధించిన ప్రధాన షరతు. బెంగళూరు, హైదరాబాద్ వంటి ఐటీ నగరాలతో పోటీపడి, రాష్ట్రాన్ని ఒక ప్రధాన టెక్ హబ్‌గా మార్చాలన్నది ప్రభుత్వ లక్ష్యం. ఇప్పటికే టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలకు భూములు కేటాయించారు. మరికొన్ని ప్రముఖ కంపెనీలు కూడా క్యూ కట్టే అవకాశముందన్న అంచనాలు వినపడుతున్నాయి.కేబినెట్ ఆమోదం పారిశ్రామికవేత్తలను ఆకర్షించడమే కాకుండా... ఈ పథకం చూడటానికి పారిశ్రామికవేత్తలకు ఆకర్షణ కోసమే కాకుండా ఉపాధి అవకాశాలు పెరిగి నిరుద్యోగ శాతం తగ్గించేందుకు ఉపయోగపడుతుందని భావించి కొత్త పాలసీని ప్రకటించారు. భూములు కారు చౌకగా ఇస్తున్నందున భూముల కోసమని కాకుండా, తమ కంపెనీ విస్తరణ కోసమయినా రాష్ట్రానికి వస్తారని కూటమి ప్రభుత్వం ఆశగా ఉంది. 2014లో చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత వెనకబడిన ప్రాంతమైన అనంతపురం జిల్లాలో కియా పరిశ్రమను తేవడంతో ఆయన పేరు రాష్ట్ర వ్యాప్తంగా మారుమోగింది. మొన్నటి ఎన్నికల సమయంలో అది కూడా ఆయన గెలుపునకు తోడ్పడింది. ఇప్పుడు అదే విధంగా తక్కువ ధరకు భూములిచ్చైనా భారీ పరిశ్రమలను తెచ్చే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుంది. చంద్రబాబు సర్కార్ చేస్తున్న ఈ ప్రయత్నం ఫలిస్తే మరొకసారి విజయానికి దగ్గరగా వెళతామన్న నమ్మకంతో పార్టీ నేతలున్నారు.

## రాష్ట్రాభివృద్ధికి సహకారం అందించండి

-మొదటిపేజీ తరువాయి

విజ్ఞప్తి చేశారు. విద్యాప్రమాణాల మెరుగుదలకు రాష్ట్ర విద్యారంగంలో అనేక సంస్కరణలు అమలు చేస్తున్నామని.. ఉన్నతవిద్యలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు సహకారం అందించాలని కోరారు. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత 15నెలలుగా కేంద్రం సహకారంతో పలు సంక్షేమ, అభివద్ధి కార్యక్రమాలను సమర్థంగా అమలు చేస్తున్నామని చెప్పారు. జీఎస్టీ సంస్కరణల ద్వారా దేశంలోని కోట్లాది పేద, మధ్యతరగతి ప్రజలకు ఉపశమనం కలిగించిన ప్రధాని మోదీకి మంత్రి లోకేశ్ కతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో గత కొంతకాలంగా నెలకొన్న వివిధ పరిణామాలను ఆయన వివరించారు. ప్రధాని స్పందిస్తూ.. రాష్ట్రాభివద్ధికి అన్నివిధాలా సహకారం అందిస్తామని చెప్పారు. యోగాంధ్ర నిర్వహణపై రూపొందించిన కాఫీ టేబుల్ బుక్‌ను ఈ సందర్భంగా ప్రధానికి లోకేశ్ బహుకరించారు.

## మధ్యవర్తిత్వంతో సత్వర న్యాయం

-మొదటిపేజీ తరువాయి

సంతోషదాయకం. ప్రజాస్వామ్యంలో భారతీయ న్యాయవ్యవస్థ ఓ మూల స్తంభం. రాజ్యాంగపరమైన హక్కుల్ని, చట్టాన్ని కాపాడే అత్యంత కీలకమైన వ్యవస్థ. నిబద్ధతకు, నిష్పాక్షికతకు, పారదర్శకతకు పెట్టింది పేరు. కొన్ని సమయాల్లో కాస్త ఆలస్యమైనా న్యాయం దక్కుతుందనే నమ్మకం ప్రతీ పౌరుడికీ ఉంది. భారత్ అత్యంత వేగంగా సంస్కరణల్ని అమలు చేస్తోంది. గత ఏడాదిగా ఏపీలో వంద బిలియన్ డాలర్ల పెట్టుబడులు వస్తున్నాయి. ప్రతిష్టాత్మక సంస్థలు తమ కార్యకలాపాలు ఏర్పాటు చేస్తున్నాయి. కంపెనీలు, వ్యవస్థలు వస్తున్న నేపథ్యంలో వివాదాల పరిష్కారానికి మీడియేషన్ లాంటి ప్రత్యామ్నాయ న్యాయ వ్యవస్థలు అందుబాటులోకి రావాలి. ఆల్టర్నేటివ్ డిస్ప్యూట్ రిజల్యూషన్ సిస్టం రావాలి. సులభంగా ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు టెక్నాలజీని కూడా అందిపుచ్చుకోవాలి.' అని అన్నారు. విశాఖలో ఆల్టర్నేటివ్ డిస్ప్యూట్ రిజల్యూషన్ ఎకో సిస్టం ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి అన్నారు. పెరిగిపోతున్న వివాదాలు, కేసుల పరిష్కారానికి కొత్తగా కోర్టులు ఏర్పాటు చేయటంతో పాటు మీడియేషన్, ఆర్బిట్రేషన్ కు కొత్త వ్యవస్థలు రావాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇప్పటికీ చాలా మంది పౌరులు కేసులు దాఖలు చేసి కోర్టులకు వెళ్లటం అవమానంగా భావిస్తారని దీన్ని మీడియేషన్ ప్రక్రియ చక్కని పరిష్కారమని అన్నారు. దేశం అమలు చేస్తున్న సంస్కరణలు, కొత్త వ్యవస్థలు అందుబాటులోకి వస్తున్న నేపథ్యంలో వివాదాలు తగ్గించుకోవటమే ఆర్థిక వ్యవస్థకు కీలకం అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. దానికి అనుగుణంగా వివాదాల పరిష్కారానికి ప్రత్యామ్నాయ వ్యవస్థలను రూపొందించుకోవాల్సి ఉందన్నారు. ఈజ్ ఆఫ్ జస్టిస్ ప్రక్రియలో భాగంగా వర్చువల్ హియరింగ్స్, ఈ%-%ఫైలింగ్, మొబైల్ అప్‌డేట్స్ లాంటి సాంకేతికతను అమలు చేయాల్సి ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ పీఎస్ నరసింహ, ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, ఇతర న్యాయమూర్తులు, న్యాయ నిపుణులు హాజరయ్యారు.

## ఆందోళన వద్దు..

-మొదటిపేజీ తరువాయి

అందించాలని కలెక్టర్లను ఆదేశించారు. క్రిష్ణా, బాపట్ల, కడప జిల్లాల్లో సమస్యలు ఎక్కువగా ఉన్నందున కలెక్టర్లు త్వరితగతిన స్పందించి పరిష్కరించాలన్నారు. నిల్వలు ఎక్కువున్న ప్రాంతాల నుండి డిమాండ్ ఉన్న ప్రాంతాలకు యూరియా సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, రవాణా ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందని స్పష్టం చేశారు. రబీ సీజన్ కోసం 9.5 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులను ఇప్పటికే రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం కేటాయించిందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. గంగవరం, కాకినాడ పోర్టుల నుండి రాష్ట్రానికి రావాల్సిన 53 వేల మెట్రిక్ టన్నుల యూరియా సమయానికి చేరుకునేలా రాష్ట్ర అధికారులు, పోర్ట్ అధికారులు, రైల్వే అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. సోషల్ మీడియా, వార్తా పత్రికల్లో వచ్చే తప్పుడు కథనాలపై వెంటనే స్పందించాలని, ప్రతిరోజూ వాస్తవాలు, యూరియా నిల్వల పరిస్థితిపై మీడియాకు కలెక్టర్లు వివరణ ఇవ్వాలని సూచించారు. యూరియా సరఫరాపై డయల్ యూవర్ కలెక్టర్ అనే కార్యక్రమానికి ప్రారంభించిన ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీ షాను మంత్రి అభినందించారు. పలు చోట్ల మన గ్రోమోరు దగ్గర ఇబ్బందులు తలెత్తుతున్నాయని వాటిని పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో ప్రత్యేక షాపులు ఏర్పాటు చేసి రైతులకు యూరియా అందేలా కలెక్టర్లు చొరవ చూపాలని మంత్రి ఆదేశించారు. జిల్లాల వారిగా యూరియా నిల్వలపై ప్రత్యేక దష్టి పెడితే ఒక అంచనాకు వస్తామని, రైతులకు సులువుగా పంపిణీ చేసేందుకు అడ్డంకులు తొలుగుతాయన్నారు. మండలాల వారిగా ప్రత్యేక బందాలను ఏర్పాటు చేసి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని, రాబోవు 10 రోజుల వరకు కలెక్టర్లు యూరియా పంపిణీ సజావుగా జరిగేలా చూడాలని సూచించారు. అవరమైతే టోకెన్ పద్ధతిలో యూరియా పంపిణీ చేసేందుకు ప్రణాళిక సిద్దం చేయాలని మంత్రి అచ్చెన్నాయుడు కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్రంలో యూరియా పంపిణీ కి సంబంధించి సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా వాట్సాప్ గ్రూప్ తయారుచేసి వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డిపారటట్మంట్ పర్యవేక్షిస్తుందని ఈ.ఓ స్పెషల్ సీఎస్ రాజశేఖర్ మంత్రికి తెలిపారు. ఈ టెలీకాన్ఫరెన్స్ కార్యక్రమంలో ఈ.ఓ స్పెషల్ సీఎస్ రాజశేఖర్ , వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఢిల్లీ రావు, క్రిష్ణా జిల్లా కలెక్టర్ బాలాజీ, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీ షా, శ్రీకాకుళం జిల్లా స్వప్నిల్ దినకర్ పుడ్కర్, బాపట్ల జిల్లా కలెక్టర్ మురళి, విజయనగరం జిల్లా కలెక్టర్ అంబేద్కర్, కడప జిల్లా కలెక్టర్ శ్రీధర్, ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి, శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ చేతన్ పాల్గొన్నారు.

## ఆందోళన వద్దు..

-మొదటిపేజీ తరువాయి

అందించాలని కలెక్టర్లను ఆదేశించారు. క్రిష్ణా, బాపట్ల, కడప జిల్లాల్లో సమస్యలు ఎక్కువగా ఉన్నందున కలెక్టర్లు త్వరితగతిన స్పందించి పరిష్కరించాలన్నారు. నిల్వలు ఎక్కువున్న ప్రాంతాల నుండి డిమాండ్ ఉన్న ప్రాంతాలకు యూరియా సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, రవాణా ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందని స్పష్టం చేశారు. రబీ సీజన్ కోసం 9.5 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులను ఇప్పటికే రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం కేటాయించిందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. గంగవరం, కాకినాడ పోర్టుల నుండి రాష్ట్రానికి రావాల్సిన 53 వేల మెట్రిక్ టన్నుల యూరియా సమయానికి చేరుకునేలా రాష్ట్ర అధికారులు, పోర్ట్ అధికారులు, రైల్వే అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. సోషల్ మీడియా, వార్తా పత్రికల్లో వచ్చే తప్పుడు కథనాలపై వెంటనే స్పందించాలని, ప్రతిరోజూ వాస్తవాలు, యూరియా నిల్వల పరిస్థితిపై మీడియాకు కలెక్టర్లు వివరణ ఇవ్వాలని సూచించారు. యూరియా సరఫరాపై డయల్ యూవర్ కలెక్టర్ అనే కార్యక్రమానికి ప్రారంభించిన ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీ షాను మంత్రి అభినందించారు. పలు చోట్ల మన గ్రోమోరు దగ్గర ఇబ్బందులు తలెత్తుతున్నాయని వాటిని పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో ప్రత్యేక షాపులు ఏర్పాటు చేసి రైతులకు యూరియా అందేలా కలెక్టర్లు చొరవ చూపాలని మంత్రి ఆదేశించారు. జిల్లాల వారిగా యూరియా నిల్వలపై ప్రత్యేక దష్టి పెడితే ఒక అంచనాకు వస్తామని, రైతులకు సులువుగా పంపిణీ చేసేందుకు అడ్డంకులు తొలుగుతాయన్నారు. మండలాల వారిగా ప్రత్యేక బందాలను ఏర్పాటు చేసి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని, రాబోవు 10 రోజుల వరకు కలెక్టర్లు యూరియా పంపిణీ సజావుగా జరిగేలా చూడాలని సూచించారు. అవరమైతే టోకెన్ పద్ధతిలో యూరియా పంపిణీ చేసేందుకు ప్రణాళిక సిద్దం చేయాలని మంత్రి అచ్చెన్నాయుడు కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్రంలో యూరియా పంపిణీ కి సంబంధించి సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా వాట్సాప్ గ్రూప్ తయారుచేసి వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డిపారటట్మంట్ పర్యవేక్షిస్తుందని ఈ.ఓ స్పెషల్ సీఎస్ రాజశేఖర్ మంత్రికి తెలిపారు. ఈ టెలీకాన్ఫరెన్స్ కార్యక్రమంలో ఈ.ఓ స్పెషల్ సీఎస్ రాజశేఖర్ , వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఢిల్లీ రావు, క్రిష్ణా జిల్లా కలెక్టర్ బాలాజీ, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీ షా, శ్రీకాకుళం జిల్లా స్వప్నిల్ దినకర్ పుడ్కర్, బాపట్ల జిల్లా కలెక్టర్ మురళి, విజయనగరం జిల్లా కలెక్టర్ అంబేద్కర్, కడప జిల్లా కలెక్టర్ శ్రీధర్, ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి, శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ చేతన్ పాల్గొన్నారు.

## సంపాదకీయం

# అమెరికాను కట్టడి చేయలేమా!

భారత్‌లో ఆనాటి బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీనే మించిపోయింది ఈనాటి అమెరికా సామ్రాజ్యవాదం. మన దేశాభివృద్ధికి మన పాలకులు అనుసరించే ఆర్థిక అభివృద్ధి, సంరక్షణ విధానాలను ప్రశ్నించేందుకు, ఎదిరించేందుకు అమెరికా ప్రెసిడెంట్ ఎవరు? వ్యవసాయం, పాడి పరిశ్రమ, మత్స్య పరిశ్రమ మొదలైన ప్రాథమిక రంగాల నుంచి పారిశ్రామిక రక్షణ రంగాల వరకు మనం చేపట్టే విధానాలను ఎప్పుడూ వ్యతిరేకించడమేనా? అమెరికా పని. ఇలాంటి బెదిరింపులకు భారత్ లొంగకుండా స్వయం పోషకత్వాన్ని పెంపొందించుకోవాలి. జాతీయవాదంతో మనం వలస పాలనను పారదోలినట్టు ఈ సామ్రాజ్యవాదుల నయా వలస పాలనను కూడా పారదోలాలి. అమెరికాలో 50 లక్షల మంది ఇండియన్ అమెరికన్లు ఆ దేశ ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతున్నారని తరచూ అభినందిస్తూ ఉంటారు. వీరు పెద్ద టెక్ సంస్థలైన గూగుల్, మైక్రోసాఫ్ట్, ఫైనాన్షియల్ సంస్థలను నడుపుతున్నారు. విద్యా విధాన నిర్ణయాత్మక సంస్థల్లో కీలక పదవుల్లో ఉన్నారు. అమెరికాకు మనవాళ్లు ఇంత చేస్తున్నా.. ఇండియా పట్ల అమెరికా వ్యవహరిస్తున్న తీరు చూసి వారికి విచారం వేయడం న్యాయమే కదా! అమెరికా తాను ఆపాదించుకున్న ప్రపంచ పెద్దన్న పెద్దరికంతో తాను విశ్వసనీయ భాగస్వామిగా గుర్తించాలంటే అమెరికా కనుసనాల్లో ఉండాల్సిందేనా? వ్యతిరేకిస్తే నియంతగా వ్యవహరిస్తారా? భారతదేశపు మార్కెట్ చాలా పెద్దదని అమెరికాకు తెలుసు. అమెరికాతో మనం శాస్త్ర సాంకేతిక రంగాలలో పోటీ పడుతున్నామని కూడా తెలుసు. మన మానవ వనరులు అమెరికా దేశాభివృద్ధికి ఎలా తోడ్పడుతున్నాయో తెలుసు.. మన ప్రతిభావంతులైన శాస్త్రవేత్తలు, విద్యావంతులు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్స్‌గా, డాక్టర్స్‌గా ఇతర సేవా రంగాలు, అమెరికా శాస్త్ర సాంకేతిక రంగాలలో తోడ్పడుతున్నారు. మార్కెట్ రీత్యా గాని మానవ వనరుల అభివృద్ధి పరంగా గాని భారతదేశం అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ. అయితే పటిష్టవంతమైన ఆర్థిక విధానాలు, ప్రభుత్వ నియంత్రణ లేనందున స్వయం పోషకత్వంలో చైనా లాగా మనం నిలదొక్కులేకపోతున్నాం. సామ్యవాద తరహా సమాజం నుంచి పెట్టుబడిదారి సమాజం వైపు అడుగులు వేశాం. దీనివలన ప్రపంచ పెట్టుబడిదారీ దేశాల కనుసనల్లో ముఖ్యంగా అమెరికా విధానాలకు లోబడిపోయే పరిస్థితి ఏర్పడింది. 78 సంవత్సరాలుగా అనేక సందర్భాలలో అమెరికన్ సామ్రాజ్యవాదం తన ఆదేశాలను పాటించాలని ఇండియా ను బెదిరిస్తుంది. బ్రిటిష్ రాజ్యం నుంచి బిలినియర్ల రాజ్యం వైపుగా భారత్ ఇప్పటికే పునాదులు వేసుకున్నది. ఎందుకంటే మన పెట్టుబడిదారీ వర్గం ఇప్పటికే అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడితో మమేకమైపోయింది. బడా బుర్జువా వర్గ ప్రయోజనాలను నెరవేరుస్తున్న ప్రభుత్వం తన సొంత ప్రయోజనాలను, దేశాభివృద్ధిని ఆర్థిక వ్యవస్థ స్వయం పోషకత్వాన్ని పెంపొందించుకో గలదా? అగ్రరాజ్యం అని చెప్పుకునే అమెరికా తమ పెట్టు బడిదారులను ప్రోత్సహించి ప్రపంచ పెట్టుబడిదారులను నియంత్రించే పరిస్థితి ఉన్నది. నేడు ప్రభుత్వ పాలన పెట్టు బడిదారీ కనుసన్నల్లో కాకుండా ప్రజలను శాస్త్ర సాంకేతిక రంగాలలో మమేకం చేసి వస్తు ఉత్పత్తి చేస్తే ఎవరికీ ఏమీ మనం తీసిపోం. చైనాలో చాలామంది మంత్రులు శాస్త్ర సాంకేతిక రంగాలలో నిష్ణాతులు కావడం వలన అక్కడ ప్రజలు పాలన ఉత్పత్తి ప్రపంచ పోటీని తట్టుకొని అగ్రరాజ్యం అమెరికాను కూడా భయపెడుతున్నది. అటువంటి ప్రభుత్వాలు మనకు ఏవి? నరేంద్ర మోడీ, నెహ్రూ మాదిరి కాకుండా ప్రైవేట్ రంగాన్ని ప్రోత్సహిస్తున్నారు. పారిశ్రామిక విధానాలలో అడ్డంకులు లేకుండా చేస్తున్నారు. కీలకమైన ఖనిజాలు, ఎలక్ట్రానిక్స్, రక్షణ ఎరువులు, తదితర రంగాలు అభివృద్ధి కోసం మనం ప్రయత్నం చేయాలని 79వ స్వాతంత్ర దినోత్సవ ప్రసంగంలో ప్రస్తావించారు. ఇది నెహ్రూ విధానాల కన్నా భిన్నమైనది. స్వావలంబన దిశగా మనదేశం అభివృద్ధి చెందాలంటే స్వదేశీ మార్కెట్‌ను సాంకేతిక పరిజ్ఞానంతో ప్రభుత్వం అభివృద్ధి చేయాలి. ప్రపంచ మార్కెట్‌ను ఎదుర్కోవడానికి ఏం చేయాలో ప్రణాళిక రూపకల్పన జరగాలి. ఇప్పుడు అగ్రరాజ్యాన్ని సవాల్ చేసే రీతిలో అభివృద్ధి మన దేశంలో జరగాలి. స్వావలంబనకు భారత్ ఇప్పుడు తీవ్రమైన సవాళ్లను ఎదుర్కొంటుంది. ఆ అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి సామ్రాజ్యవాద పెత్తనం నుండి మన దేశం బయటపడాలి. అమెరికా చేస్తున్న ఎలాంటి బెదిరింపులకు భారత్ లొంగకుండా స్వయం పోషకత్వాన్ని పెంపొందించుకోవాలి. జాతీయ వాదంతో మనం వలస పాలన పారదోలినట్టు ఈ సామ్రాజ్యవాదుల నయా వలస పాలన కూడా పారదోలాలి. దేశాన్ని గ్లోబలైజేషన్ అనగా అమెరికా, యూరోప్ దేశాలపై ఆధారపడే ప్రభుత్వ విధానాల నుంచి తప్పించి స్వయం పోషకత్వ విధానాల వైపు ప్రభుత్వ విధానాలు ఉండాలి. ప్రపంచ ఆర్థిక రంగం ఎదుర్కొంటున్న ఈ సుంకాల వలయం నుంచి బయటకు రావాలంటే మన సొంత ఆర్థిక ప్రయోజనాల కోసం ప్రాధాన్యత ఇవ్వాలి. మరలా వలస పాలనకు వ్యతిరేకంగా ఆనాడు విదేశీ వస్త్ర బహిష్కరణ చేసి, స్వదేశీ వస్త్రాలైన ఖాదీ ధరించినట్లుగా ప్రస్తుతం భారతీయులు తయారు చేసిన వస్తువులనే కొనుగోలు చేయాలని మనం గుర్తించాలి. ముందుగా మన అవసరాలు తీర్చుకోవాలి. విదేశీ ఉత్పత్తులపై ఆధారపడకుండా చూసుకోవాలి. దేశ ఆర్థిక వ్యవస్థ స్వయం పోష కత్వానికి ప్రాధాన్యతనివ్వాలి.

# పరమాణు సిద్ధాంత కర్త జాన్ డాల్టన్



ద్రవ్యం, పరమాణువులు, రసాయనిక చర్యలపై అనేక పరిశోధనలు చేసి ఆధునిక పరమాణు సిద్ధాంతానికి పునాదులు వేసిన ఆంగ్ల రసాయన శాస్త్రవేత్త, వాతావరణ శాస్త్రవేత్త మరియు భౌతిక శాస్త్రవేత శాస్త్రవేత్త, జాన్ డాల్టన్. రసాయన శాస్త్రం అభివృద్ధికి, పదార్థాల న్నింటికీ విద్యుత్ ధర్మం ఉందనడానికి, అణుశక్తి వినియోగానికి డాల్టన్ పరమాణు సిద్ధాంతమే బాటలు పరిచింది. ఆయన వాతావరణ శాస్త్రం, వర్ణాంధత్వం మీద కూడా పరిశోధనలు చేశాడు. అణు సిద్ధాంతానికి ఆధునికతను సమకూర్చినవాడుగా చంద్రుడి మీద ఒక క్రేటర్ కు ఈయన పేరు పెట్టారు. ఇంగ్లండ్ లోని ఈగల్స్ ఫీల్డ్ గ్రామంలో ఓ పేద చేనేత కార్మికుడి అయిదుగురి సంతానంలో ఒకడుగా 1766 సెప్టెంబరు 6న పుట్టిన డాల్టన్ చిన్నతనంలోనే సైన్స్, గణితం, ఇంగ్లిషుల్లో పట్టు సాధించాడు. వాతావరణ శాస్త్రం (మెట్రియాలజీ)పై ఆసక్తి పెంచుకుని పరిశీలనకు కావలసిన పరికరాలను స్వయంగా రూపొందించు కున్నాడు. వాతావరణ పీడనం, ఉష్ణోగ్రత, గాలి వేగం, తేమ లాంటి విషయాలను రోజూ నమోదు చేసుకోవడాన్ని ప్రారంభించి జీవితాంతం కొనసాగించాడు. చనిపోయే చివరి రోజు వరకు ఆయన నమోదు చేసిన అంశాలు 2 లక్షల పైమాటే అంటే ఆయన నిర్విరామ కృషి అర్థం అవుతుంది. స్కూల్లో పిల్లలకు చదువు చెప్పడం, తండ్రికి సాయపడడంతో పాటు లాటిన్, గ్రీకు భాషలు నేర్చుకున్నాడు. పాఠశాల ఉపాధ్యాయుడుగా, వాతావరణ శాస్త్రవేత్తగా, రంగు అంధత్వంపై నిపుణుడుగా రూపుదిద్దుకున్నా, ఇరవై ఏడేళ్లకల్లా కళాశాల అధ్యాపకునిగా చేరినా పరిశోధనలు మానలేదు. మాంచెస్టర్ లిటరరీ అండ్ ఫిలాసఫికల్ సొసైటీ, ఆయనకు ఉత్తేజపరిచే మేధో వాతావరణం మరియు ప్రయోగశాల సౌకర్యాలను అందించింది. ఇంగ్లండ్‌లోని కొండలు, లోయలు, పట్టణాలు తదితర ఎన్నో ప్రాంతాల్లో వాతావరణాన్ని పరిశీలించి, ఎక్కడైనా గాలి సమ్మేళనం ఒకేలా ఉందని తేల్చుకున్నాడు. అలా ఆయన చేసిన పరిశోధనల ఫలితంగా 'పాక్షిక పీడన సిద్ధాంతం' చెప్పగలిగాడు. ఆపై రసాయన చర్యలపై దృష్టి సారించి పరమాణు సిద్ధాంతాన్ని అందించాడు. పరమాణువులు ఎలా సంపర్కం చెందుతాయో తెలిపేలా మూలకాలకు డాల్టన్ ఏర్పరిచిన సంకేతాలకు ఇప్పటికీ అదే ప్రాధాన్యత ఉంది. అలాగే మూలకాలు సమ్మేళనంగా ఏర్పడే అంశానికి సంబంధించి 'నిర్దుష్ట అనుపాత నియమం', బహుళ అనుపాత నియమం నిర్వచించాడు. వాతావరణ పీడనాన్ని సూచించే భారమితి, తేమని తెలిపే హైగ్రోమీటర్, మేఘాలు ఏర్పడే విధానాలు, వర్షపాతం, బాష్పీభవనం, తుషారస్థానం గురించిన పరిశోధనలు డాల్టన్ చేసినవే. తన పరిశోధనలకు ఎన్నో డాక్టరేట్లు, పురస్కారాలు పొందాడు. లావోయిసియర్, అతని అనుచరులు భావించినట్లు గాలి ఒక విశాలమైన రసాయన ద్రావకం కాదని , ఒక మిశ్రమంలో ప్రతి వాయువు ద్వారా వచ్చే ఒత్తిడి స్వతంత్రంగా ఉండే ఒక యాంత్రిక వ్యవస్థ ఇతర వాయువుల ద్వారా ఒత్తిడి, మరియు మొత్తం పీడనం ప్రతి వాయువు పీడనాల మొత్తం అని వివరించాడు. ఏకపక్ష వ్యవస్థను ఉపయోగించి, సమ్మేళనాల శాతం కూర్పుల నుండి పరమాణు బరువులను లెక్కించడం కొన సాగించాడు. మిళితం చేయగల రెండు అంశాలు ఉంటే, వాటి కలయికలు ఒక నిర్దిష్ట క్రమంలో సంభవిస్తాయని పేర్కొన్నాడు. డాల్టన్ తన అణు సిద్ధాంతాన్ని 1808 లో ప్రతిపాదించాడుబీ సిద్ధాంతాన్ని శాస్త్రవేత్తలు విశ్వవ్యాప్తంగా ఆమోదించడానికి మరో శతాబ్దం గడిచింది. డాల్టన్ పరమాణు సిద్ధాంతం ప్రకారం... అన్ని పదార్థాలను విడదీయరాని మరియు నాశనం చేయలేని అణువులను విభిన్న ద్రవ్యరాశి మరియు లక్షణాలతో కలిగి ఉంటుందని సూచించింది. దీని కలయిక వాటి మూలకాల యొక్క భౌతిక స్వభావాన్ని నిర్ణయిస్తుంది. ఒక మూలకం యొక్క అన్ని పరమాణువులు ఒకేలా ఉంటాయి. వివిధ మూలకాల అణువులు పరిమాణం మరియు ద్రవ్యరాశిలో విభిన్నంగా ఉంటాయి. పరమాణువుల విభిన్న సంఖ్యా కలయికల ద్వారా సమ్మేళనాలు ఉత్పత్తి చేయబడ తాయి. ఆంటోయిన్ లావోసియర్ మరియు జోసెఫ్ ప్రౌస్ట్ రచనలను అధ్యయనం చేయడం, విస్తరించడం ద్వారా డాల్టన్ బహుళ నిష్పత్తిలో నియమాన్ని అభివృద్ధి చేశారు (మొదటి సారిగా 1803 లో సమర్పించారు). వివిధ ఉష్ణోగ్రతలలో గాలి ద్వారా నీటి ఆవిరిని శోషించడం, బాష్పీభవనం, వాయువుల ఉష్ణ విస్తరణపై ఆయనచేసిన కృషి, డాల్టన్ యొక్క పాక్షిక ఒత్తిళ్ల నియమావళికి దారితీసింది. ఇది అణువు యొక్క ఆధునిక సిద్ధాంతం 1803 లో అతని ప్రతిపాదనకు తెలియ జేసింది. ప్రయోగాత్మకంగా, అనుభవ పూర్వక పద్ధతిలో ఫలితాలను పరీక్షించడం ద్వారా డాల్టన్ తన నిర్ధారణలకు చేరుకున్నందున, ఇది అణువు యొక్క మొదటి నిజమైన శాస్త్రీయ సిద్ధాంతాన్ని గుర్తించ బడింది. శాస్త్రవేత్తగా తన ప్రారంభ కెరీర్‌లో, డాల్టన్ రంగు అంధత్వాన్ని కూడా పరిశోధించాడు .ఈ విషయం అతనికి ప్రత్యక్ష అనుభవం ద్వారా సుపరిచితం. పుట్టినప్పటి నుండి ఈ పరిస్థితి అతని మరియు అతని సోదరుడిని ప్రభావితం చేసింది కాబట్టి, అది తప్పనిసరిగా వంశపారంపర్యంగా ఉండాలని డాల్టన్ సిద్ధాంతం చేశాడు. అతను తన సొంత కంటి కణజాలం యొక్క జన్యు విశ్లేషణలో ఆకుపచ్చ రంగును గ్రహించడం కోసం ఫోటోరిసెప్టర్‌ను కోల్పోతున్నట్లు వెల్లడించి నప్పుడు తన సిద్ధాంతాన్ని నిజమని నిరూపించాడు. ఎరుపు - ఆకుపచ్చ రంగు అంధత్వాన్ని అర్థం చేసుకోవడానికి ఆయన చేసిన కృషి ఫలితంగా, ఈ పరిస్థితిని ఇప్పటికీ "డాల్టోనిజం" అని పిలుస్తారు. డాల్టన్ నిరాడంబరమైన ఉనికిని కొనసాగించాడు. అనేక గౌరవాలను అందు కున్నాడు. డాల్టన్ 1844 లో మరణించే వరకు విస్తృత విషయాలపై తన శాస్త్రీయ పరిశోధనను కొనసాగించాడు. అతను మాంచెస్టర్ లిటరరీ అండ్ ఫిలాసఫికల్ సొసైటీలో క్రియాశీల సభ్యుడిగా,1822 నుండి, రాయల్ సొసైటీలో ఫెలోగా ఉన్నాడు. మాంచెస్టర్‌లో అతని అంత్యక్రియల ఊరేగింపులో 40,000 మందికి పైగా ప్రజలు ఊరేగారంటే ప్రజలకు ఆయనపై గల అభిమానం స్పష్టం అవుతుంది..

# చిరస్మరణీయులు శివారెడ్డి



రెండు లక్షల యాభై వేలకు పైగా కంటి శుక్లాల ఆపరేషనులు చేసి అత్యధిక కంటి శుక్లాల ఆపరేషనులు చేసిన డాక్టరుగా గిన్నీస్ ప్రపంచ రికార్డులకు ఎక్కిన అసమాన కంటి శస్త్ర చికిత్స నిపుణుడు శివారెడ్డి. ఆంధ్రప్రదేశ్ గవర్నర్ సలహా దారుగా, భారత రాష్ట్రపతి లి గౌరవ నేత్ర చికిత్సకులుగా పని చేసిన డాక్టర్ పెరుగు శివారెడ్డి (సెప్టెంబర్ 12, 1920 - సెప్టెంబర్ 6, 2005) ఆంధ్రప్రదేశ్ లోని ఒక ప్రఖ్యాత నేత్రవైద్య నిపుణుడు. పెరుగు శివారెడ్డి కర్నూలు జిల్లా దిన్నెదేవర పాడు గ్రామంలో 1920, సెప్టెంబరు 12 న జన్మించారు. ఈయన తండ్రి పి.హెచ్.రెడ్డి. (పెరుగు హుస్సేన్ రెడ్డి - దర్గా దగ్గర జన్మించటంతో ఈ పేరు పెట్టడం జరిగినది). ఆయన 1946లో మద్రాసు విశ్వ విద్యాలయం నుండి ఎం.బి.బి.యస్. (డాక్టరు) పట్టా పొంది 1952లో నేత్ర వైద్యంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి ఎం.యస్. పట్టాను స్వీకరించారు. ప్రారంభ ఉద్యోగం మద్రాసు మెడికల్ సర్వీసెస్ లో అసిస్టెంట్ సర్జన్ (1949-53) ఆంధ్ర మెడికల్ కాలేజి, కె.జి (కింగ్ జార్జి) హాస్పిటల్, విశాఖ పట్టణంలో ఆఫ్తాల్మాలజీ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా, అసిస్టెంట్ సర్జన్ గా (1953-56) పనిచేశారు. ఉస్మానియా మెడికల్ కాలేజీ, హైదరాబాద్ (1958 - 61) సరోజినీ ఐ హాస్పటల్ ఆహ్వానం మీద అక్కడ సూపరిండెంట్ గా, అఫ్తాల్మాలజీ ప్రొఫెసర్ గా పదవీ బాధ్యతలు నిర్వర్తించారు. 1961-75 కాలంలో రాష్ట్ర ప్రభుత్వ సర్వీసులో చేరారు. అప్తాల్మాలజీ డైరక్టరుగా (1978-81) పోస్టు గ్రాడ్యుయేషన్ స్టడీస్ కు ప్రొఫెసరుగా (1975-78) వ్యవహరించారు. ఆంధ్రప్రదేశ్ గవర్నర్ సలహా దారుగా, దేశ ప్రథమ పౌరుడి (రాష్ట్రపతి) కి గౌరవ నేత్ర చికిత్సకులుగా నియమితు లయ్యారు. ఉస్మానియా మెడికల్ కాలేజీ అఫ్తాల్మాలజీ విభాగానికి ఎమెరిటస్ ప్రొఫెసర్ గా, చైనా లోని సన్-యట్ సెన్ యూనివర్శిటీ ఆఫ్ మెడిసన్ సంస్థకు విజిటింగ్ ప్రొఫెసర్ గా రాణించారు. గుండె పోటుతో మరణించే వరకు ఆయన హైదరాబాదులోని సరోజినీదేవి కంటి ఆసుపత్రికి డైరెక్టరుగా ఉన్నారు. అనేక దేశాలు పర్యటించారు. అమెరికా అకాడమీ ఆఫ్ ఆప్తల్మోలజీ వారు కొంతకాలం తమతో ఉండేందుకు ఆహ్వానించి, అపూర్వ గౌరవ మర్యాదలు అందించారు. అనేక దేశాల్లోని సన్నిహిత మిత్రులు తమ దేశాలు వచ్చి, స్థిరపడాలని కోరి ఒత్తిడి చేసినా ఈయన యిష్టపడలేదు.డాక్టర్ శివారెడ్డి ఆంధ్రప్రదేశ్ స్టేట్ అఫ్తాల్మోలాజికల్ అసోషియేషన్ అధ్యక్షులుగాబీ ఆల్ ఇండియా అఫ్తాల్మోజాలికల్ సొసైటీ అధ్యక్షులుగాబీ ఆసియా ఫసిఫిక్ అకాడమీ ఆఫ్ ఆప్తాలజీ ఉపాధ్యక్షులుగాబీ స్థాపక సభ్యులుగాబీ అమెరికన్ అకాడమీ ఆఫ్ అప్తాల్మాలజీ గౌరవ సభ్యులుగాబీ ఇండియన్ నేషనల్ ప్రోగ్రాం ఫర్ ప్రివెన్సన్ ఆఫ్ బ్లయిండ్‌నెస్ గౌరవ సభ్యులుగాబీ ఇంటర్నేషనల్ ఏజన్సీ ఫర్ ప్రివెన్షన్ ఆఫ్ బ్లైండ్‌నెస్ మొదలగు పదవులను నిర్వహించారు. మద్రాసు యూనివర్శిటీలో గ్రాడ్యుయేషన్ (1946), ఆంధ్ర యూనివర్శిటీలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ (1952) పూర్తయిన తర్వాత కూడా మూడు దశాబ్దాల పాటు నేత్ర వైద్య చికిత్సను బోధించారు. 500 మందికి పైగా పోస్ట్ గ్రాడ్యుయేట్లకు శిక్షన అందించారు. దేశ, విదేశాలలో ఈయన శిష్యులు అఫ్తాల్మోజిక్ సర్జన్ లుగా అనేకమంది కీర్తి ప్రతిష్ఠలు పొందుతున్నారు. అనేక గ్రామాలలో కాటరాక్ట్ సమస్యలతో బాధపడే వారున్నారని, ఊరూరా క్యాంపులు నిర్వహించి ప్రజలను ఎడ్యుకేట్ చేశారు. ఆపరేషన్లు నిర్వహించారు. మన దేశంలో ఈ తరహాగా కంటి క్యాంపులు, నిర్వహించడం తొలిసారి. 500 క్యాంపులు, దాదాపు మూడు లక్షల కాటరేక్ట్ ఆపరేషన్లు చేశారు. సొంత డబ్బు చాలా ఖర్చు చేశారు. మొబైల్ సర్వీస్ కూడా ఆర్గనైజ్ చేశారు. రిటైర్ అయిన తర్వాత కూడా రెండు శతాబ్దాల పాటు క్యాంపులు నిర్వహించారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాలలోకూడా క్యాంపులు నిర్వహించి, తద్వారా చికిత్సతో పాటు మందులు కూడా యిచ్చేవారు. ఫుడ్ కూడా పెట్టేవారు. అద్దాలు కూడా యిచ్చేవారు. స్వంత డబ్బు కూడా వ్యయ పరిచేవారు. దేశంలో అత్యున్నత హోదాలలో ఉన్న చాలామందికి చికిత్స చేసి, "విజన్" కల్పించారు. రెండు లక్షల యాభై వేలకు పైగా కంటి శుక్లాల ఆపరేషనులు చేసి అత్యధిక కంటి శుక్లాల ఆపరేషనులు చేసిన డాక్టరుగా గిన్నీస్ ప్రపంచ రికార్డుల కెక్కారు. భారత ప్రభుత్వం నుండి 1971లో పద్మశ్రీ, 1977లో పద్మభూషణ్ పురస్కారాలను పొందారు. ఈయన విశాఖపట్నం, వరంగల్, కర్నూలులలో ప్రాంతీయ నేత్ర వైద్యశాలల యేర్పాటుకు చాల కృషి చేశారు. 1990లో కర్నూలులో స్థాపించబడిన ప్రభుత్వ నేత్ర వైద్యశాల ఆయన పేరున స్థాపింప బడింది. ప్రఖ్యాత తెలుగు హీరో మెగాస్టార్ చిరంజీవి తన పేరున స్థాపించిన చిరంజీవి నేత్ర వైద్యశాల కొరకు శివారెడ్డి గారి సలహాలను కోరి, ఆయన సూచనలను పాటించారు.కంటి చికిత్సలతో పాటు సోషల్ యాక్టివిటీస్ కూడా అనేకం చేశారు. గ్రంథ రచనలు చేశారు. దేశ, విదేశీ ప్రత్రికల్లో సైంటిఫిక్ ఆర్టికల్స్ అనేకం రాసారు. 1985 నుంచి భారతీయ విద్యాభవన్ కు ఛైర్మన్ గా యున్నారు. సిబిఐటి బోర్డులో ఉన్నత పదవులను అలంక రించారు. అళాసాగర్ సాంస్కృతిక సంస్థకు అధ్యక్షులుగా కొంతకాలం ఉన్నారు. ఈ విధంగా పలు సోషల్ ఏక్టివిటీస్ లో ఉండేవారు. దేశంలోనే పేరెన్నిక గన్న సరోజినీ దేవి కంటి హాస్పటల్ కీర్తి ప్రతిష్ఠలను ఈయన సారథ్య నైపుణ్యం, మార్గదర్శకత్వాలే ప్రధాన కారణాలు. కార్నియల్ గ్రాఫ్టింగ్ రంగంలో ప్రత్యేకంగా ఘనకీర్తి నార్జించటనికి గల కారణం కూడా ఈయన ప్రతిభే. అంతర్జాతీయ మెడిసన్ జర్నల్స్ లో దాదాపు 30 పరిశోధనా పత్రాలను వెలువ రించారు. 1973 లో జర్మనీ దేశంలోని మ్యూనిచ్ లో జరిగిన ఇంటర్నేసహ్నల్ కాన్ఫరెన్స్ ఆఫ్ ఆఫ్తాల్మోలజీలో ఈయన కనుగొన్న చాలా అరుదైన క్రిమికి (అకసేరుక జీవి) సంబంధించిన సమాచారం అందించారు. తర్వాతి కాలంలో దానికి ఈయన పేరు మీదనే %+శీతీసఋ =వసఽఎ% అని నామకరణం చేశారు. డాక్టర్ శివారెడ్డికి అనేక ప్రతిష్ఠాత్మక గౌరవాలు, అవార్డులు అందాయి. 1970 లో పద్మశ్రీబీ 1977 లో పద్మభూషణ్‌బీ వెంకటేశ్వర యూనివర్శిటీ వారిచే డి.ఎస్.సి. (1980) బీ 1981 లో అమెరికన్ అకాడమీ ఆఫ్ అఫ్తాల్మోలజీ వారి గెస్ట్ ఆఫ్ హానర్‌బీ 1981 లో డాక్టర్ బి.సి.రాయ్ నేషనల్ అవార్డుబీ లక్ష కాటరేక్ట్ ఆపరేషన్లు పూర్తిచేసిన సందర్భంగా దేశ ప్రధానిచే మెమెంటో బహూకరణబీ 1985 లో ఆసియా-పసిఫిక్ అకాడమీ ఆఫ్ అఫ్తాల్మోలజీ వారి జీన్ రిజాల్ మెడల్ (ఆసియా - పసిఫిక్ అకాడమీ ఆఫ్ ఆఫ్తాల్ మొకజీ వారిచే) ఆడెన్ వాలా ఓరేషన్ గోల్డ్ మెడల్ మొదలగునవి. ఈయన 2005 ఆగస్టులో పార్కిన్సన్స్ వ్యాధికి గురై, సెప్టెంబరు 6న గుండెపోటుతో మరణించారు. 85 ఏళ్లు జీవించి, స్ఫూర్తిదాతగా నిలిచిన డాక్టర్ శివారెడ్డి తెలుగు వారికి గర్వకారకులు, చిరస్మరణీయులు.

# విద్యార్థి జీవితాన్ని మార్చగల శక్తి గురువుకే ఉంది

**వైఎస్ఆర్ కడప జిల్లా సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి** వైఎస్ఆర్ కడప జిల్లా ఖాజీపేట మండలంలోని కొత్త నెల్లూరు సమీపంలోని బీరం శ్రీధర్ రెడ్డి అంతర్జాతీయ పాఠశాల నందు ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం రోజున ముందస్తు ఉపాధ్యాయ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులందరూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ గారి చిత్రపటానికి పుష్పాలను సమర్పించి నివాళులర్పించారు. ముఖ్య అతిథులుగా బీరం శ్రీధర్ రెడ్డి పాఠశాల కరస్పాండెంట్ సుబ్బారెడ్డి గారు, చైర్పర్సన్ సరస్వతమ్మ గారు, డైరెక్టర్ శ్రీమతి స్వాతిశ్రీకాంత్ గారు మరియు ప్రిన్సిపల్ శ్వేతా గారు విచ్చేశారు. ఉపాధ్యాయ దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను మరియు సర్వేపల్లి రాధాకృష్ణ గారి ఔన్నత్యమును గురించి విద్యార్థులకు వివరించారు. ముఖ్య అతిథులు ఉపాధ్యాయ దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు ఉపాధ్యాయులను పూలమాలలతో సత్కరించారు. విద్యార్థులు ఉపాధ్యాయుల పట్ల తమకున్న గౌరవాన్ని,అభిమానాన్ని తమ ఉపన్యాసాల ద్వారా తెలియజేశారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో ఉపాధ్యాయులను అలరించారు. ఉపాధ్యాయులందరూ నిదురకాల సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఉపాధ్యాయులకు ఆటల పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. ఉపాధ్యాయుల ఆటపాటలను



చూసి విద్యార్థులు ఎంతగానో సంతోషించారు. కేరింతలతో ఉపాధ్యాయులందరినీ ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమాలు విద్యార్థులందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. పాఠశాల ప్రాంగణమంతా సందడితో నిండిపోయింది.

# కర్నూలు,ఆదోనిలో గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా ముగిసినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు





**జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు.ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో సహకరించాలి.**

**(ప్రజాజ్యోతి న్యూస్) సెప్టెంబర్ 05** కర్నూలు, ఆదోనిలో గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా ముగిసేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు శుక్రవారం కృతజ్ఞతలు తెలిపారు. సమైక్యతను, సమగ్రతను చాటి చెప్పారని, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా పోలీసులకు ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో సహకరించాలన్నారు. జిల్లా పోలీసులకు సహకరించిన జిల్లా ప్రజలు , మత పెద్దలు, రాజకీయ పార్టీలు, గణేష్ ఉత్సవ కమిటి నిర్వహకులు , యువత, మిడియాకు జిల్లా ఎస్పీ గారు మరోసారి కృతజ్ఞతలు తెలిపారు. గణేష్ నిమజ్జన బందోబస్తు విధులలో పాల్గొన్న పోలీసు అధికారులకు మరియు సిబ్బందిని కూడా అభినందిస్తున్నామన్నారు. అడిషనల్ ఎస్పీ స్ధాయి నుండి హెూంగార్డు స్ధాయి వరకు సమాజ కర్తవ్యం, అంకితభావం తో గణేష్ నిమజ్జన విధులలో పని చేసిన అందరిని అభినందిస్తున్నామన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



శ్రీ సత్యసాయి ప్రైవేట్ స్కూల్ కరస్పాండెంట్ జి వి.రమణ ఆధ్వర్యంలో





**(ప్రజాజ్యోతి న్యూస్) సెప్టెంబర్ 05** వెల్దుర్తి లోని శ్రీ సత్యసాయి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 138 వ జయంతి సందర్భంగా కరస్పాండెంట్ జివి రమణ ఆధ్వర్యంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ జివి రమణ మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితము ఉపాధ్యాయులకు ఆదర్శమని ఉపాధ్యాయులే దేశ నిర్మాతలని కొనియాడారు. హెడ్మాస్టర్ గఫూర్ ఉపనిసిస్తూ సర్వేపల్లి రాధాకృష్ణన్ తత్వవేత్త, రాజకీయవేత్త, సామాజికవేత్త, విద్యా సంస్కరణ వేత్త, ఉపరాష్ట్రపతి రాష్ట్రపతి పదవులకే వన్నెతెచ్చిన మహా వేత్త, తన జన్మదిన సందర్భంగా తనకు బదులు దేశంలోని ఉపాధ్యాయులు అందరికీ సన్మానించాలని విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. అందుకే డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటారన్నారు. ఏవో ప్రభాకర్ రాజు ఉపనిశిస్తూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ దేశ విదేశాలలో భారత కీర్తి ప్రతిష్టలను ఉన్నత స్థాయికి తీసుకెళ్లారని, విద్యలో అనేక సంస్కరణలను తెచ్చారని కొనియాడారు. అనంతరము ఉపాధ్యాయ ఉపాధ్యాయినిలు ఆటపాటలతో ఉర్రూతలూగించారు. ఉపాధ్యాయినిలు లెమన్ అండ్ స్పూన్ గేమ్స్, రోప్ గేమ్స్, మ్యూజికల్ చైర్స్ నందు ఎంతో ఉత్సాహంగా పాల్గొని ఆటలను రక్తి కట్టించారు. కరస్పాండెంట్ జీవీ రమణ గెలుపొందిన ఉపాధ్యాయిని లకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరము సీనియర్ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహబూబ్ బాషా, నూర్ భాషా, అయ్య స్వామి, సుబ్బన్న,పి ఈ టి పరుశురాం, మద్దిలేటి, ఉపాధ్యాయినిలు నఫీజ, చైతన్య, జ్యోతి, ఏ. సుజాత, శివలక్ష్మి, జయలక్ష్మి, షాహిన్, రేష్మ, వి. సుజాత, జయశ్రీ, రోజాబి, ఫాతిమా, సులోచన విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# ఘనంగా ఆర్ ఎస్ ఎస్ ప్రధమ వర్ధంతి వేడుక.

**ఆర్ఎస్ జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకం.**

**సిపిఎం మండలకార్యదర్శి పి మోహన్.**

**పోదూరు, సెప్టెంబర్5,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).**ఆర్ఎస్ జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకం కావాలని సిపిఎం మండల కార్యదర్శి పి మోహన్ రావు అన్నారు. రుద్రరాజు సత్యనారాయణ ప్రధమ వర్ధంతి కార్యక్రమం శుక్రవారం స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆర్ఎస్ చిత్రపటానికి మండల కార్యదర్శి మోహన్ రావు పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో రైతాంగ, కార్మిక, సహకార రంగాల్లో ఉన్న వారి కోసం, ఆర్ఎస్ ఎంతో కృషి చేశారని అన్నారు. రైతాంగ, యువజన, మహిళ పలు సమస్యలపై అలుపెరగని పోరాటాలు చేశారన్నారు. కార్యకర్తలను ఆ బాటలో ప్రయాణించేలా చేయడంలో



అయినా సఫలీ కృతుల య్యారన్నారు. జిల్లాలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని విస్తరింప చేయడంలో శత్రువుల ఆటంకాలు ఎదిరించి ముందుకు తీసుకెళ్లే వారన్నారు. కమ్యూనిస్టు నేతగా ఆర్ఎస్ చేసిన పోరాటాలు అభినందనీయమని కొనియాడారు. పేద ప్రజలు కార్మికులకు అండగా నిలబడి వారి సమస్యల పరిష్కారానికి ఎంతో కృషి చేశారని అన్నారు. సమస్యల పరిష్కారమే అజెండాగా పనిచేసి అందరి మన్నలు పొందారన్నారు. పేద ప్రజల కోసం జైలు జీవితాన్ని గడపడం మామూలుగా విషయం కాదని,ప్రజా ఉద్యమాల్లో జీవించడం అయిన గొప్పతనం అని అటువంటి వ్యక్తి మన మధ్య లేకపోవడం బాధాకర విషయమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు తలుపూరి బుల్లబ్బాయి, ఎస్ వి ఎన్ శర్మ, కుసుమే జయరాజు, బండి రంగారావు, నెక్కంటి కృష్ణమూర్తి, మన్నే బ్రహ్మయ్య, సానబోయిన సత్తిపండు, కేతా నాగాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్ర మోడీతో రాష్ట్ర విద్య,

ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడుల ఆకర్షణకు సహకారం అందించాలని కోరారు. ఏపీలో సెమీ కండక్టర్ యూనిట్ మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు, రాష్ట్రంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల స్థాపనకు చేయూత అందించాలని విజ్ఞప్తి చేశారు. విద్యాప్రమాణాల మెరుగుదలకు రాష్ట్ర విద్యారంగంలో అనేక సంస్కరణలు అమలు చేస్తున్నాం, ఉన్నతవిద్యలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు మీ సహకారం, మార్గదర్శనం కావాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత 15నెలలుగా మీ సహకారంతో పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నాం, మీ నేతృత్వంలో వికసిత్ భారత్ - 2047లో భాగస్వాములం అవుతామని అన్నారు. జీఎస్టీ సంస్కరణల ద్వారా దేశంలోని కోట్లాది పేద, మధ్యతరగతి ప్రజలకు ఉపశమనం కలిగించిన ప్రధాని మోదీజీకి మంత్రి లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు సహకారం అందిస్తున్న ప్రధానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు చెప్పారు. రాష్ట్రంలో గత కొంతకాలంగా నెలకొన్న వివిధ పరిణామాలను మంత్రి లోకేష్ వివరించారు. ప్రధాని మోడీ స్పందిస్తూ... రాష్ట్రాభివృద్ధికి అన్నివిధాలా సహకారం అందిస్తామని చెప్పారు. యోగాంధ్ర నిర్వహణపై రూపొందించిన కాఫీ టేబుల్ బుక్ ను ఈ సందర్భంగా ప్రధానికి లోకేష్ బహుకరించారు.


## ఎస్సీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ యున్ రాజా డిమాండ్

**నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన అప్పటి ఏడి మునీర్ ఖాన్ కడప డిప్యూటీ రాజగోపాల్ రెడ్డి ఆర్,సి,యం డీ,జీ,యం జాన్సన్ చెట్టూరి పై చర్యలు తీసుకోవాలి డిమాండ్**

**ఆర్,సి,యం యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేసి జైలుకు పంపాలి**

**ఆర్,సి,యం స్కూల్స్ యాజమాన్యం, విద్యాశాఖ అధికారులు కుమ్మక్కు అయ్యి అధ్యేచ్ఛగా అక్రమాలు**

**తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి**



**వైయస్సార్ కడప జిల్లా సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి** ఎస్సీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆర్,యన్ రాజా డిమాండ్ శుక్రవారం కడప నగరంలోని ప్రకాష్ నగర్ లోని ఎస్సీ సంక్షేమ సంఘం ఆఫీస్ నందు విలేకరుల సమావేశంలో ఎస్సీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ ఎన్ రాజా మాట్లాడుతూ కడప జిల్లా వ్యాప్తంగా రోమన్ క్యాథలిక్ మిషన్(ఆర్,సి,యం ) యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలు ప్రకారం కాకుండా ఒక చోట భర్తీ చేయాల్సిన పోస్టులను మరొక చోట చెసిన ఈ యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేసి, జైలుకు పంపాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కడప జిల్లాలో ఆర్,సి,యం యాజమాన్య ప్రభుత్వ అనుమతులతో గత సంవత్సరం ఎయిడెడ్ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశారు. ఇవి కూడా ఎక్కడ


## వెల్దుర్తి అంగన్వాడి 8 వ సెంటర్ లో టీచర్స్ డే ఘనంగా జరిపారులి



**వెల్దుర్తి ప్రాజెక్టు సి డి పి ఓ లుక్ సార్ ఆధ్వర్యంలో**

**(ప్రజాజ్యోతి న్యూస్) సెప్టెంబర్ 5** వెల్దుర్తి ప్రాజెక్ట్ సిడిపిఓ లుక్ సార్ టీచర్ డే సందర్భంగా ఉత్తమ టీచర్స్ ను సన్మానం చేసినారు వెల్దుర్తి పట్టణంలో అంగన్వాడి టీచర్స్.చేసిన సేవలు గుర్తించి వారికి సన్మానం చేయడం జరిగింది అంగన్వాడి సెంటర్ అంటే చిన్నపిల్లలకు గర్భవతులకు బాలింతలకు పోషకాహారాలు సరియైన సమయానికి అందించడం చిన్నపిల్లలకు ఆలనా పాలన పోషకాహారాలు గర్భవతులకు సరైన టయానికి ప్రభుత్వం నుంచి అందవలసిన అన్ని వారికి సమకూర్చడం వీరి దినచర్య భావించి సేవలు చేసిన వారికి ప్రభుత్వం గుర్తించి టీచర్ డే సందర్భంగా సన్మానం చేయడం జరిగింది సన్మానం జరిగిన వారు ఈదమ్మ రేణుక వరలక్ష్మి హేఫ్సీబా జ్యోతి షమీనా వీరందరికీ సిడిపిఓ లుక్ సర్ ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు చిన్నపిల్లలు బాలింతలు గర్భవతులు మొదలగు వారు పాల్గొన్నారు

## దేవుని కడప శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామివారికి వైభవంగా పవిత్ర ప్రతిష్ట



**వైఎస్ఆర్ కడప జిల్లా సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి** కడప జిల్లా దేవుని కడపలోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో రెండో రోజైన శుక్రవారం పవిత్రోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి పవిత్ర ప్రతిష్ట చేశారు.ఉదయం స్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి,చతుస్రనామార్చన, ద్వార తోరణ, అనంత కళా పూజ, అగ్ని ప్రతిష్ట నిర్వహించారు.సాయంత్రం 6 నుండి 8 గంటల వరకు నిత్యహెూమం తదితర వైదిక కార్యక్రమాలు చేపడుతారు.6వ తేది శనివారం పవిత్ర సమర్పణ, స్నపన తిరుమంజనం జరుగనుంది.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఈశ్వర్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

## వెల్దుర్తి మండలం గువ్వలకుంట్ల గ్రామంలో టీచర్ డే ఘనంగా చేశారు

**వెల్దుర్తి ప్రాజెక్టు సూపర్వైజర్ పద్మావతి మేడం ఆధ్వర్యంలో**




**(ప్రజాజ్యోతి న్యూస్) సెప్టెంబర్ 5** వెల్దుర్తి ప్రాజెక్టు సూపర్వైజర్ పద్మావతి మేడం గారు చిన్నపిల్లలకు టీచర్ హెల్పర్స్ వేషధారణలో అంగన్వాడి టీచర్ సంధ్యారానికి సన్మానం చేయడం జరిగింది టీచర్ గా పూజిత హెల్పర్ గా చైత్ర వేషధారణ వేసి టీచర్స్ కి ఘనంగా సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సరస్వతి మేడం చిన్నపిల్లలు బాలింతలు గర్భవతులు మొదలగు వారు పాల్గొన్నారు

## సమాజ భవిష్యత్తు తీర్చిదిద్దే గురువులకు ఎస్పీ శుభాకాంక్షలు



**రాయచోటి సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ గారు జిల్లాలోని ఉపాధ్యాయులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "జాతీయ నాయకుడు, భారతదేశ మాజీ రాష్ట్రపతి, మహానుభావుడు, విశిష్ట విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జయంతి సందర్భంగా జరుపుకునే ఉపాధ్యాయ దినోత్సవం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం. విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నారు. సమాజాన్ని సన్మార్గంలో నడిపించే గురువుల సేవలు ఎల్లప్పుడూ మర్చిపోలేనివి. విద్యతోనే సమాజం అభివృద్ధి చెందుతుంది. అందుకే ఉపాధ్యాయులకు సమాజంలో ఉన్నత స్థానం ఉంది" అని పేర్కొన్నారు. జిల్లాలోని ఉపాధ్యాయుల సేవలను ఆయన ప్రశంసిస్తూ, వారి కృషి సమాజ ప్రగతికి పునాది అని అభినందించారు.

# పాలకొల్లు బిడ్డ తుమ్మలపల్లికి పురస్కారం

**విశిష్ట ప్రతిభా పురస్కారం పురిటి గడ్డపై అందుకుంటున్న తుమ్మలపల్లి**

**పాలకొల్లులో జాతీయ తెలుగు సారస్వత పరిషత్తు 4వ అంతర్జాతీయ లఘు చలనచిత్ర పోటీలు**

**20 ఏళ్లలో 114 చిత్రాలు నిర్మించి.. ఆగస్టు 15న ఒకేసారి 15 చిత్రాలు ప్రారంభించిన ఘనుడు**

**ప్రజాజ్యోతి (స్టాఫ్ రిపోర్టర్) న్యూస్ , పాలకొల్లు, సెప్టెంబర్ - 5 :** జన్మనిచ్చిన తల్లిదండ్రులకు.. జన్మ స్థలమునకు కారణజన్ముడు తుమ్మలపల్లి రామ సత్యనారాయణ. ఎవరు చేయని సాహసం ఆయన సామర్థ్యం. అందరిలో ఆయన ఒక ప్రత్యేకం. ఆయన పురస్కారాలు, సన్మానాలు అందుకోవడమే ప్రతిభ కనబరిచి అందరినీ సన్మానించి అవార్డులు అందించడం ఆయన అలవాటు. అందుకే పాలకొల్లులో ఒక మధ్యతరగతి కుటుంబంలో పుట్టి ఒక శక్తిగా ఎదిగి ప్రపంచంలో ఎవరూ చేయలేని సాహసాలు చేశారు తుమ్మలపల్లి రామ సత్యనారాయణ.తెలుగు సినిమా చరిత్రలో 114 చిత్రాలు నిర్మించి ఆగస్టు 15న ఒకేసారి 15 సినిమాలను ప్రారంభించి 9 ప్రపంచ రికార్డుల్లో స్థానం సంపాదించుకున్నారు తుమ్మలపల్లి. ఆయన విద్యాభ్యాసం అంతా పాలకొల్లులోనే జరిగింది.కళలకు పుట్టినిలైన పాలకొల్లు నుంచే 75 మంది అతిరధమహారథులు సినిమా ప్రపంచంలో జెండా ఎగిరేసారు. దాసరి నారాయణరావు,కోడి రామకృష్ణ,పినిశెట్టి,అల్లు రామలింగయ్య, చలం లాంటి ఎందరో మహానుభావులు ఉన్నారు. అలాంటి పాలకొల్లులో పుట్టడం నాకు గర్వకారణం తుమ్మలపల్లి చెప్పడం ప్రత్యేకం.2004లో సుమన్ హీరోగా నిర్మాతగా, ఎస్పీ సింహ చిత్రంతో తొలి సినిమా ప్రారంభించి ఒక ఏడాదిలో 13 చిత్రాలు నిర్మించి భారత్ వరల్డ్ రికార్డ్స్ స్థానం సంపాదించారు తుమ్మలపల్లి. 20 ఏళ్లలో 114 సినిమాలు నిర్మించి 2025 ఆగస్టు 15వ తేదీన ఒకే రోజు 15 చిత్రాలు ప్రారంభం చేయటం చాలా సాహసం తన పేరును ఇలాంటి అరుదైన 9 ప్రపంచ రికార్డులు నమోదు చేసుకున్న తుమ్మలపల్లి రామ సత్యనారాయణని ఈరోజు పాలకొల్లులో తెలుగు సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో లో అతి రధ మహారథుల సమక్షంలో జరుగుతున్న షార్ట్ ఫిలిమ్స్ కాంపిటేషన్ బహుమతి ప్రధానోత్సవంలో కేంద్ర మంత్రి చేతుల మీదుగా విశేష ప్రతిభ అవార్డు తీసుకోవడం మన పాలకొల్లుకే ఎంతో గర్వకారణం. ఏటా ప్రతిభావంతులైన ఎంతో మందికి అవార్డులతో ఘనంగా సత్కరించి పాలకొల్లు ఋణం తీర్చు తీర్చుకోవడమే అంటున్నారు రామ సత్యనారాయణ.నేను పుట్టిన గడ్డపై నాకు



విశిష్ట ప్రతిభా పురస్కార సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసిన సందర్భంగా ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# మెండ తవుడు మాస్టారికి ఘన సత్కారం

**- ప్రముఖ దాతగా ,,రాష్ట్ర ప్రభుత్వ ఉపాద్యాయ అవార్డు గ్రహీతగా ఎనలేని గుర్తింపు**

**- బురిడి కంచరాం పాఠశాల ప్రగతికి రూ 20 వేలు వితరణ**

**- హర్షం వ్యక్తం చేసిన పాఠశాల సిబ్బంది ,విద్యార్థులు**



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** ప్రముఖ దాత,గతంలో రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన మెండ తవుడు మాస్టారికి గురుపూజోత్సవం సందర్భంగా పొందూరు మండలం బురిడికంచరాం యు.పి పాఠశాలలో శుక్రవారం నాడు పాఠశాల సిబ్బంది ఆయనను ఘనంగా సన్మానించారు. ప్రధానోపాధ్యాయుడు పైడి మురళి, సహో పాధ్యాయులు, పి.ఎ.సి.ఎస్ అధ్యక్షులు వండాన మురళి,ఉప సర్పంచ్ పిన్నింటి అప్పలనాయుడు, పాఠశాల కమిటీ ఛైర్మన్ పిసిని అసిరినాయుడు తదితరులు తవుడు మాస్టారికి వేర్వేరుగా దుశ్శాలువ కప్పి,దండలు వేసి, సత్కరించారు.అతని అర్ధాంగి ప్రభకు కూడా ఉచిత రీతిలో గౌరవించారు. విశేషమేమిటంటే స్వగ్రామంపై ఉన్న మక్కువతో ఉపాద్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని బురిడి కంచరాం పాఠశాల ప్రగతికి తవుడు మాస్టారు రూ.20 వేల విలువ చేసి ఫర్నిచర్,వీల్ చైర్, బీరువా, జాతీయ నాయకులు, సాహితీవేత్తల చిత్ర పటాలను, విలువైన గ్రంథాలను ఉదారంగా అందజేశారు. కీ. శే మెండ రాములు మెండ ఊర్మిళా జ్ఞాపకార్థం పై వితరణను అందజేశారు. యాగంటి రవి సన్మాన పత్రాన్ని సమర్పించారు. తవుడు మాస్టారి దాతృత్వంపై వక్తలు బహుధా అభినందించారు. గతంలో కూడా తవుడు మాస్టారు పాఠశాల అభివృద్ధికి రూ. 10 వేలు అందజేశారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఈ సందర్భంగా పి. ఎ .సి.ఎస్ అధ్యక్షులు వండాన మురళీ మాట్లాడుతూ తవుడు మాస్టర్ ప్రతీ ఒక్క ఉపాధ్యాయుడికి ఆదర్శంగా నిలిచారన్నారు. అజ్ఞాన అంధకారాన్ని తొలగించి జ్ఞానం అనే వెలుగును ఇచ్చే అత్యున్నత స్థానం గురువులకు దక్కుతుందని ,,అటువంటి ఉపాద్యాయ వృద్ధిలో ఆయన ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మెన్ పిసిని అసిరి నాయుడు , వండానా అప్పలనాయుడు ,చంద్ర రావు , యాగాటి వెంకట రమణ , శైలాడ అసిరి నాయుడు ప్రధాన ఉపాద్యాయులు ,పైడి మురళీ తదితరులు పాల్గొన్నారు


# సొసైటీలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన విజిలెన్స్ అధికారులు





**తాళ్లపూడి, సెప్టెంబర్5, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం తాడిపూడి, అన్నదేవరపేట గ్రామాలలో సొసైటీ ల నందు ఎరువుల గోడౌన్లను విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విజిలెన్స్ ఇన్స్పెక్టర్ మధుబా బు మాట్లాడుతూ. విజిలెన్స్ ఎస్పీ స్నేహిత ఆదేశాల మేరకు తాళ్లపూడి మండలం లో పలు సొసైటీలో తనిఖీలు చేయడం జరిగిందన్నారు ఈ సందర్భం గా సెక్రటరీ మరియు సిబ్బందికి పలు సూచనలు చేయ టం జరిగింది.రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఎరువుల అమ్మకాలు చేయాలన్నారు .తాడి పూడి సొసైటీ సెక్రెటరీ బొర్రా. రామచంద్రం మాట్లాడుతూ గ్రామంలో 700 ఎకరా ల్లో రైతులు వరి పంట సాగు చేస్తు న్నారని నూతనంగా బాధ్యత లు తీసుకున్న సొసైటీ అధ్యక్షులు నామా. వెంకట సుబ్బారావు (కొండబాబు) ఆధ్వర్యంలో మండలంలో ఎక్కడలే ని విధంగా మూడు విడత లలో తాడిపూడి సొసైటీ కి యూరి యా వచ్చిందన్నారు ప్రస్తుతానికి ఈ గ్రామం లో యూరియా కొరత లేదని రానున్న రోజుల్లోసార్వ ,దాల్వా సాగుకి సంబంధించి 15 టన్నులు యూరియా అవసరం ఉందని అధి కారులకు తెలిపారు.దీనిపై అధికా రులు సానుకూలంగా స్పందిస్తూ వీలైనంత త్వరగా రైతులకు ఎటు వంటి ఇబ్బంది కలగకుండా యూరి యాను అందించే ఏర్పాట్లు చేస్తా మని అన్నారు. ఈ తనిఖీలలో విజి లెన్స్ఇన్స్పెక్టర్ మధుబాబు, ఏ.జీ. లక్ష్మీనారాయణ, లోవరాజు , మండల వ్యవసాయాధి కారి రుచిత పాల్గొన్నారు

# మానవత ఆధ్వర్యంలో గురువులకు ఘన సన్మానం



**తాళ్లపూడి,సెప్టెంబర్5, ప్రజాజ్యోతి న్యూస్** మానవత స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో స్థానిక షిరిడీసాయి గుడి ప్రాంగణం లోఉపాధ్యాయ దినోత్సవాన్నిఘనంగానిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో పదవీ విరమణ చేసి ఎంతో మందిని ప్రయోజ కులుగా తీర్చిదిద్దిన ఐదుగురు రిటైర్డ్ టీచర్ లను ఘనంగాసన్మానించారు.డా.సర్వేపల్లి రాధా కృష్ణన్ ఘనత ను, మరియు సేవలను కొని యాడారు. సమాజంలోని పౌరులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత గురువుల పైనే ఉందని కొని యాడారు. ప్రస్తుతం ఉన్న స్మార్ట్ యుగం లో కూడా గురువు యొక్క స్థానం ప్రత్యేకమైనదని అన్నారు. అనంతరం పరస సీతారామారావు, ఏవీఎస్ నాగ రత్నం, వారణాసి. భాస్కర హనుమంతరావు, చామర్తి. విశ్వనాథం, పరస. రాధాకృష్ణ లకు పూల మాలలు వేసి దుస్సాలువాతో సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో వెలు గుబంటి. శ్రీనివాస్, సింహాద్రి. జనార్ధనరావు, వాసిబోయిన చంద్రయ్య, సనపల రాజశేఖర్, అప్పన. వీరహనుమంతరావు, జోడాల. వెంకటేశ్వరరావు, బారనాల శంకర్, గెడ్డం సాయి బాబా, దుగ్గిరాల. సూర్యనా రాయణ, సాయన. సుబ్బారా వు, అంకెం సురేష్, తుంపూడి నాగభూషణం, గుప్తా తదిత రులు పాల్గొన్నారు

## వెల్దుర్తిలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**శారద విద్యానికేతన్ ప్రైవేట్ స్కూల్ కరస్పాండెంట్ కె కాత్యాయని ఆధ్వర్యంలో**



**(ప్రజాజ్యోతి న్యూస్) వెల్దుర్తి సెప్టెంబర్ 05** మండల కేంద్రమైన వెల్దుర్తి లోని శారద విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం నందు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ 138 వ జయంతి సందర్భంగ ఈరోజు ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకోవడం జరిగింది ఈ సందర్భంగా కరస్పాండెంట్ కే కాత్యాయని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**బద్వేల్ సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి న్యూస్)** శ్రీ రాచపూడి నాగభూషణం డిగ్రీ పీజీ (అటానమస్) కళాశాల లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో శ్రీ రాచపూడి నాగభూషణం విద్యాసంస్థల పరిపాలన అధికారి రాచపూడి వెంకట సాయి కృష్ణ పాల్గొని ఉపాధ్యాయ దినోత్సవం గురించి మాట్లాడారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనదని, విద్యార్థుల భవిష్యత్తులను ఉన్నతంగా తీర్చిదిద్దేది వీరేనని ఆయన కొనియాడారు. సర్వేపల్లి రాధాకృష్ణ గారిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ముందుకు సాగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు అధ్యాపకులను సన్మానించి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమ లో కళాశాల అధ్యాపక బృందం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు మండలం మజ్జిల పేట పాఠశాలలో విధులు నిర్వహించి ప్రధాన ఉపాద్యాయులుగా , ఉపాధ్యాయులుగా సేవలందించి బదిలీ పై వెళ్తున్న వావిలపల్లి వెంకట సత్యన్నారాయణ, పప్పల రమణ మూర్తి లను పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు . అనంతరం వారి సేవలను కొనియాడారు.విద్యార్థుల జీవితంలో ఉపాద్యాయుల పాత్ర అత్యంత కీలకమై నదన్నారు . కష్టపడి పనిచేసి ,స్నేహపూర్వకంగా ఉన్న ప్రతీ ఒక్క ఉపాధ్యాయుడిని ప్రతీ ఒక్క విద్యార్థి జీవితాంతం గుర్తు పెట్టుకుంటారన్నారు. బదిలీపై వెళ్తున్న ఉపాద్యాయులు అందరూ పాఠశాల అభ్యున్నతికి , విద్యార్థుల ప్రగతికి విశేషంగా కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భోధన , బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంపీ మిథున్ రెడ్డిని అరెస్టు చెయ్యడం అన్యాయం


**- జైల్ లో మిథున్ రెడ్డితో మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం ములాఖాత్**



**రాజమహేంద్రవరం, ప్రజా జ్యోతి న్యూస్ :** ఎంపీ మిథున్ రెడ్డి ని అరెస్టు చెయ్యడం అన్యాయమని నేరం రుజువు కాకుండా ఇన్ని రోజులు జైల్ లో పెట్టడం కక్ష సాధింపు చర్య అని మాజీ స్పీకర్ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం అన్నారు రాజమహేంద్రవరం సెంటర్ జైల్లో రిమాండ్ లో ఉన్న ఎంపీ మిథున్ రెడ్డితో మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం శుక్రవారం ములాఖత్ అయ్యారు. ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ మీరు ఎన్ని తప్పుడు కేసులు పెట్టిన ఎన్ని రోజులు జైల్లో పెట్టిన కడిగిన ముత్యంలా ఆయన తిరిగి వస్తారని ఈ సందర్భంగా తమ్మినేని తెలిపారు. మిథున్ రెడ్డిపై కేవలం ఆరోపణలు మాత్రమే ఉన్నాయని ,న్యాయ వ్యవస్థ ఇంకా ఆయన ను దోషిగా నిర్ధారించలేదని అన్నారు. మిథున్ రెడ్డి కుటుంబానికి వైసిపి అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు (లక్ష్మణరావు ),సీనియర్ న్యాయవాది సింగుపుర మోహనరావు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు జ్ఞాన స్ఫూర్తిదాత సర్వేపల్లి

**- కళాశాల ప్రిన్సిపాల్ సి.హెచ్ మధుసూదన రావు**



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** విద్యార్థుల కోసం తన జీవిత కాలం తపించి సర్వేపల్లి రాధాకృష్ణ జ్ఞాన స్ఫూర్తి ప్రదాతగా నిలిచారని కళాశాల ప్రిన్సిపాల్ సి.హెచ్ మధుసూదన రావు అన్నారు. పొందూరు మండల కేంద్రంలో స్థానిక డిగ్రీ కళాశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా గురు పూజోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదియుగంనుండి ఆధునిక యుగం వరకు ఆయనే జీవన రుషి వికాసానికి నిచ్చెన వేసే అక్షర కార్మికుడని కొనియాడారు. ఉపాద్యాయ వృత్తికి వన్నె తెచ్చి,గురువు జాతి గౌరవాన్ని లోకానికి చాటిచెప్పిన మన దేశ రెండో రాష్ట్రపతి,మేధావి ,విద్యావేత్త అని పేర్కొన్నారు. గురువు అంటే అజ్ఞాన పొరలు తొలగించి జ్ఞానాన్ని అందించేది ఉపాధ్యాయుడే అన్నారు. ఈ కార్యక్రమంలో ఐ.క్యూ.సి కో ఆర్డినేటర్ సూర్యారావు , ఎన్.ఎస్.ఎస్ కో ఆర్డినేటర్ డి రవి , వైస్ ప్రెసిడెంట్ వాసుదేవ రావు ,హిందీ ఉపాయాసకురాలు శ్రీదేవి ,భోధన , బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్టు బాబురావుకు అరుదైన గౌరవం





**కాకినాడ జిల్లా కిర్లంపూడి ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి ..** ప్రత్తిపాడు నియోజకవర్గంలో సీనియర్ జర్నలిస్టుగా మూడున్నర దశాబ్దాలుగా సేవలందిస్తున్న కొత్తూరు బాబురావుకు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శుక్రవారం అరుదైన గౌరవం లభించింది.. కాకినాడలో నివాసముంటున్న జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పరస సత్యనారాయణ ప్రత్యేకించి ధర్మవరం వచ్చేసి సీనియర్ జర్నలిస్ట్ బాబురావు కు సాలువా కప్పి ఘనంగా సన్మానించి మెమొంటో అందజేసా రు... 30 ఏళ్ల క్రితం పరస రామం మెమోరియల్ ట్రస్ట్ ఏర్పాటు లో జర్నలిస్టు బాబురావు ఇచ్చిన ప్రోత్సాహం తనకెంతో స్ఫూర్తినిచ్చిందని పరస తెలిపారు. ఉపాధ్యాయ రంగం లో అందించిన సేవలతో పాటు, తమ తండ్రిగారి పేరిట ఏర్పాటు చేసిన పరస రామం ట్రస్ట్ ద్వారా ఎన్నో సామాజిక సేవలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ సేవల ద్వారా జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయి లలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు, అనేక బిరుదులు తో కూడిన ప్రోత్సాహకాలు తన కు లభించాయని.. ఇందుకు జర్నలిస్ట్ బాబురావు సేవలు మరపురానివని మర్చిపోలేనివని అందుకే ఆయనను కాకినాడ నుంచి ధర్మవ రం వచ్చేసి సన్మానిస్తున్నట్టు పరస సత్యనారాయణ తెలిపారు.. దీంతో తనను గుర్తు పెట్టుకుని మరీ సన్మానించి అభినందించిన జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పరస సత్యనారాయణకు జర్నలిస్టు బాబురావు కృతజ్ఞతలు తెలిపారు.

# హేక్టగూడగ్రామాన్ని సందర్శించిన రాష్ట్ర జానపద కళలు.



సృజనాత్మకత అకాడమీ చైర్మన్ గంగులయ్య.
స్వాగతం పలికిన యువ నాయకులు చిట్టమురళి.
మట్టం శ్యామ్.



**అనంతగిరి మండలం. సెప్టెంబర్ 5. ప్రజా జ్యోతి న్యూస్ రిపోర్టర్.శంకర్.** ప్రజా చైతన్య ఉద్యమ గిరిజన నేత.ప్రజా సమస్యల పోరాటయోధుడు. జనసేన పార్టీ సేవకుడు వంపురి గంగులయ్య మొట్టమొదటిసారిగా రాష్ట్ర అకాడమీ చైర్మన్ హోదాలో అరకు నియోజకవర్గం. అనంతగిరి మండలం. ఎగువ శోభ పంచాయితీహేక్టాగూడ గ్రామ సందర్శనకురాగా అనంతగిరి మండలం జనసేన పార్టీ అధ్యక్షుడు చిట్టం మురళి.తెలుగుదేశం పార్టీ ఎగువ శోభ పంచాయితీ కమిటీ అధ్యక్షుడు మట్టం శ్యామ్ ముందుగా స్వాగతం పలికి పుష్పగుచ్చాలు అందజేశారు.గ్రామాన్ని సందర్శించిన అకాడమీ చైర్మన్ స్థానిక ప్రజలను నేరుగా కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు కూటమిపాలనపై సంతృప్తికరమైన సమాధానాలు ప్రజలు ఆయన ఆనందం వ్యక్తం చేశారు. హేక్టాగూడగ్రామానికి సరైన రహదారి సౌకర్యం లేదని ఉన్న రహదారి బ్రిడ్జి వంతెనతుఫాన్ కి కూలిపోవడం వలన అనేక ఇబ్బందులు పడుతున్నామని వర్షాకాలం వస్తే గ్రామానికి ఎదురుగా ఉన్నగేడ్డ ఉధృతంగా వస్తుందని దాంతో రెండు మూడు రోజులు వరకు గ్రామస్తులుబయటకు వెళ్లే అవకాశం లేదని వాపోతూ అకాడమీ చైర్మన్ గంగులయ్యకు తెలిపారు. అదేవిధంగా నాయకులు మురళి. శ్యామ్ గ్రామానికి పూర్తిస్థాయి రహదారి. బ్రిడ్జి నిర్మాణసౌకర్యం కల్పించి ఆదుకోవాలని చైర్మన్ కు వినతి పత్రం అందజేశారు. రహదారిని పరిశీలించి సానుకూలకంగా స్పందించిన చైర్మన్ ప్రభుత్వంతో మాట్లాడి రహదారి సౌకర్యం కల్పిస్తానని హామీ ఇచ్చినట్లు మురళి.శ్యామ్ ప్రజా జ్యోతి దినపత్రికకు కలిసిశుక్రవారం నాడు తెలిపారుతెలిపారు.

# జాతీయ కీటక జనిత వ్యాధులపై ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలి



**బద్వేల్ సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి న్యూస్)** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, టి. జి. పల్లి, పరిధిలోని, వీరబల్లి , గ్రామ సచివాలయం, వెంకటాద్రినగర్, రామాఆంజనేయనగర్, లో ఆశా మరియూ, ఏఎన్ఎం లచే, ఇంటింటి, లార్వల్ మరియూ ఫీవర్ సర్వే, చేయించి, ముందు జాగ్రత్త చర్యగా,దోమకాటుకు గురికాకుండా ప్రజలు అందరుకూడా దోమ తెరలు, వాడాలని, జాతీయ కీటక జనిత వ్యాధులపై, అవగాహన కల్పించడం జరిగింది, టి. నరసింహా రెడ్డి, ఆశా కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాతూ ' ప్రతి శుక్రవారం,'ఫ్రైడే డ్రైడే "కా ర్యక్రమాన్ని,సక్రమంగా నిర్వహించాలని, ప్రజలకు కూడా అవగాహన కల్పించి, లార్వా లను అదుపు చేసే పద్ధతులను, తెలియ చేయాలని,దోమలనియంత్రణ, ప్రజలందరి భాగస్వామ్యం తోనే అదుపు చేయగలుగుతామని, వైద్య సిబ్బందికి తెలియజేశారు. తదుపరి, ఐ. సుబ్బారాయుడు, సబ్ - యూనిట్, ఆఫీసర్, ప్రజలకు, ఆరోగ్య సిబ్బందికి, మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికున్ గునియా, మెదడు వాపు జ్వరం, మొదలగు, దోమలు, వాటి రకాలు, యే దోమ యే టైం లో కుట్టేది, యే దోమ కుట్టితే, మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, రకాల జ్వరాలు వచ్చేది, ప్రజలకు అవగాహన కల్పించారు. స్థానిక డిప్యూటీ, హెల్త్ ఎడ్యుకేషనల్ అధికారి, బి. యంగయ్య, ఆశా కార్యకర్తలకు, ఏఎన్ఎం లకు ప్రతి నిత్యం గ్రామాలపై పర్యటన చేసి, ప్రజలకు అందుబాటులో వుంటూ, ఎవ్వరికి ప్రజలకు, వైద్య పరంగా ఇబ్బంది కలగకుండా, చూడాలని, ఎటువంటి జ్వరాలు వచ్చిన, ఆలస్యం చేయకుండా పి హెచ్ సి, కి పంపాలని, ఈ సీజన్లోలో, ఆరోగ్య సిబ్బంది అందరూ కూడా అప్రమత్తం గా ఉండి, ప్రజలకు సేవాలాందించాలని తెలియచేసారు, ఈ కార్యక్రమంలో, హెల్త్ అసిస్టెంట్స్, జనార్ధన్ రావు, వెంకటసుబ్బయ్య, నాగేశ్వర రావు, ఏఎన్ఎం, దీపిక, ఆశా సౌజన్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

గురువులు అందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

విద్యా వ్యవస్థ లో సమూల సంస్కరణలకు చర్యలు

డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం ను సమర్థ వంతం గా అమలు చేస్తున్నాం

తల్లికి వందనం ద్వారా పిల్లల విద్యా భారం ను తల్లి దండ్రులకు తగ్గిస్తున్నాం

మెగా డి ఎస్ ఈ నిర్వహణ తో పాటు పోస్టుల భర్తీ కి చర్యలు

ఉపాధ్యాయ పోస్టుల భర్తీ లో స్పోర్ట్ కేటా ను పెంచడం క్రీడా శాఖ మంత్రి గా ఆనందం గా ఉంది

విద్యార్థులను మంచి పౌరులు గా తీర్చి దిద్దడం లో ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైనది

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ..

అన్నమయ్య జిల్లా లో 56 మంది ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానం..

సూపర్ సిక్స్ హామీలను నెరవేరుస్తూరాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ 'స్త్రీ శక్తి' పథకం ద్వారా ఉచిత బస్సు సౌకర్యాన్ని మహిళలకు అమలు చేస్తున్నాం

గౌ.రాష్ట్ర రవాణా, యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**రాయచోటి, సెప్టెంబర్ 05 ప్రజాజ్యోతి** కూటమి ప్రభుత్వం విద్యా వ్యవస్థ లో సమూల సంస్కరణలకు శ్రీకారం చుట్టి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కు బాటలు వేస్తున్నదని గౌ. రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. శుక్రవారం అన్నమయ్య జిల్లా రాయచోటి లో అజయ్ రెసిడెన్సి నందు మాజీ రాష్ట్రపతి డా.సర్వేపల్లి రాధకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చేమకూరి,డి ఈ ఓ సుబ్రమణ్యం,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర రవాణా, యువజన, క్రీడల శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైనదని కొనియాడారు. ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా విశ్వగురువులందరికీ అభినందనలు తెలిపారు. దేశం యొక్క భవిష్యత్ ను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు ముఖ్య భూమిక పోషిస్తారన్నారు. కూటమి ప్రభుత్వం విద్యా రంగం లో సమూల సంస్కరణలకు శ్రీకారం చుట్టి వాటి అమలు దిశగా చర్యలు చేపడుతోందన్నారు. మెగా డీఎస్సీ నిర్వహణలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 16,347 పోస్టులు భర్తీ కి చర్యలు చేపట్టామన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తూ పౌష్టికాహారాన్ని రుచికరమైన ఆహారాన్ని విద్యార్థులకు అందిస్తున్నామన్నారు ఉపాధ్యాయులు, విద్యార్థులకు విద్య తో పాటు నైతిక విలువలను కూడా నేర్పాలన్నారు. దేశానికి అవసరమైన భావి భారత పౌరులను తీర్చి దిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమన్నారు. నేటి సమాజంలో జరుగుతున్న వింత పోకడల నుండి



విద్యార్థులను మంచి మార్గంలో వెళ్లే విధంగా ఉన్నత స్థానాలకు మరియు అనుకున్న లక్ష్యాన్ని సాధించే దిశగా విద్యార్థులను ప్రోత్సహించే ముఖ్య బాధ్యత ఉపాధ్యాయుల పై కలదన్నారు. ఇలాంటి గొప్ప వృత్తి లో ఉన్న ఉపాధ్యాయులందరికీ మరో మారు గురుపూజోత్సవ శుభాకాంక్షలు అన్నారు. ఉపాధ్యాయులు తమ ఉత్తమ ప్రవర్తనతో సమాజానికి ఆదర్శంగా నిలవాలని కోరారు.మంచి సమాజాన్ని, గొప్ప భారత దేశాన్ని నిర్మించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. నేటి సమాజ పోకడలను దృష్టిలో పెట్టుకొని,ఉత్తమ పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దాలని కోరారు.ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా 56 మంది ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించి వారిని దుశ్శాలువ, జ్ఞాపిక, ప్రశంసా పత్రాలతో సత్కరించారు.మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళులర్పించారు

## మార్కెట్ యార్డు చైర్మన్ గా దండు శ్రీనివాసులు....



ప్రజా జ్యోతి రిపోర్టర్ మధు.సెప్టెంబర్ **5..9...2025** శింగనమల నియోజకవర్గ మార్కెట్ యార్డు ఛైర్మేన్గా గా టిడిపి నాయకులు దండు శ్రీనివాసులును నియమిస్తూ గురువారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా దండు శ్రీనివాసులు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు నాపై నమ్మకం ఉంచి తనకు మార్కెట్ యార్డు ఛైర్మెన్ పదవిని కేటాయించినందుకు వమ్ము చేయకుండా పార్టీ అభివృద్ధి కోసం కృషి కృషి చేస్తానన్నారు. సీఎం చంద్రబాబు కి,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్కి, మంత్రి నారా లోకేష్ కి, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కి, ఎంపీ అంబికా లక్ష్మి నారాయణకి, నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

## బంకపాలెం నందు ఫీల్డ్ విజిట్ చేసిన మునిసిపల్ కమీషనర్



**బద్వేల్ సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ పురపాలక సంఘం పరిధిలోని బంకపాలెం నందు నీరు రావడంలేదని ఎవరో ఒక వ్యక్తి స్లాబ్ వేసుకోవడం కోసం తెచ్చిన ట్యాంకర్ ను చూపించి ప్రైవేట్ ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా చేసుకుంటున్నామని సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం తగదని కమీషనర్ గారు వారికి సూచించారు. ప్రస్తుతం బద్వేల్ పురపాలక సంఘం నందు ఎక్కడ కూడా త్రాగునీటి సమస్య లేదన్నారు. మౌళిక సదుపాయాలకు సంబంధించి అన్నీ సచివాలయాలలో కంప్లైంట్ రిజిస్టర్ పెట్టడం జరిగిందన్నారు లైటింగ్ మరియు శానిటేషన్ సమస్యలు ఏవైనా ఉంటే రెండు రోజుల లోపల పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. బంకపాలెం వెళ్లే రోడ్డు నందు తక్షణమే కంపచెట్లు తొలగించాలని సిబ్బందికి సూచించడంతో తక్షణమే జెసిబితో పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ తో పాటు మున్సిపల్ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పాము కాటుకు గుర్రైన విద్యార్థిని



**రాయచోటి సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి** రాయచోటి పట్టణం కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో శుక్రవారం వైష్ణవి అనే విద్యార్థిని పాము కాటుకు గుర్రైందని సమాచారం. ఉపాధ్యాయుల సహాయంతో వెంటనే ఆమెను రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యుల విద్యార్థిని ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉందని తెలిపారు. పాఠశాల విద్యార్థులు మరియు సిబ్బంది అప్రమత్తంగా ఉండటంతో పెద్ద ప్రమాదం తప్పింది

## ముఖ్యమంత్రి ఆదేశాలతో ఈ ఆటో అందజేత

**చమర్తి చేతుల మీదుగా ఈ ఆటో అందుకున్న**



**రాజంపేట సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాజంపేట పర్యటన సందర్భంగా పెన్షన్ ఇచ్చే సమయంలో నడవలేని ఆ బాధితురాలికి అండగా ఉండేందుకు ఆమె భర్త కోరిక మేరకు శుక్రవారం ఈ ఆటోను రాజంపేట టిడిపి ఇన్చార్జ్ శ్రీ చమర్తి జగన్మోహన్ రాజు గారు అందజేశారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ మనం ప్రజలకు మేలు చేయడమే లక్ష్యంగా పనిచేయాలని, ఒక కుటుంబానికి ఆసరాగా ముఖ్యమంత్రి గారికి తనకి ఆటో అందిస్తే కుటుంబాన్ని పోషించుకుంటానని అడిగిన వెంటనే ఈ ఆటోను ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు నేడు తన చేతులు మీదుగా అందజేయడం చాలా ఆనందంగా ఉందని, నాయకత్వం అంటే ఒకరిని నిలబెట్టినప్పుడే అది నిజమైన నాయకత్వం అవుతుందని ఆయన తెలియజేశారు.

## సర్వేపల్లి రాధాకృష్ణ ఆదర్శప్రాయుడు

**సర్వేపల్లి రాధాకృష్ణన్ ఘన నివాళులు అర్పించిన చమర్తి**



**రాజంపేట సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి** సర్వేపల్లి రాధాకృష్ణ గారు ఆదర్శప్రాయాలని, ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు నడిచి ఎంతోమందికి భవిష్యత్తును చూపిస్తూ ఆదర్శంగా నిలవాలని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ శ్రీ చమర్తి జగన్మోహన్ రాజు గారు తెలియజేశారు. శుక్రవారం గురుపూజోత్సవం సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి రాజంపేట టిడిపి కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రుల తర్వాత మనకి అంతటి స్థాయి గౌరవం ఇవ్వవలసిన వ్యక్తి గురువని, అలాంటి గురువులందరికి ఆదర్శప్రాయుడు సర్వేపల్లి రాధాకృష్ణ గారని, అందుకే ప్రతి గురువు ఆయనను ఆదర్శంగా తీసుకుని విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాలని ఆయన తెలియజేశారు.

## ఉత్సాహంగా గణేశుని లడ్డూ వేలం

**- రూ. 16,600 లకు లడ్డూను దక్కించుకున్న నాలం గణేష్**



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు మండల కేంద్రంలో వెంకటేశ్వర కాలనీ లో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం నాడు మండపం వద్ద లడ్డూ వేలాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా పురోహితులు వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం లడ్డూ వేలం పాటను ప్రారంభించారు. ఈ లడ్డూ వేలంలో పట్టణానికి చెందిన పలువురు ఉత్సాహంగా పాల్గొని గణనాథుని లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకునేందుకు పోటీపడ్డారు. పట్టణానికి చెందిన నాలం గణేష్ రూ. 16,600 కు గణనాథుని లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్నారు.

# ఆచార్య దేవో భవా”

**తేది:05-09-2025 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి చిత్రపటానికి పూలమాలవేసి, నివాళు లర్పించిన మాజీ మంత్రివర్యులు మరియు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా?? కాకాణి గోవర్ధన్ రెడ్డి గారు. స్క్రోలింగ్ పాయింట్స్: - ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5వ తేదీన మహనీయుడు సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి పుట్టినరోజును పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటున్నాం. - ఉపాధ్యాయునిగా జీవితాన్ని ప్రారంభించి అంచలంచలుగా ఎదిగి భారతదేశానికి రాష్ట్రపతి స్థానాన్ని అధిరోహించిన వ్యక్తి మహనీయుడు సర్వేపల్లి రాధాకృష్ణన్ గారు. - రాష్ట్రంలో విద్యను విద్యార్థుల గురించి ఆలోచన చేసిన వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు. - జగన్మోహన్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా నాడు నేడు పథకం ద్వారా స్కూల్లో స్కూళ్లలో మౌలిక సదుపాయాలు కల్పించారు. - ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్లవిద్యను ప్రవేశ పెట్టి విద్యార్థుల భవిష్యత్తుకు తోడ్పాటును అందించారు. - జగనన్న గోరుముద్ద ద్వారా విద్యార్థులకు ఉచితంగా పౌష్టికాహారాన్ని అందించారు. - జగన్మోహన్ రెడ్డి గారు వైద్య విద్యను అందించేందుకు 17 మెడికల్ కాలేజీలు తీసుకొని వస్తే, చంద్రబాబు 10 కాలేజీలను ప్రయివేట్ పరం చేసేందుకు నిర్ణయం తీసుకోవడం, పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేయడమే.. - రాబోవు రోజుల్లో పేదలకు వైద్యం కూడా అందని పరిస్థితి ఏర్పడుతుంది. - మిగతా రాష్ట్రాలు తమ రాష్ట్రాలలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల స్థాపనకు కృషి చేస్తుంటే, మన రాష్ట్రంలోని మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ వైపు అడుగులు వేయడం అన్యాయం. - విద్యవ్యవస్థ పట్ల అవగాహన లేని వ్యక్తి లోకేష్ నేడు రాష్ట్రానికి విద్యా శాఖ మంత్రిగా ఉండటం మన దౌర్భాగ్యం. - చంద్రబాబు ప్రయివేట్ కాలేజీల కమీషన్లకు కక్కుర్తిపడకుండా, పేద విద్యార్థుల ఆశలపై నీళ్లు చల్లకుండా రాష్ట్రంలోని మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయకుండా ఆపాలని డిమాండ్ చేస్తున్నాం. - ఉపాధ్యాయులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు.




## మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారిని మర్యాద పూర్వకంగా కలిసిన రాష్ట్ర కమ్మరి కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీమతి గుడి స్వర్ణ గారు



**రాయచోటి సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి** రాయచోటి నందు స్థానిక అజయ్ కళ్యాణ మండపం నందు నూతనంగా ఏర్పాటైన రాష్ట్ర కమ్మరి కార్పొరేషన్ లో రాయచోటి నియోజకవర్గం, కాటిమాయకుంట గ్రామం నుంచి నుంచి డైరెక్టర్ గా ఎన్నికైన గుడి స్వర్ణ గారు మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి తన ఎంపికకు సహకరించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు... ఈ సందర్భంగా మంత్రి గారు ఆమెకు శుభాకాంక్షలు తెలిపి శాలవతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొండా భాస్కర్ రెడ్డి మరియు పలువురు గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గణనాధుని సేవలో టిడిపి యువ నాయకులు

**మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గారు**



**రాయచోటి సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి** పట్టణం లోని వాసవి కళ్యాణ మండపం వీధిలో గల వినాయక మండపాన్ని సందర్శించి,ప్రత్యేక పూజలో పాల్గొన్న టీడీపీ యువ నాయకులు డాక్టర్ శ్రీ “మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి” గారు.అనంతరం టిడిపి నాయకురాలు సుజాత ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ,భక్తులకు స్వయంగా అన్నం వడ్డించిన లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గారుఈ కార్యక్రమం లో పలువురు టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

**సెప్టెంబర్05 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )**



జిల్లాలో ఈనెల ఏడో తారీఖున నిర్వహించనున్న ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలను ఎటువంటి అవకతవకలు లేకుండా విజయవంతంగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.విజయ కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని ఎస్ ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు సంబంధిత శాఖ అధికారులు, చీఫ్ సూపర్డెంట్లు, యాజమాన్యాల ప్రతినిధులు వారితో పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం నాడు రెండు పూటలా పరీక్ష నిర్వహించడం జరుగుతుందని ఈ పరీక్ష ద్వారా ఫారెస్ట్ డిపార్ట్మెంట్లో బీట్ ఆఫీసర్లు మరియు అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ పోస్టులకు పరీక్ష నిర్వహించడం జరుగుతున్నది అన్నారు.. మొత్తం 15 కాలేజీలలో 6600 మంది పోటీ పరీక్షలు హాజరవుతున్నట్టు ఆయన తెలిపారు. పరీక్ష సమయంలో నిరంతర విద్యుత్తు ఉండేలా చూడాలన్నారు. పోటీ పరీక్షలు హాజరయ్యే వారికి ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలన్నారు. ఫస్ట్ ఎయిడ్ కేంద్రాన్ని మరియు త్రాగునీటి వసతిని అందుబాటులో ఉంచాలన్నారు. చీఫ్ సూపర్ ఇంటెండెంట్ లు మరియు ఇన్విజిలేటర్లు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, చీఫ్ సూపర్ ఇంటెండెంట్లు, ఇన్విజిలేటర్లు, కాలేజీ యాజమాన్యాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సురవరంను ఆదర్శంగా తీసుకోవాలి ఆయన క్రమశిక్షణ కలిగిన నేత చరిత్ర పాఠ్యాంశంలోకి తీసుకురావాలి







**కర్నూలు నగరం ఆయనను చిరస్థాయిగా గుర్తుంచుకునేలా చర్యలు చేపట్టాలి**

**సీపీఐ జాతీయ కార్యదర్శి కె నారాయణలి**

**(ప్రజాజ్యోతి న్యూస్) కర్నూలు సెప్టెంబర్ 05** సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పార్లమెంట్ మాజీ సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డిని నేటితరం యువత ఆదర్శంగా తీసుకోవాలని, సురవరం చరిత్రను పాఠ్యాంశంలో చేర్చేలా చర్యలు తీసుకోవాలని సీపీఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణలి అన్నారు. శుక్రవారం సీపీఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా పరిషత్ సమావేశ భవనంలో కామ్రేడ్ సురవరం సుధాకర్రెడ్డి సంస్మరణ సభ సీపీఐ జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య అధ్యక్షతన నిర్వహించారులి . ముందుగా సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలలు వేసి, నివాళులు అర్పించి, రెండు నిముషాలు మౌనం పాటించారు. అనంతరం డాక్టర్ కె. నారాయణ మాట్లాడుతూ సురవరం సుధాకర్ రెడ్డితో కలసి ఉద్యమంలో పనిచేయడమే కాకుండా తన కుటుంబానికి బంధుత్వం సైతం ఉందన్నారు. ఆయన నిండుకుండలాంటి వాడని, కష్టం వచ్చినా, నష్టం వచ్చిన తొనకని వ్యక్తి అని చిరునవ్వుతో అందరిని పలకరిస్తూ వారి కష్టాలను, సమస్యలను తెలుకునే వాడని ఆయన కొనియాడారు. మంచి ఉపన్యాసకుడే కాకుండా పోరాట యోధుడన్నారు. రాజకీయాల్లో స్పష్టమైన వైఖరితో ఉండే వాడన్నారు. ఆయన జీవితం తెరచిన పుస్తకమని, ఆయన జీవిత చరిత్ర పాఠ్యాంశాల్లో చేర్చాలన్నారు. ఇలాంటి మహనీయుల చరిత్ర రాబోయో తరానికి తెలియచేయాల్సిన అవసరం ఉందన్నారు. నేడు దేశంలో 302 మందేంది ప్రజాప్రతినిధులపై అంటే దాదాపు 47 మందిపై క్రిమినల్ కేసులు ఉన్నాయన్నారు. కొన్ని ఉద్దేశపూర్వక మైన కేసులు ఉ న్నాయని, ప్రజాప్రతినిధులు ప్రజలకు ఆదర్శంగా ఉండాలి కాని, తీవ్రమైన నేత చరిత్ర ఉండటం దారుణమన్నారు. అమెరికా దేశంకు వ్యతిరేఖంగా చైనా, కొరియా, రష్యా దేశాలో ఏకం కావడం వలన ట్రంప్ కు వణుకు పుట్టిందన్నారు. కమ్యూనిస్టులు కలిస్తే ప్రపంచం గడగడలాడుతుందన్నారు. కేంద్ర హెరీం శాఖ మంత్రి దేశంలో 2026 మార్చి వాటికి నక్సలిజం లేకుండా చేస్తానంటున్నారని, నల్లమల, ఉత్తరాంధ్రలోని ఖనిజసంపదను కొల్లకొట్టడానికే ఇటువంటి చర్యలకు పాల్పడుతుందన్నారు. నక్సలిజం వలన ప్రపంచానికి నష్టం కలగవచ్చేమో కానీ వారిని అంతం చేస్తామనడం కుదరదన్నారు. దేశంలో బ్యాంకులకు డబ్బులు ఎగరకొట్టి ఇతర దేశాలకు పారిపోయిన వారు అంతా సుమారు 25 మంది గుజరాత్ రాష్ట్రంకు చెందిన వారే అన్నారు. వారంతా వేలకోట్ల రూపాయలు బ్యాంకుల వద్ద తీసుకుని ఎగ్గొట్టి ఇతర దేశాల్లో విభాసవంతమైన జీవితాలు గడుపుతున్నారని. విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు నన్లైమ్ సెటిల్మెంట్ అంటూ అప్పులు రద్దుచేయడం దుర్మార్గమన్నారు. ఇబాంటి విధానంలో మార్పు రావాలన్నారు. సుధాకర్ రెడ్డి బాల్యం నుండి క్రమశిక్షణ కలిగిన వ్యక్తి అని, కర్నూలులో విద్యార్థి ఉద్యమాలు ప్రారంభించి సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్నత పదవులు అలంకరించారన్నారు. ఆయనది ఆదర్శవంతమైన జీవితమన్నారు. పెట్టుబడిదారి విధానానికి వ్యతిరేఖంగా, బడుగు బలహీన వర్గాలకు, మహిళకు అండగా ఉంటూ పార్లమెంట్ సభ్యులుగా రెండుసార్లు విజయం సాధించినా నిరాడంబరజీవినం గడిపారన్నారు. వివరకు ఆయన మరణం తరువాత తన కళ్ళను మరో ఇరువురికి చూపు ప్రసాధించేలా డాక్టర్ ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రికి దానంగా ఇచ్చారని, ఆయన మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రి విద్యార్థులకు పరీక్షల నిమిత్తం అప్పగించడం జరిగిందని, సురవరం సుధాకర్రెడ్డి జీవితం అంగా ప్రజలకు అంకితం చేశారన్నారు. తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిరి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సుదాకర్రెడ్డి చరిత్రను మరచిపోకుండా చర్యలు తీసుకోవాలని, కర్నూలు నగరంలో సురవరం సుధాకర్రెడ్డి విద్యార్థి ఉద్యమాలు ప్రారంభించారు కనుక ఆయనను గుర్తుంచుకునేలా చర్యలు తీసుకోవాలని, అందుకు జిల్లాలోని ప్రజాప్రతినిధులు కూడా సహకరించాలని ఆయన కోరారు. పేదల పక్షాన నిలిచిన వామపక్ష యోధుడు సురవరం సీపీఎం నాయకులు ఎంఎ గపూర్లి ధనిక కుటుంబంలో పుట్టిన పేదల పక్షాన నిలిచిన వామపక్షయోధుడు సురవరం సుధాకరరెడ్డి అని సీపీఎం సీనియర్ నాయకులు ఎంఎ గపూర్లి కొనియాడారు. కర్నూలు నుండి విద్యార్థి ఉద్యమాలు ప్రారంభించిన సురవరం సుధాకరరెడ్డి జాతీయ స్థాయిలో పార్టీ ప్రధాన కార్యదర్శిగా పని చేశారని, అంతకు ముందు ప్రపంచ యువజన సమాఖ్యకు ఉపాధ్యక్షునిగా పనిచేశారన్నారు. నిత్యం పేద బడుగు బలహీన వర్గాలకు అండగా ఉండి పోరాటం చేశారన్నారు. ఆయన జీవితం ప్రజలకు సర్వస్వం అంకితం చేశారన్నారు. ఆయన మృదుబాషి అని, ఎంత సీనియన్ నేత అయినా గర్వం లేకుండా అందరితో సమానంగా గౌరవించేవారన్నారు. చిరునవ్వుతో అం దరిని పలకరించడం సురవరం సుధాకరరెడ్డి, సీతారాం ఏచూరీ సొంతమన్నారు. సురవరం గొప్ప నేత మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్లి సురవరం సుధాకర్ రెడ్డి గొప్ప నేత అని ఆయన ఎంతో మంది నేటి తరానికి ఆదర్శప్రాయుడని మాజీ రాజ్యసభసభ్యులు టీజీ వెంకటేష్ కొనియాడారు. పార్టీలు, సిద్ధాంత పరమైన విభేదాలు ఉన్నా, వ్యక్తిగత జీవితంలో ఎంతో ప్రేమగా ఉండే వారన్నారు. నిత్యం పేద, బడుగు బలహీన వర్గాలకు అండగా కార్మిక, కర్షక వర్గాలకు అనుకూలంగా తాను నమ్మిన సిద్ధాంతం కోసం చివరి వరకు కట్టుబడిన వ్యక్తి అన్నారు. కర్నూలు నగరం నుండి విద్యార్థి ఉద్యమాలు ప్రారంభించి చివరకు జాతీయస్థాయిలో పార్టీకి ప్రధానకార్యదర్శిగా పనిచేశారని, అటువంటి వ్యక్తికి కర్నూలు నగరంలో సురవరం పేరుచిరస్థాయిగా నిలిచిపోయోలా చేపట్టే ఎటువంటి కార్యక్రమముకైన తనవంత సహాయసహకారాలు అందిస్థానన్నారు. ఉద్యమాల యోధుడు సుధాకరరెడ్డి - సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పీ రామచంద్రయ్యలి : విద్యార్థి ఉద్యమాలతోపాటు, కర్నూలు జిల్లాలోని మలగవెళ్ళిలో భూపోరాటం చేసి సుమారు 1100 ఎకరాలకు పేదలకు పంపిణీ చేయడంలో కామ్రేడ్ సురవరం సుధాకర్రెడ్డిది కీలకపాత్ర ఉందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పీ రామచంద్రయ్య అన్నారు. కర్నూలు జిల్లాలో ముఖ్యంగా ఆనాడు పత్తికొండ, డోన్ తాలుకాలో ఉన్న పెత్తందారివిధానం, ప్యాక్షను వ్యతిరేఖంగా మరవరం అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారన్నారు. డోన్లో 1994 అప్పటి ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్రెడ్డిపై అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసి దౌర్జన్యాలకు అడ్డుకుని సుమారు 30వేలకు పైగా ఓట్లు సాధించారన్నారు. అనంతరం సురవరం సుధాకర్రెడ్డి మిత్రులు రామచంద్రారెడ్డి, ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి, వైసీపీ జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సురవరం గీతామాధురి,లి సీపీఐ సీనియర్ నాయకులు సూర్యనారాయణరెడ్డి సీపీఐ పీ భీమలింగప్ప, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు ఎస్ మునెప్పు, ఎస్ లెనిన్ బాబు, సీపీఐ నగర కార్యదర్శి పీ రామక్రిష్ణారెడ్డి, ఎనీయూసీఐ నాయకులు నాగన్న, సీపీఐఎంఎల్ నాయకులు సుంకన్న, బస్తిపాడు రామకృష్ణారెడ్డి, విద్యాసంస్థల అధినేత కేవీ సుబ్బారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, మహిళా సమాఖ్య నాయకురాళ్ళు, బార్ కౌన్సిల్ మెంబర్లు, సుధాకరరెడ్డి మిత్రులు, సీపీఐ ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు ప్రజానాట్యమండలి కళాకారులు పాటలు పాడి అలరించారు.

## నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న టిడిపి యువ నాయకులు

**మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గారు**



**రాయచోటి సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి** రాయచోటి టౌన్ లక్ష్మీపురం లో గుండ్రే కిషోర్ కుమార్ రెడ్డి నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొని, వారు ఇచ్చిన విందులో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన నియోజకవర్గం టీడీపీ నాయకులు డాక్టర్ శ్రీ “మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి” గారు ఈ కార్యక్రమం లో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు


## నాణ్యమైన సేవలు అందించి వినియోగ దారుల మన్ననలను పొందాలి

**రాయచోటి పట్టణంలో ఎండి మొబైల్స్ షాప్ ప్రారంభంలో శ్రీకాంత్ రెడ్డి**



**రాయచోటి సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి** నాణ్యమైన సేవలు అందించి వినియోగ దారుల మన్ననలను పొందాలని వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి ఆకాంక్షించారు.రాయచోటి పట్టణం లోని గాంధీ బజార్ లో కల్పన ఫ్యాన్సీ స్టోర్ ప్రక్కన శుక్రవారం నాడు ప్రొఫరైటర్ ఫర్హాన్ చే నూతనంగా ఏర్పాటు చేసిన ఎండి మొబైల్స్ షాప్ ప్రారంభంలో ముఖ్య అతిథిగా శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ నేటి డిజిటల్ యుగంలో మొబైల్ ఫోన్ల వినియోగం ఎంతో పెరిగిందని, ప్రజలకు నాణ్యమైన ఉత్పత్తులు మరియు సేవలు అందించడమే వ్యాపార విజయానికి కీలకమన్నారు. ఎండి మొబైల్స్' కూడా అదే దిశగా వినియోగదారుల విశ్వాసాన్ని పొందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, వైఎస్ఆర్ సిపి పట్టణ అధ్యక్షుడు నవాజ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తబ్రేజ్, టెలికాం కమిటీ సభ్యుడు అబుజర్ తదితరులు పాల్గొన్నారు

## అన్నదానం గొప్ప పుణ్య కార్యక్రమంరాష్ట్ర టీడీపీ కార్య నిర్వహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు



**రాయచోటి సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి** అన్నదానం గొప్ప పుణ్య కార్యక్రమం అని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకుడు, రాష్ట్ర టీడీపీ కార్యనిర్వహక కార్యదర్శి ,టిటిడి మాజీ పాలకవర్గ సభ్యులు శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు గారు అన్నారు.వినాయకుని వారోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం రాత్రి రాయచోటీ పట్టణం మాసాపేట నూనెవారివీధిలో కీ:శే: సుగవాసి నారాయణస్వామి కీ:శే: సుగవాసి సుబ్బరత్నమ్మ గార్ల కుమారులు సుగవాసి జానకిరామ్ గారు , సుగవాసి మురళీమోహన్ గారు ఆహ్వానం మేరకు వారు ఏర్పాటు చేసిన పూజ మరియు అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతు వినాయకుని విగ్రహం దగ్గర అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనియమం అన్నారు.ప్రతి ఒక్కరు భక్తి భావం అలవర్చుకొని సమజానికి ఉపయోగపడే మంచి పనులు చేయాలని సూచించారు.వినాయకుని ఉత్సవ కమిటీ సభ్యులు ప్రసాద్ బాబు గారికి ఘనస్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు

# జిల్లాలో మోడల్ ప్రైమరీ స్కూల్స్ ను విజయవంతం చేయవలసిన బాధ్యత టీచర్లదే.

**సెప్టెంబర్ 5 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి)** జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ గవర్నమెంట్ పాఠశాలల్లో 50 శాతం మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలలో 50 శాతం మంది విద్యార్థులు ఉన్నారు.. జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ప్రభుత్వ ప్రైవేటు యాజమాన్యాలు సమన్వయంతో పనిచేసి విద్యారంగ అభివృద్ధికి దోహదపడాలి.జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ గురువులంటే జీవితాన్ని నేర్పే జీవన మూర్తి... జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఆనం అరుణమ్మ. రానున్న ఐదు పది సంవత్సరాల కాలంలో విద్య వ్యవస్థలో వచ్చే మార్పులు దృష్టిలో ఉంచుకొని టీచర్లు తదనుగుణంగా శిక్షణ పొందాలని జిల్లా కలెక్టర్ ఓ .ఆనంద్ అన్నారు. ఆదివారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని తిక్కన ప్రాంగణంలో జిల్లా విద్యాశాఖ మరియు సమగ్ర శిక్ష సంయుక్త ఆధ్వర్యంలో గురుపూజోత్సవ వేడుకల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు బహుకరించి జ్యోతి ప్రజ్వలన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎంపీ ఎస్( మోడల్ ప్రైమరీ స్కూల్) వ్యవస్థను విజయవంతంగా నడిపించే బాధ్యత టీచర్లదే అన్నారు. జిల్లాలో ప్రైవేటు మరియు ప్రభుత్వ పాఠశాలల్లో 50 శాతం వంతున విద్యార్థులు విద్యని అభ్యసిస్తున్నారన్నారు. ప్రభుత్వ ప్రైవేటు స్కూలు యాజమాన్యాలు సమన్వయంతో పనిచేసి విద్యా వ్యవస్థలో మార్పులు తేవచ్చు అన్నారు. అందరూ మన పిల్లలే అని భావించాలన్నారు. నాణ్యతతో కూడిన విద్యను విద్యార్థులకు అందించాలన్నారు. టీచర్లు నాణ్యమైన విద్యను బోధించే విధంగా తమ వంతు నిరంతర కృషి చేయాలన్నారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ ముందుగా గురుపూజోత్సవం, ఓనం పండుగ, మరియు మిలాడిన-బి పండుగ సందర్భంగా శు భాకాంక్షలు తెలిపారు. గురుపూజోత్సవం నాడు ఈ



సందర్భంగా గురుతత్వాని స్మరించుకోవడం ధర్మమని కొనియాడారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పెంపొందుతున్న ఈ తరుణంలో ఉపాధ్యాయులు తదనుగుణంగా తర్ఫీదు పొందాలన్నారు. జీవితంలో మర్చిపోలేని వ్యక్తులు తల్లిదండ్రుల తర్వాత గురువులే అన్నారు. జీవితం గురించి నేర్పించే జీవనమూర్తులు గురువులని కొనియాడారు. నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి నుంచి రాష్ట్రపతి పదవిని అలంకరించిన వ్యక్తి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అని అదే విధంగా అబ్దుల్ కలాం కూడా ఉన్నారన్నారు. సర్ అనే గౌరవం టీచర్ కే దక్కుతుందని అభిప్రాయపడ్డారు. ఏసీ నగర్ ప్రభుత్వ స్కూల్ ని దత్తత తీసుకోవడం జరిగిందని తెలిపారు. ప్రతి స్కూల్లో కూడా ఒక వెయిటింగ్ హాలు ఉండాలని అభిప్రాయపడ్డారు. తొలుత జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ బాలాజీ రావు మాట్లాడుతూ జిల్లాలో 15 మంది స్కూల్ అసిస్టెంట్లు 25 మంది సెకండ్ గ్రేడ్ టీచర్లు మరియు ఇద్దరు స్కాట్ టీచర్లకు సంబంధించి ఉపాధ్యాయులకు అవార్డులు బహూకరించడం జరిగిందన్నారు. గురుపూజోత్సవ ఆవశ్యకతను వివరించారు! ఈ కార్యక్రమంలో ఆర్టీసీ రీజనల్ చైర్మన్ సురేందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి విజయకుమార్, సమగ్ర శిక్ష అభియాన్ సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమం అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులను సముచిత రీతిలో సత్కరించి మెమెంటోలు బహూకరించారు .

# మదనపల్లె, పులివెందుల ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయడం ప్రభుత్వం విరమించుకోవాలి

**కరువు పీడిత రాయలసీమకు, ఉత్తరాంధ్ర గిరిజన ప్రాంతాకు ద్రోహం చేయ తలపెట్ట వోద్దు!**

**ప్రభుత్వ ఉచిత వైద్యవిద్యను పేద విద్యార్థులకు దూరం చేయోద్దు!**

**ప్రభుత్వ రంగంలోనే మెడికల్ కాలేజీలను నిర్వహించి పేద ప్రజలకు ఉచిత సేవలు అందించాలి**

**ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం ప్రత్యేక హెూదా, ఆర్థిక భరోసా కల్పించి ఏపీ అభివృద్ధికి కృషి చేయాలి**

**రాయచోటి మండల లీగల్ సర్వీసెస్ కమిటీ మాజీ సభ్యులు యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి విజ్ఞప్తి**

**అన్నమయ్య జిల్లా సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుగారి ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర మంత్రి మండలి సమావేశంలో మదనపల్లె, పులివెందుల ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయడం కోసం నిర్ణయాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని రాయచోటి మండల లీగల్ సర్వీసెస్ కమిటీ మాజీ సభ్యులు యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి శుక్రవారం ఒక పత్రిక ప్రకటన ద్వారా ఎన్డీఏ కూటమి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. కరువు పీడిత రాయలసీమలో ని మదనపల్లె, పులివెందుల, ఆదోని, పెనుగొండ , మార్కాపురం, బాపట్ల, ఉత్తరాంధ్ర గిరిజన ప్రాంతాలైన పాడేరు, నర్సీపట్నం , పార్వతీపురం, పాలకొల్లు, అమలాపురం వెనుకబడిన , గిరిజన ,దళిత ,పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించకుండా ద్రోహం చేయ తలపెట్టోద్దని విజ్ఞప్తి చేశారు. ఆ నిర్ణయం వెనక్కి తీసుకోకుండా పోతే రాజ్యాంగ స్ఫూర్తి ప్రకారం పేద విద్యార్థులకు ఉచిత వైద్య విద్యను దూరం చేయొద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ రంగంలోనే మెడికల్ కాలేజీలను నిర్వహించి పేద ప్రజలకు ఉచిత సేవలు అందించాలని ఆయన కోరారు.ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం ప్రత్యేక హెూదా, ఆర్థిక భరోసా కల్పించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి అభివృద్ధికి కృషి చేయాలని ఆయన కోరారు.భారత




పార్లమెంట్లో ప్రతిపక్ష పార్టీ బాధ్యత వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి, అలాగే ఏపీ అసెంబ్లీలో ప్రతి పక్ష పార్టీగా ఉన్న వైసిపి పార్టీ తదితరపార్టీలు గళం విప్పాలని ఆయన విజ్ఞప్తి చేశారు.అలాగే కమ్యునిస్టు పార్టీలు ప్రజాసంఘాలు సమైక్యంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి ఆ తప్పుడు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవడానికి ఒత్తిడి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఉపాధ్యాయులే సమాజానికి దిక్సూచి :

**బాపట్ల సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** సామాజిక, ఆర్థిక, ప్రాంతీయ అసమానతలన్ని విద్యతోనే రూపుమాపవచ్చని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయుల కృషితోనే ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా విద్య అందుతున్నదన్నారు. 33 మంది ఉపాధ్యాయులను సన్మానించారు. ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసేది ఉపాధ్యాయులేనని అన్నారు. తన ఎంపీ ల్యాడ్స్ నిధులతో పది పాఠశాలల్లో కంప్యూటర్ ల్యాబ్‌లు, డిజిటల్ లైబ్రరీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయుల కృషివల్లే తనకు ఉన్నత స్థాయికి ఎదగటానికి అవకాశం కలిగిందని గుర్తుచేశారు.ఎమ్మెల్సీ పోతుల సునీత ఉపాధ్యాయులే నవ సమాజాన్ని తీర్చిదిద్దే నిర్మాణకులన్నారు. పాఠశాలను దేవాలయంలా భావించి విద్యార్థులను తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయుల సేవ అపూర్వమన్నారు. ఆంగ్ల విద్యతో విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు.ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ దేశానికి సంపదను కూర్చేది ఉపాధ్యాయులేనని అన్నారు. విద్యార్థులకు క్రమశిక్షణ, పట్టుదల, నిజాయితీ, సామాజిక స్పృహ కల్పించి మంచి పౌరులుగా తీర్చిదిద్దడం ఉపాధ్యాయుల బాధ్యతగా పేర్కొన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చారని చెప్పారు. చేనేత కార్పొరేషన్ చైర్మన్ డా. సజ్జ హేమలత గురువును మించిన దైవం ఎవరూ లేరన్నారు. మట్టి రూపంలో ఉన్న పిల్లలను వ్యక్తిత్వమున్న పౌరులుగా మలచేది ఉపాధ్యాయులేనని అభివర్ణించారు. రాధాకృష్ణన్, అబ్దుల్ కలాం వంటి మహనీయుల స్ఫూర్తిని విద్యార్థులకు నింపాలని ఉపాధ్యాయులను కోరారు. బుడా చైర్మన్ సలగాల రాజశేఖర్ బాబు ఉపాధ్యాయులు సమాజానికి దిక్సూచి అన్నారు. విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని గుర్తు చేశారు. అలాంటి వారిని గౌరవించుకోవడం సమాజానికి గొప్ప భాగ్యమని అభివర్ణించారు.

# ఉపాధ్యాయులే సమాజానికి దిక్సూచి





**బాపట్ల సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** సామాజిక, ఆర్థిక, ప్రాంతీయ అసమానతలన్ని విద్యతోనే రూపుమాపవచ్చని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయుల కృషితోనే ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా విద్య అందుతున్నదన్నారు. 33 మంది ఉపాధ్యాయులను సన్మానించారు. ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసేది ఉపాధ్యాయులేనని అన్నారు. తన ఎంపీ ల్యాడ్స్ నిధులతో పది పాఠశాలల్లో కంప్యూటర్ ల్యాబ్‌లు, డిజిటల్ లైబ్రరీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయుల కృషివల్లే తనకు ఉన్నత స్థాయికి ఎదగటానికి అవకాశం కలిగిందని గుర్తుచేశారు.ఎమ్మెల్సీ పోతుల సునీత ఉపాధ్యాయులే నవ సమాజాన్ని తీర్చిదిద్దే నిర్మాణకులన్నారు. పాఠశాలను దేవాలయంలా భావించి విద్యార్థులను తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయుల సేవ అపూర్వమన్నారు. ఆంగ్ల విద్యతో విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ దేశానికి సంపదను కూర్చేది ఉపాధ్యాయులేనని అన్నారు. విద్యార్థులకు క్రమశిక్షణ, పట్టుదల, నిజాయితీ, సామాజిక స్పృహ కల్పించి మంచి పౌరులుగా తీర్చిదిద్దడం ఉపాధ్యాయుల బాధ్యతగా పేర్కొన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చారని చెప్పారు. చేనేత కార్పొరేషన్ చైర్మన్ డా. సజ్జ హేమలత గురువును మించిన దైవం ఎవరూ లేరన్నారు. మట్టి రూపంలో ఉన్న పిల్లలను వ్యక్తిత్వమున్న పౌరులుగా మలచేది ఉపాధ్యాయులేనని అభివర్ణించారు. రాధాకృష్ణన్, అబ్దుల్ కలాం వంటి మహనీయుల స్ఫూర్తిని విద్యార్థులకు నింపాలని ఉపాధ్యాయులను కోరారు. బుడా చైర్మన్ సలగాల రాజశేఖర్ బాబు ఉపాధ్యాయులు సమాజానికి దిక్సూచి అన్నారు. విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని గుర్తు చేశారు. అలాంటి వారిని గౌరవించుకోవడం సమాజానికి గొప్ప భాగ్యమని అభివర్ణించారు.

## నందలూరు ఎస్ఐ మల్లికార్జున రెడ్డి గారిని సన్మనించిన జనసేన నాయకుడు కొట్టే శ్రీహరి



**నందలూరు సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి** నందలూరు మండల కేంద్రంలో జరిగిన వినాయక చవితి నిమర్జనలు,మన ఉపముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారి పుట్టినరోజు వేడుకలను శాంతి భద్రతల మధ్య విజయవంతంగా జరిగినవి.ఈ సందర్భంగా ఊరేగింపు ఉత్సవ కార్యక్రమాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమగ్ర బంధోబస్తూ చేపట్టి భద్రతను కాపాడిన నందలూరు ఎస్సై వడిశల మల్లికార్జున రెడ్డి గారిని జనసేన నాయకుడు కొట్టే శ్రీహరి దాసరి గడ్డ యువత సభ్యులు శాలువ కప్పి సత్కరించి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వంశీ,శివ ప్రసాద్,కొట్టే హరి,తరుణ్,డాల,అభి జనసైనికులు పాల్గొన్నారు.

## వెంకటగిరి శ్రీ పోలేరమ్మ జాతరకు సీఎం చంద్రబాబు ఆహ్వానించిన ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ



**సెప్టెంబర్ 5 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** వెంకటగిరి పట్టణంలో ఈనెల 10,11వ తేదీల్లో రాష్ట్ర పండుగ శ్రీ పోలేరమ్మ జాతర మహోత్సవానికి విచ్చేయవలసిందిగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఆహ్వాన పత్రిక అందజేశారు.గురువారం రాత్రి సీఎం చంద్రబాబు క్యాంపు కార్యాలయంలో వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, వెంకటగిరి శ్రీ పోలేరమ్మ ఆలయ కమిటీ మాజీ చైర్మన్ గొల్లగుంట మురళీకృష్ణ లు సీఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు రాష్ట్ర పండుగ వెంకటగిరి పోలేరమ్మ జాతరకు విచ్చేసి అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరుతూ చంద్రబాబుకు ఆహ్వాన పత్రం అందజేశారు.వారి వెంట వెంకటగిరి పోలేరమ్మ ఆలయం ఇ ఓ శ్రీనివాసులు రెడ్డి, వెంకటగిరి మార్కెటింగ్ కమిటీ చైర్మన్ విశ్వనాథం,చరణ్ తేజ్ ఫుడ్ కోల్డ్ ప్రాసస్సుడ్ ఆయిల్ అధినేత,టిడిపి యువనేత గొల్లగుంట చరణ్,గంగాధర్ తదితరులు ఉన్నారు.

## 'మిలాద్- ఉన్ -నబి' సందర్భంగా వెల్దుర్తి లో ముస్లిం సోదరుల ర్యాలీ




**(ప్రజా జ్యోతి న్యూస్) వెల్దుర్తి సెప్టెంబరు 05** అజ్ఞానాన్ని పారద్రోలి అశేష ప్రజానీకంలో విశ్వాసం నింపిన మహమ్మద్ ప్రవక్త జన్మదినానికి గుర్తుగా నిర్వహించుకునే మిలాద్ ఉన్ నబి సందర్భంగా కర్నూలు జిల్లా మండల కేంద్రమైన వెల్దుర్తి లో అల్లాహు అక్బర్, లాయి లాహ- ఇల్లల్లా అనే నినాదాలతో ముస్లిం సోదరులు ర్యాలీ నిర్వహించారు. స్థానిక జామీయ మసీదు నుండి వెల్దుర్తి పురవీధుల గుండా స్థానిక పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లీం పెద్దలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని మనస్ఫూర్తిగా నీతి, నిజాయితీ, ప్రేమ, త్యాగం లాంటి అంశాలకు ప్రాధాన్యతనిస్తూ జీవితం కొనసాగించిన మహమ్మద్ ప్రవక్త ప్రవచించిన సూత్రాలను పాటించేందుకు ప్రేరణ కల్పించేది 'మిలాద్ ఉన్ నబీ'. అని సాటి వారిని గౌరవిస్తూ, వారి ఆకలి తీర్చే పవిత్ర ఆశయాలు కొనసాగాలని కోరారు. సమాజంలో వున్న అనేక రుగ్మతల మీద అందరం పోరాడాలని, నిరుపేదలకు సహాయం అందించాలని, తల్లి దండ్రులను, పెద్దలను ప్రేమగా చుసుకుంటూ గౌరవించాలని కోరారు. సమాజానికి మంచి చేయడంలో ముస్లిం సోదరులు ముందు వరుసలో ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వందలాది ముస్లిం పెద్దలు యువకులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు మిలాద్-ఉన్-నబీ శుభాకాంక్షలు



**సెప్టెంబర్ 5 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** శత్రువులను సైతం క్షమించాలని, ప్రతి ఒక్కరూ ప్రేమ, కరుణ, సహనం కలిగి ఉండాలని మహ్మద్ ప్రవక్త బోధించిన బోధనలు సదా అనుసరణీయమని నెల్లూరు పార్లమెంటు మాజీ సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డిగారు వ్యాఖ్యానించి ముస్లిం సోదరులందరికీ మిలాద్-ఉన్-నబీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం మహ్మద్ ప్రవక్త జన్మదినమైన మిలాద్-ఉన్-నబీ సందర్భంగా మాజీ ఎంపీ ఆదాలను ముస్లిం సోదరులు నెల్లూరులోని ఆయన కార్యాలయంలో వారి సంప్రదాయ ప్రకారం శాలువా కప్పి ఘనంగా సత్కరించి ఆయనకు వారి కుటుంసభ్యులకు అలాహే ఆశీస్సులు ఉండాలని ముస్లిం సోదరలు ఆకాంక్షించి మిలాద్-ఉన్-నబీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వర్ణ వెంకయ్య, పాశం శ్రీనివాస్, కొండేటి నరసింహారావు, స్వర్ణ జీవన్ ప్రసాద్, షేక్ కరీం, షేక్ మొయినుద్దిన్, షేక్ అల్లాబక్షు, షేక్ షబ్బీర్, చెరుకూరి మధు, బెల్లంకొండ వెంకయ్య, నాని, ముత్తంగి రామయ్య పలువురు ముస్లిం సోదరీ సోదరీమణులు పాల్గొన్నారు.

## బండకాడపల్లి వినాయక విగ్రహన్ని సందర్శించి ప్రత్యేక పూజలు

**నిర్వహించి ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దపల్లి శేఖర్ గారు..**

**60 వేల రూపాయలకు వినాయకుడి లడ్డు ప్రసాదాన్ని వేలంపాట ద్వారా దక్కించుకున్న పెద్దపల్లి శేఖర్ గారు..**




**సంబేపల్లి సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా సంబేపల్లి మండలం బండకాడపల్లి గ్రామస్తుల ఆహ్వానం మేరకు వారు ఏర్పాటు చేసుకున్న వినాయక స్వామి విగ్రహన్ని సందర్శించిన ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దపల్లి శేఖర్ గారికి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలోని గ్రామస్తులతో కలిసి వినాయక స్వామి వారి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయకుడి లడ్డూ ప్రసాదం వేలంపాటలో పాల్గొని 60 వేల రూపాయలకు లడ్డు ప్రసాదాన్ని పెద్దపల్లి శేఖర్ గారు దక్కించుకోవడం జరిగింది. అనంతరం ఉత్సవ కమిటీ మరియు గ్రామస్తుల ఆధ్వర్యంలో వినాయకుడి లడ్డు ప్రసాదాన్ని ఊరేగింపుగా తీసుకురావడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముదేటి రామాంజులు, చంద్రయ్య, రవి మరియు గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# యూరియా కృత్రిమ కొరత రైతుల్ని మోసం చేస్తున్న ప్రభుత్వం


**బాపట్ల, సెప్టెంబర్ 05 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** యూరియా కొరత, అధిక ధరల అమ్మకాలపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని వైఎస్సార్సీపీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి మేరుగు నాగార్జున మండిపడ్డారు. కూటమి ప్రభుత్వ అసమర్థతను నిరసిస్తూ ఈ నెల 9న రైతులతో కలిసి జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. శుక్రవారం బాపట్లలోని వైఎస్సార్సీపీ క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మేరుగు నాగార్జున, సమన్వయకర్త కోన రఘుపతి మాట్లాడుతూ రూ.270 ధర ఉన్న యూరియాను రైతులకు సకాలంలో ఇవ్వకుండా మార్క్‌ఫెడ్, పీఎసీసీ ల ద్వారా దళారుల చేతికి వెళ్లేలా చేసి, రూ.470600 వరకు బ్లాక్‌లో అమ్మకాలు జరుగుతున్నా ప్రభుత్వం కళ్ళు మూసుకుందన్నారు. దీంతో రైతులు గంటల తరబడి క్యూ ల్లో నిలబడుతూ మోసపోతున్నారని వాపోయారు. వ్యవసాయం మీద పట్టు లేక, ఇన్‌పుట్ సబ్సిడీ సకాలంలో ఇవ్వలేకపోతున్నారు. పొగాకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తోంది. ఇది రైతుల ఆత్మహత్యలకు దారి తీసే పరిస్థితి అని అన్నారు.




రాత్రిపూట టీడీపీ బినామీల గోడౌన్లకు యూరియా బస్తాలు తరలించి కృత్రిమ కొరత సృష్టించి, రైతులను దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. రైతులకు అండగా ఉండి ఈ నెల 9న ఆర్డీఓకి విజ్ఞాపన పత్రం అందజేస్తామన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి చేజర్ల నారాయణరెడ్డి, పట్టణ అధ్యక్షుడు కాగిత సుధీర్ బాబు, మండల అధ్యక్షుడు ఏడుకొండలరెడ్డి, ఇనగలూరి మాల్యాద్రి, జోగి రాజా తదితరులు పాల్గొన్నారు.

# ప్యారంపల్లె గ్రామం పెడకంటి కొత్తపల్లె లో ప్రజలు వైఎస్ఆర్ సిపి కార్యకర్తలు,






నాయకులతో మమేకమైన శ్రీకాంత్ రెడ్డి, రమేష్ రెడ్డి

**అన్నమయ్య జిల్లా సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి** గాలివీడుమండలం ప్యారంపల్లె గ్రామం పెడకంటి కొత్తపల్లె లో శుక్రవారం ప్రజలు, వైఎస్ఆర్ సిపి కార్యకర్తలు, నాయకులతో వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, హిందూపురం పరిశీలకులు రమేష్ రెడ్డి కుమార్ రెడ్డిలు మమేకమయ్యారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించి ,సమిష్టి కృషితో పార్టీని బలోపేతం చేసుకుందామని వారు కోరారు. సర్పంచ్ కృష్ణారెడ్డి ని పరామర్శించిన శ్రీకాంత్ రెడ్డిరమేష్ కుమార్ రెడ్డి లు గాలివీడు మండలం చీమల చెరువుపల్లె సర్పంచ్ కాల్వపల్లె కృష్ణారెడ్డి ని పరామర్శించి ఆరోగ్య పరిస్థితులును అడిగి తెలుసుకున్న వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, హిందూపురం పరిశీలకులు రమేష్ కుమార్ రెడ్డి లు.గృహ ప్రవేశ వేడుకలలో శ్రీకాంత్ రెడ్డి, రమేష్ కుమార్ రెడ్డి లు గాలివీడు మండలం నూలివీడు లో జరిగిన ఎంపిటిసి అమానుల్లా గృహ ప్రవేశ వేడుకలలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, హిందూపురం పరిశీలకులు రమేష్ కుమార్ రెడ్డి లు

# శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం :

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అంద్రు గోపి.

**కృత్తివెన్ను సెప్టెంబర్ 5 ప్రజాజ్యోతి న్యూస్ :** శ్రీ నాగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గా చేకూరి వెంకట్రావు శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. కాగా ఈ ప్రమాణ స్వీకారం మహోత్సవం కార్యక్రమంలో తెలుగుదేశం,జనసేన,బిజెపి నాయకులు, చేకూరి వెంకట్రావు అభిమానులు బంధుమిత్రులు పాల్గొనడంతో అత్యంత అంగరంగ వైభవంగా జరిగింది.ఈ సందర్భంగా తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు ఆంద్రు గోపి మాట్లాడుతూ మాకు అత్యంత ఆప్తులు, నిస్వార్థ సేవ పరుడు, పార్టీ బలోపేతానికి అలుపెరగని కృషి చేసిన చేకూరి వెంకట్రావును శ్రీ నాగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గా నియమించినందుకు తమకు ఎంతో సంతోషంగా ఉందని,ఈ సందర్భంగా చైర్మన్ గా నియ మితులైన చేకూరి వెంకట్రావుకి శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు,అలాగే పెడన నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడుపుతూ, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికై నిరంతరం పాటుపడుతూ, నిస్వార్థంతో నిరంతరం ప్రజాసేవకే అంకితమై కష్టపడుతున్నా స్థానిక శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ కి చేకూరి వెంకట్రావును శ్రీ నాగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గా నియమించినందుకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియ జేస్తున్నామని అన్నారు.ప్రమాణ స్వీకార మహోత్సవంలో కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శాసనసభ్యులు కాకిత కృష్ణ ప్రసాద్ కి దుస్సాలుగా కప్పి పూలమాలలు అలంకరించి ఆంద్రు గోపి ఘనంగా సన్మానించి శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ పై తన అభిమానాన్ని చాటుకున్నారు.



# ఉపాధ్యాయులే దేశ భవిష్యత్తు శిల్పులు:

డా పాపిరెడ్డి మదన మోహన్ రెడ్డి

అర్చన విద్యాసంస్థల్లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**అన్నమయ్య జిల్లా సెప్టెంబర్ 05 ప్రజాజ్యోతి** ఉపాధ్యాయులే దేశ భవిష్యత్తు శిల్పులని అర్చన విద్యాసంస్థల అధినేత డా పాపిరెడ్డి మదన మోహన్ రెడ్డి అన్నారు. రాయచోటి మండలం, ఎగువ అబ్బవరంనందున్న అర్చన విద్యాసంస్థల ప్రాంగణంలో శుక్రవారంనాడు డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.విద్యార్థులు, ఉపాధ్యాయులు పెద్దఎత్తున పాల్గొన్న ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.ఈ కార్యక్రమానికి అర్చన విద్యాసంస్థల కరెస్పాండెంట్ డా. మదన మోహన్ రెడ్డి వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల జీవితాలను చేసే సృజనకారులన్నారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అమోఘమన్నారు. భారత దేశానికి ద్వితీయ రాష్ట్రపతిగా, విద్యావేత్తగా, తత్వవేత్తగా విశ్వవ్యాప్త గౌరవాన్ని డా సర్వేపల్లె రాధాకృష్ణన్ ఖ్యాతి పొందారన్నారు. 1888, సెప్టెంబర్ 5న తమిళనాడు లోని తిరుత్తని గ్రామంలో జన్మించారన్నారు.1946లో యునెస్కో ప్రతినిధిగా,1952 నుండి 1962 వరకు భారత ఉపరాష్ట్రపతిగా,1962 నుంచి 1967 వరకూ భారత రాష్ట్రపతిగా సేవలందించారన్నారు.



**ఉపాధ్యాయ దినోత్సవం"కి ఆవిర్భావకారుడు**

రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన 1962లో, తన శిష్యులు పుట్టినరోజు జరుపుదామని కోరినప్పుడు, నా పుట్టినరోజు కంటే, ఉపాధ్యాయుల సేవలను గుర్తించి అదే రోజున ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపండి" అని చెప్పారన్నారు. అప్పటినుంచి ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5ను ఉపాధ్యాయ దినోత్సవంగా దేశమంతటా జరుపుకుంటున్నారన్నారు. డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జీవితమంతా జ్ఞానం, సేవ, వినయము తో నిండి ఉంది. విద్యారంగం లో పనిచేస్తున్న ప్రతి ఉపాధ్యాయుడికి ఆయన ఒక జీవిత మార్గదర్శిసెప్టెంబర్ 5ను ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం ద్వారా, దేశం ఆయనకు ఉన్న అభిమానం, ఆరాధన ను చాటుతుందన్నారు. ఉపాధ్యాయులకు ఘన సన్మానం..ఈ సందర్భంగా విద్యాసంస్థకు సేవలందిస్తున్న అనేకమంది ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలను మదన మోహన్ రెడ్డి అందించారు. వారి సేవలను ప్రముఖంగా ప్రశంసించారు. ఉపాధ్యాయులు భావోద్వేగంగా స్పందిస్తూ, తమ శ్రద్ధ, నిబద్ధత మరింత పెంచుకుంటామని హామీ ఇచ్చారు. విద్యార్థుల నుండి హృద్య అభినందనలు. విద్యార్థులు తమ అభిమాన ఉపాధ్యాయులపై చిన్నచిన్న ప్రసంగాలు, కవితలు చెబుతూ, ఆధ్యాత్మిక గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో వేడుకను మరింత ఆకర్షణీయంగా మార్చారు అర్చన విద్యాసంస్థల ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు విద్య, విలువల పట్ల గౌరవాన్ని ప్రతిబింబించేలా అత్యంత స్ఫూర్తిదాయకంగా కొనసాగినాయి.

## శ్రీశ్రీ కళావేదిక జాతీయ కల్చరల్ వింగ్ సెక్రటరీగా డా.బాలచందర్ సాదే



**పెనుగొండ సెప్టెంబర్ 5 మనం న్యూస్ :** నిరంతర సాహిత్య సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రభంజనం సృష్టిస్తూ ప్రపంచంలోనే ప్రథమ స్థానంలో నిలిచిన అంతర్జాతీయ ప్రమాణాల సంస్థ ఐ యస్ ఓ గుర్తింపును మొట్టమొదటిగా పొందిన ప్రపంచ సాహిత్య సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ శ్రీ శ్రీ కళావేదిక జాతీయ కల్చరల్ వింగ్ కార్యదర్శిగా ప్రముఖ కవి రచయిత గాయకుడు విద్యావేత్త సామాజిక సేవకుడు పలు అంతర్జాతీయ అవార్డుల గ్రహీత డాక్టర్ బాలచందర్ సాదే ను నియమించినట్లు శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ సి ఇ ఓ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ నుంచి నియామక పత్రం అందినట్లు డాక్టర్ బాలచందర్ విలేఖరులకు తెలిపారు నాలుగు దశాబ్ధాలుగా పలు ప్రక్రియల్లో రచనలు చేస్తూ సాహితీవేత్తగా ప్రఖ్యాతినొందిన బాలచందర్ ను శ్రీ శ్రీ కళావేదిక జాతీయ కల్చరల్ వింగ్ సెక్రటరి పదవి వరించడం పట్ల యస్ వి కె పి కళాశాలల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ కె రామచంద్రరాజు ఐటీ ఇన్స్పెక్టర్ చెల్లుబోయిన భరత్ సాఫ్ట్వేర్ ఇంజనీర్ యస్ అవిన్ చంద్ విశ్రాంత అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ మత్తే జయజీవితరాజు హర్షం వ్యక్తం చేస్తూ డాక్టర్ బాలచందర్ కు అభినందనలు తెలియజేశారు.

## పులివెందులలోని పలు సమస్యలపై కమిషనర్ కు వినతి

పులివెందుల కు నిధులు వెంటనే కేటాయించాలి

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి



**పులివెందుల సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి** పులివెందుల మున్సిపాలిటీలో పలు సమస్యలు తీష్ట వేశాయని, కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గ ఇంచార్జ ధ్రువ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ను ఆయన కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల మున్సిపాలిటీలో పలు సమస్యలు కృష్ణవేషాయని ఒకపక్క డ్రైనేజీ, వీధిలైట్ల కొరత ఎక్కువగా ఉందన్నారు. వీధులలో కుక్కలు ,ఆవుల బెడద ఎక్కువగా ఉందని ఆవులను గోశాలకు పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. పట్టణములో నీటి సమస్య ఎక్కువగా ఉందని కొన్ని వార్డులలో రెండు మూడు రోజులకు ఒకసారి వస్తున్నాయని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఇందుకు కమిషనర్ స్పందిస్తూ మున్సిపాలిటీకి సంబంధించి 26 కోట్ల రూపాయలకు పులివెందుల టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి బీటెక్ రవి ఆధ్వర్యంలో కలెక్టర్కు పంపించడం జరిగిందన్నారు. నిధులు వచ్చిన వెంటనే పనులన్నీ పూర్తవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పులివెందుల మండల ఉపాధ్యక్షులు భోనాలా ఖాదర్ ,నాగరాజు, వినయ్, ఆదిల్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు మంత్రి నిమ్మల కుమార్తె వివాహ ఆహ్వానం

ఈ నెల 24న పాలకొల్లులో ఘనంగా జరిగే శ్రీజ వివాహం వేడుక

మంత్రి రామానాయుడు, సూర్య కుమారి దంపతులు ప్రత్యేక ఆహ్వానం



**ప్రజాజ్యోతి (స్టాఫ్ రిపోర్టర్) న్యూస్ , పోడూరు సెప్టెంబర్ – 5 :** పాలకొల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే, రాష్ట్ర జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కుమార్తె శ్రీజ వివాహం పాలకొల్లు నియోజవర్గ ప్రజలు ఎప్పుడెప్పుడా అంటూ ఎదురు చూస్తున్న తరుణం రానే వచ్చింది. ఆగస్టు 17వ తేదీన పవన్, శ్రీజ నిశ్చితార్థ వేడుక అంగరంగ వైభవంగా జరిగిన విషయం విధితమే. యిర్రింకి వెంకట సూర్యనారాయణ, కరుణమణి దంపతుల కుమారుడు పవన్ కు, మంత్రి నిమ్మల రామానాయుడు సూర్యకుమారి దంపతుల కుమార్తె శ్రీజకును ఈనెల 24వ తేదీన పాలకొల్లులో అత్యంత ఘనంగా వివాహం నిర్వహించనున్నారు. ఈ శుభ కార్యమునకు తప్పనిసరిగా హాజరుకావాలని మంత్రి రామానాయుడు దంపతులు మంగళగిరిలో ఉప ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కు శుక్రవారం ఆహ్వాన పత్రికను అందజేశారు.కుటుంబ సమేతంగా ఆహ్వాన పత్రిక అందించి తప్పనిసరిగా రావాలని కోరారు.

## రక్తదానం యొక్క ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి

సినీ తార – అనసూయ భరద్వాజ్



**రాయచోటి సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి** మదనపల్లెలో ప్రముఖ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన సినీ తార అనసూయ భరద్వాజ్ ను హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ కలిశారు. తమ సంస్థ సేవా కార్యక్రమాల గురించి వివరించారు. ఆమె కూడా యువత సేవా కార్యక్రమంలో ముందు ఉండటం చాలా హర్షించదగ్గ విషయమని,రక్త దానానికి ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో హెల్పింగ్ మైండ్స్ సభ్యులు కోనేటి సాంబ, ఫయాజ్,నవీన్ పాల్గొన్నారు.

## టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గారిని మరియు మౌర్యా రెడ్డి గారిని మర్యాద పూర్వకంగా కలిసిన ‘

‘స్టేట్ కమ్మరి కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీమతి గుడి స్వర్ణ గారు”



**రాయచోటి సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి** పట్టణంలోని మంత్రి గారి క్యాంప్ కార్యాలయం నందు నూతనంగా ఏర్పాటైన రాష్ట్ర కమ్మరి కార్పొరేషన్ లో రాయచోటి నియోజకవర్గం , కాటిమాయకుంట గ్రామం నుంచి డైరెక్టర్ గా ఎన్నికైన గుడి స్వర్ణ గారు మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి సోదరుడైన డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గారిని మరియు వారి మేనల్లుడు నితిన్ మౌర్యా రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి తన ఎంపికకు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారుఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# రైల్వేకోడూరుబొప్పాయి రైతుల సమ్మె



**రైల్వే కోడూరు సెప్టెంబర్ 05 ప్రజాజ్యోతి** అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో 15,000 ఎకరాల బొప్పాయి తోటలు ఉత్పత్తి చేసాయి. గత ఒకటిన్నర నెలలుగా గిట్టుబాటు ధర లేకుండా, దళారులు సిండికేట్ ఏర్పరచి ధరను 16 రూపాయల నుండి 7 రూపాయల వరకు తగ్గించటంతో రైతులు ఆందోళనకు దిగారు.జిల్లా కలెక్టర్ మధ్యస్తత్వం తీసుకొని, ఆగస్టు 15 వరకు 9 రూపాయలు, 6వ తేదీ నుంచి 10 రూపాయలు అమలు చేయాలని ఆదేశించారు. అయితే తిరిగి 7 రూపాయలకు తగ్గించటంతో రైతులు మళ్లీ రోడ్లపైకి వచ్చారు. సబ్ కలెక్టర్ హెచ్చరించిన తరువాత రైతులు కొద్ది రోజుల పాటు 9 రూపాయల వద్ద సంతృప్తి చెందగా, ఆగస్టు 26న ధరను 5 రూపాయలకు తగ్గించడం రైతులను మరింత ఆగ్రహపరిచింది.రైతులు కనీసం 15 రూపాయల గిట్టుబాటు ధర మరియు తమ పెట్టుబడికి న్యాయం కావాలని డిమాండ్ చేస్తున్నారు. సెప్టెంబర్ 2న రాజంపేట సబ్ కలెక్టర్ ప్రయత్నించినప్పటికీ పరిష్కారం రాలేదు. అందువల్ల కోడూరులో రైతులు సమ్మె చేపట్టారు.

# అత్యంత వైభవంగా గణేష్ శోభాయాత్ర



**హైదరాబాద్ :** తెలుగు రాష్ట్రాలు ఆసక్తిగా ఎదురు చూస్తున్న హైదరాబాద్ గణేష్ నిమజ్జనానికి సర్వసిద్ధమైయ్యింది. అత్యంత వైభవంగా ఈ ఏడాది గణేష్ శోభాయాత్ర, నిమజ్జనం నిర్వహించేందుకు ఇప్పటికే ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాల్లో భారీ ఏర్పాట్లు చేశారు. నగర వ్యాప్తంగా సుదూర ప్రాంతాల నుండి ట్యాంక్ బండ్ వైపు భారీ గణేష్ విగ్రహాలు ర్యాలీగా రానున్న నేపథ్యంలో నగర వ్యాప్తంగా 6వ తేది ఉదయం 6గంటల నుండి 7వ తేది ఉదయం 10 గంటల వరకూ ట్రాఫిక్ ఆంక్షలు అమల్లోకి రానున్నాయి. భారీ గణనాధుల శోభాయాత్రకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, పక్కా ప్రాక్కా ప్లాన్ తో ప్రధాన రహదారుల మీదుగా రూట్ మ్యాప్ సిద్దం చేశారు. బాలాపూర్ నుండి శోభాయాత్రగా బయలుదేరే బాలాపూర్ గణపతి విగ్రహం చార్మినా?ర్ , అబిడ్స్ ,లిబర్టీ , ట్యాంక్ బండ్ మీదుగా నక్సెల్స్ రోడ్ కు చేరుకుంటుంది. నక్సెల్స్ రోడ్ వద్ద హుస్సెన్ సాగర్ లో నిమజ్జన కార్యక్రమం పూర్తి చేస్తారు. సికింద్రాబాద్ నుండి హుస్సెస్ సాగర్ వైపు తరలి వచ్చే గణేష్ విగ్రహాలు ప్యాట్నీ , ప్యారడైజ్ , రాణిగంజ్, కర్బలా మైదాన్ మీదుగా ట్యాంక్ బండ్ వద్దకు చేరుకుంటాయి. ఎల్బీనగర్ మీదుగా వచ్చే గణపతి విగ్రహాలు దిల్ షుక్ నగర్ , అంబర్ పేట్, నారాయణ గూడ, ఉప్పల్ మీదుగా వచ్చి లిబర్టీ వద్ద శోభాయాత్రలో కలసి అక్కడి నుండి నేరుగా హుస్సెన్ సాగర్ వద్దకు చేరుకుంటాయి. టోలీ చౌకీ , మెహదీపట్నం మీదుగా వచ్చే విగ్రహాలు ఖైరతాబాద్ మీదుగా నెక్లెస్ రోడ్డులో నిమజ్జనం పాయింట్ వద్దకు చేరుకుంటాయి. ఆసీఫ్ నగర్ నుండి వచ్చే విగ్రహాలు ఎంజే మార్కెట్ వద్ద శోభాయాత్రలో కలుస్తాయి.

హైదరాబాద్ గణేష్ నిమజ్జనం రూట్ మ్యాప్.. ట్రాఫిక్ మళ్లింపు, ఆర్టీసి బస్సులకు సైతం ఆంక్షలు

6వ తేది (శనివారం ) ఉదయం నుండి మరుసటి రోజు ఉదయం 10గంటల వరకూ ఇతర వాహనాలను నగరంలో ప్రధాన రహదారులపైకి అనుమతించరు.

సౌత్ జోన్ ఈస్ట్ పరిధిలో ట్రాఫిక్ డైవర్షన్ పాయింట్లు.. కేశవగిరి, చంద్రాయాణగుట్ట, మూసారాంబాగ్, చంచల్ గూడ సౌత్ జోన్ డైవర్షన్ పాయింట్లు.. ఆలియా బాద్, మదీనా, నయాపూర్ , ఎంజే మార్కెట్, దరుశ్శిఫా ఈస్ట్ జోన్ డైవర్షన్ పాయింట్లు.. శివాజీ బ్రిడ్జి, పుత్లీబౌలీ, హిమాయత్ నగర్, వైఎంసిఏ సెంట్రల్ జోన్ డైవర్షన్ పాయింట్లు.. లిబర్టీ, అబిడ్స్ , ఖైరతాబాద్ , ట్యాంక్ బండ్ , బుద్ధభవన్

నార్త్ జోన్ డైవర్షన్ పాయింట్లు.. పాట్నీ, పారడైజ్, రాణిగంజ్ హుస్సేస్ సాగర్ వద్ద విగ్రహాల నిమజ్జనం కోసం భారీగా వాహనాలు ట్యాంక్ బండ్ వద్దకు రానున్న నేపథ్యంలో ప్రత్యేక పార్కింగ్ ప్రదేశా?లను కేటాయించారు. ఎన్టీఆర్ స్టేడియం, కట్టమైసమ్మ గుడి, పబ్లిక్ గార్డెన్స్, బుద్ధభవన్ వెనుక, ఆదర్శ నగర్ , బిఆర్ కే భవన్, ఖైరతాబాద్ ఎంఎంటీఎస్ స్టేషన్ ల వద్ద నిమజ్జనాకి? వచ్చే వాహనాల పార్కింక్ చేసుకోవచ్చు.నిమజ్జనం పూర్తి చేసుకున్న తరువాత భారీ వాహనాలు, లారీలు నగరంలోకి రాకుండా ,అవుటర్ రింగ్ రోడ్డు మీదుగా వెళ్లేలా దారిమళ్లించనున్నారు. 6వ తేది ఉదయం 8గంటల నుండి 11వతేది ఉదయం 11గంటల వరకూ లారీలకు నగరంలోకి అనుమతి లేదు. నిమజ్జన నేపథ్యంలో ఆర్టీసి బస్సులకు సైతం ఆంక్షలు తప్పలేదు. రద్దీ ఎక్కువగా ఉన్న సమాయాల్లో ఆర్టీసి బస్సులను మెహదీపట్నం, కూకట్ పల్లి, సికింద్రాబాద్, ఉప్పల్, దిల్ షుక్ నగర్ , నారాయణగూడ వరకే పరిమితం చేశారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి వచ్చే ఆర్టీసీ బస్సులను చాధర్ ఘట్ వైపు దారిమళ్లించనున్నారు. ఈ జంక్షన్ల వైపు నో ఎంట్రీ.. ఎంజే మార్కెట్, ఖైరతాబాద్, అబిడ్స్, లిబర్టీ, రాణిగంజ్ , తెలుగుతల్లి చౌరస్తా, ట్యాంక్ బండ్, నక్లెస్ రోడ్, పీపుల్స్ ప్లాజా..

విమానాశ్రయం వెళ్లేవారు పివిఎన్ ఆర్ ఎక్స్ ప్రెస్ ఫ్లైఓవర్ లేదా అవుట్ రింగ్ రోడ్ మాత్రమే ఉపయోగించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ వెళ్లేవారు బేగంపేట్ , ప్యారడైజ్ రూట్ వాడుకోవాలి. ఇదిలా ఉంటే నిమజ్జనం కోసం ప్రత్యేకంగా 10 బేబి పాండ్లు, పోర్టబుల్ వాటర్ ట్యాంక్ లు 8, ఎక్స్ వేషన్ పాండ్లు 8 ఏర్పాటు చేశారు. నిమజ్జనం సమయంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే స్పందించేందుకు ప్రత్యేక హెల్ప్ లైన్ నెంబర్ ను ఏర్పాటు చేశారు. హెల్ప్ లైన్ నెంబర్లు : 040- 27852482 , 8712660600 , 9010203626

## బి.కొత్తకోటలో కుక్కల సైర్వ విహారం




**అన్నమయ్య జిల్లా సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి** ఇవాళ ఒక్కరోజే 22 మందిని పైగా గాయపరిచిన వీధి కుక్కలు గాయపడ్డ వారంతా బి.కొత్తకోట ప్రభుత్వాసుపత్రికి క్యూ కడుతున్న బాధితులు గత నెల కాలం నుండి 240 మంది కుక్కకాటు బాధితులు వచ్చారని తెలిపిన ప్రభుత్వాసుపత్రి వైద్యులుపలుమార్లు మున్సిపల్ అధికారులకు కుక్కల బెడద అధికంగా ఉందని తెలియజేస్తున్న తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్న వైనం బాధితుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తెలుపుతున్న పట్టణ ప్రజలు గాయపరిచిన కుక్కల కోసం కట్టెలతో వేట మొదలెట్టిన పట్టణ ప్రజలు బి.కొత్తకోట నగర పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఇవన్నీ జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్న పట్టణ ప్రజలు

## బాపట్లలో సీయం సహాయనిధి చెక్కుల పంపిణీ




**బాపట్ల సెప్టెంబర్ 05 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నుండి రూ.16,84,405 విలువ గల చెక్కులను బాపట్ల నియోజకవర్గానికి చెందిన 26 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు శుక్రవారం పంపిణీ చేశారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం. వైద్య ఖర్చులు భరించలేని నిరుపేద కుటుంబాలకు సీయం సహాయ నిధి ద్వారా అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ దృక్పథానికి ఇది నిదర్శనం" అని అన్నారు.అర్హులైన కుటుంబాలు సీయం సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకోవాలని, మరింత మందికి ఈ సహాయం అందేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు.

## సూర్యలంకలో బీచ్ పండుగకు భారీ ఏర్పాట్లు



**బాపట్ల సెప్టెంబర్ 05 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** బీచ్ ఫెస్టివల్‌ను అంగరంగ వైభవంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులను ఆదేశించారు. ఈ నెల 26, 27, 28 తేదీల్లో సూర్యలంక రామాపురంలో జరిగే ఈ ఉత్సవాలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరుకానున్నారు.దక్షిణ భారత స్థాయి క్రీడా పోటీలు, వాలీబాల్, కోకో, బాక్సింగ్, ఫెన్సింగ్ వంటి ఆటలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, సినీ ప్రముఖుల ప్రదర్శనలు, జబర్దస్త్ బృందం వినోదం, మ్యూజికల్ నైట్, బోట్ల ప్రదర్శన, గుర్రాలు, ఒంటెల ప్రదర్శన ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు.ప్రజల సౌకర్యార్థం 100 ఫుడ్ స్టాల్స్, 350 మొబైల్ టాయిలెట్లు, తాగునీటి సదుపాయాలు కల్పిస్తామని ఆయన చెప్పారు. వేలాదిమంది పాల్గొనేలా అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని వివరించారు.

## వినాయకుని వద్దా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం

**మండిపల్లి నిశ్చల్ నాగిరెడ్డి**



**చిన్నమండెం సెప్టెంబర్ 05 ప్రజా జ్యోతి** వినాయకుని వద్దా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కుమారుడు నిశ్చల్ నాగిరెడ్డి గారు శుక్రవారం రోజు రాత్రి నియోజకవర్గంలోని వినాయక విగ్రహాల వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పిలుపుమేరకు ముఖ్యఅతిథిగా పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి కుమారుడు నిశ్చల్ నాగిరెడ్డి గారు అనంతరం కమిటీ సభ్యులు శాలువ పూలదండలతో ఘన స్వాగతం పలికారు అనంతరం నిశ్చల్ నాగిరెడ్డి గారువిగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు పలువురు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా గణనాథుని నిమజ్జనోత్సవం

**- మేళతాళాలు ,డప్పు వాయిద్యాలతో ఘనంగా ఊరేగింపు**

**- ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు ,యువతీ, యువకులు**



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు మండల కేంద్రంలో నాయుడు వీధిలో కొలువుదీరిన వినాయకుని నిమజ్జనోత్సవం కన్నుల పండువగా జరిగింది. ముందుగా పురోహితులు కూన పులి రామకృష్ణ వేద మంత్రోర్చనలతో గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన వాహనం పైకి వినాయకుని ప్రతిమను ఉంచి ఊరేగింపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. మేళా తాళాలు ,డప్పు వాయిద్యాలతో పురవీధులలో ఘనంగా ఊరేగించారు. మహిళలు ,యువతీ ,యువయులు ఉత్సాహంగా డీజే పాటలకు కేరింతలు కొడుతూ నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం గణనాథుడిని గంగమ్మ ఒడికి చేర్చారు.

## జంగంపల్లిలో ఇసుక ట్రాక్టర్ బోల్తా డ్రైవర్‌కు గాయాలు



**వైయస్సార్ కడప జిల్లా సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి** వల్లూరు మండల పరిధిలోని జంగంపల్లి గ్రామ సమీపాన ఒక ఇసుకలోడు ట్రాక్టర్ బోల్తాపడిన సంఘటన కలకలం రేపింది, స్థానికుల తెలిపిన సమాచారం ప్రకారం, పైడికాలువ క్రాస్ వద్ద ఈ ప్రమాదం చోటుచేసుకుంది. కడపకు ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్, అదుపుతప్పి రోడ్డుపై బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ డ్రైవర్‌కు తీవ్ర గాయాలు అయ్యాయి. అక్కడి వారే వెంటనే స్పందించి 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. గాయపడిన డ్రైవర్‌ను చికిత్స నిమిత్తం కడప రిమ్స్ ఆసుపత్రికి తరలించారు.ప్రమాదానికి గల కారణాలపై ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది..

## సమాజ భవిష్యత్తు తీర్చిదిద్దే గురువులకు

**అన్నమయ్య జిల్లాకార్యదర్శి పెద్దివీట్టి నరసింహులు**




**రాయచోటి సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి** ఉపాధ్యాయ దినోత్సవం శుభాకాంక్షలు సందర్భంగా అన్నమయ్య జిల్లా కార్యదర్శి పెద్దివీట్టి నరసింహులు జిల్లాలోని ఉపాధ్యాయులం దరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూజాతీయ నాయకుడు, భారతదేశ మాజీ రాష్ట్రపతి,మహానుభావుడు, విశిష్ట విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా జరుపుకునే ఉపాధ్యాయ దినోత్సవం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం. విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నారు. సమాజాన్ని సన్మార్గంలో నడిపించే గురువుల సేవలు ఎల్లప్పుడూ మర్చిపోలేనివి. విద్యతోనే సమాజం అభివృద్ధి చెందుతుంది. అందుకే ఉపాధ్యాయులకు సమాజంలో ఉన్నత స్థానం ఉంది" అని పేర్కొన్నారు. జిల్లాలోని ఉపాధ్యాయుల సేవలను ఆయన ప్రశంసిస్తూ, వారి కృషి సమాజ ప్రగతికి పునాది అని అభినందించారు. గురువు లేక విద్య గుర్తుగా దొరకదు సుప్రతి లేక భూమి నీతి కాదు గురువిద్య లేక గొప్ప పండితుడవునే

## వికారాబాద్‌లో మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బిజెపి శ్రేణులు

**వికారాబాద్ :** వికారాబాద్ జిల్లా కేంద్రంలో శుక్రవారం రోజున బీజేపీ నాయకులు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మోడీ ప్రభుత్వం జీఎస్టీ తగ్గించడంపై హర్షిస్తూ, మండల అధ్యక్షులు శివరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సదానంద్ రెడ్డి మాట్లాడుతూ న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరిగిన జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో పాల ఉత్పత్తుల నుండి ఆటోమొబైల్స్ వరకు జీఎస్టీ రేట్లపై కీలక నిర్ణయం తీసుకున్నారని పేద , మధ్యతరగతి వారికి చాలా ఉపయోగ పడింది అని తెలిపారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు బస్వలింగం, మాజీ సర్పంచులు విజయ్ రాజ్ , బుచ్చిరెడ్డి , నాయకులు గోపాల్ , రఘుపతి, శ్రీశైలం, కె. సంతోష్ కుమార్ మరియు నాయకులు పాల్గొన్నారు

## హైదరాబాద్ పయనమయిన వియేవో అభ్యర్థులు

**వికారాబాద్ :** గ్రామా పాలన అధికారులకు నియామక పత్రాలు రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందుకోనున్నారని, వికారాబాద్ జిల్లా నుండి మూడు బస్సులను జెండా ఊపి జిల్లా అధనపు కలెక్టర్ లింగ్యా నాయక్ ప్రారంభించారు. శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ హిటేక్స్ , మాదాపూర్ నందు గ్రామా పాలన అధికారుల పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేస్తున్న నేపథ్యంలో వికారాబాద్ జిల్లా నుండి మూడు బస్సులలో మొత్తం 139 మంది అభ్యర్థులు మరియు నోడల్ ఆఫీసర్ లు పోలీస్ సిబ్బంది తో కలిసి బయలు దేరారని అయన తెలిపారు. ఈ కార్యక్రమములో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, డి ఆర్ ఓ మంగీ లాల్, ఏ ఓ పర్వీన బేగం, కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## దళితుల సమాధులు తవ్వి అస్థికలు మాయం చేసిన రియల్టర్

**రంగారెడ్డి :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల పరిధిలోని డబిల్ గూడ గ్రామంలో రియల్ ఎస్టేట్ వ్యాపారి మాయాజాలం సమాధుల, అస్తికలు మాయమైన సంఘటన వెలుగులోకి వచ్చింది. డబిల్ గూడ గ్రామంలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు మరికొంత మంది వ్యక్తులతో కలిసి, రాత్రికి రాత్రే, జన్యుపాగ బాలమణి కి చెందిన సమాధులను ధ్వంసం చేసి అస్థికలను మాయం చేయడంపై ఆమె బోరున విలపించింది. 2006 సంవత్సరంలో 3 ఎకరాల 5 గుంటల భూమిని అమ్మగా, సమాధుల కోసం ఒక గుంట భూమిని వదులుకున్నారు. ఆ ఒక్క గుంట భూమినిరియల్ ఎస్టేట్ వారికి,ఇవ్వలేదనే అక్కసుతోనే ఈ దుర్మార్గానికి పాల్పడ్డాడని ఆమె కన్నీటి పర్యంతమయింది. అత్త మామ, భర్తకు సంబంధించిన సమాధులను ధ్వంసం చేసి అస్థికలను మాయం చేసిన వారిపై చట్టపరంగా తగు చర్యలు తీసుకోవాలని ఆమె మహేశ్వరం పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. దళితులమనే రియల్ ఎస్టేట్ యాజమాన్యం ఈ చర్యలకు

# ఓటీటీలో హారర్, కామెడీ సినిమా.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే?


టాలీవుడ్ ప్రముఖ కమెడియన్ ప్రవీణ్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన సినిమా 'బకాసుర రెస్టారెంట్'.. ఆగష్టు 8న థియేటర్‌లోకి వచ్చిన ఈ చిత్రం ఇప్పుడు ఓటీటీలోకి రానుంది. ఈమేరకు అధికారికంగా ప్రకటన కూడా వచ్చేసింది. ఎస్‌జే శివ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో వైవా హర్ష టైటిల్ రోల్‌లో నటించాడు. కృష్ణభగవాన్ ,షైనింగ్ ఫణి, కేజీఎఫ్ గరుడరామ్ ముఖ్యపాత్రల్లో నటించారు. 'బకాసుర రెస్టారెంట్' హారర్, థ్రిల్లర్, మైథాలజీ కాన్సెప్ట్‌తో స్టోరీ ఉంటుంది. అయితే, ప్రేక్షకులకు పెద్దగా కనెక్ట్ కాలేదు. కానీ, ఓటీటీ ప్రేక్షకులకు నచ్చే ఛాన్స్ ఉంది. సెప్టెంబర్ 12న 'సన్‌నెక్స్ట్' (%ాబఅ చీశు%)లో ఈ చిత్రం స్ట్రీమింగ్ కానున్నట్లు ప్రకటన వచ్చేసింది. మన స్నేహితుడు అనివార్య కారణాల వల్ల మనకు దూరమైతే ఎంతటి బాధ ఉంటుందో ఈ సినిమాలో చూపించారు. ఆపై కామెడీ ఎటూ ఉండటంతో ఓటీటీ ప్రేక్షకులకు మంచి కాలక్షేపాన్ని ఇచ్చే సినిమా అని చెప్పవచ్చు. పరమేశ్వర్(ప్రవీణ్) ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్. నలుగురు స్నేహితులతో కలిసి ఓ రూమ్‌లో ఉంటూ ఇష్టం లేకపోయినా డబ్బుల కోసం ఆ జాబ్ చేస్తుంటాడు. ఎప్పటికైనా ఓ రెస్టారెంట్ పెట్టాలనేది ఆయన కోరిక. ఓ సారి తన కోరికనే స్నేహితులతో పంచుకోగ.. డబ్బుల కోసం యూట్యూబ్ లో ఘోస్ట్ వీడియోలు చేద్దామని సలహా ఇస్తారు. అనుకున్నట్లే మొదటి వీడియో బాగా వైరల్ అవుతుంది. రెండో వీడియో కోసం ఓ హెూస్ట్ హౌస్‌కి వెళ్తారు. అక్కడ వీరికి ఒక తాంత్రిక పుస్తకం దొరుకుతుంది. దాన్ని వాడి డబ్బులు సంపాదించుకోవాలనుకుంటారు. అందులో రాసి ఉన్నట్లుగా మంత్ర పూజ చేయగా.. నిమ్మకాయలోకి 200 ఏళ్ల క్రితం నాటి ఆత్మ వస్తుంది. ఆ ఆత్మకు ఆకలి ఎక్కువ. ఇంట్లో ఉన్న ఫుడ్ అంతా తినేస్తుంది. ఆ నిమ్మకాయలో ఉన్న ఆత్మను కట్టడి చేసేందుకు ప్రయత్నించగా.. పరమేశ్వర్ రూమ్‌లోకి వచ్చిన అంజిబాబు(ఫణి) శరీరంలోకి వెళ్తుంది. అంజిబాబు శరీరాన్ని ఆవహించిన ఆత్మను పొగొట్టేందుకు పరమేశ్వర్ గ్యాంగ్ చేసిన ప్రయత్నాలు ఏంటి? బక్క సూరి(వైవా హర్ష) ఎవరు? రెస్టారెంట్ పెట్టాలన్న పరమేశ్వర్ కోరిక నెరవేరిందా? లేదా? అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.



# భగత్ సింగ్ వేగం బాగుందయ్యా

ఎప్పుడు ఏ సమయంలో పవన్ కళ్యాణ్ బిజీ అవుతారో తెలియదు కాబట్టి తనకిచ్చిన బంగారం లాంటి డేట్లను వృథా చేయకుండా దర్శకుడు హరీష్ శంకర్ ఉస్తాద్ భగత్ సింగ్ ని పరుగులు పెట్టిస్తున్నారు. ఈ ఏడాది విడుదల లేకపోయినా పోస్ట్ ప్రొడక్షన్ కి ఎక్కువ సమయం కేటాయించి ప్రమోషన్ల కోసం ప్రత్యేక ప్లానింగ్ లో ఉన్నట్టు ఇన్ సైడ్ టాక్. ఇటీవలే ఒక పాట షూట్ పూర్తి చేసిన సంగతి తెలిసిందే. మొన్న పవన్ పుట్టినరోజుకి విడుదల చేసింది దాని స్టిల్లే. నిజానికి స్టెప్పుతో కూడిన చిన్న వీడియోని వదలాలనే ఆలోచన వచ్చిందట గాని ఓజి ఫీవర్ లో ఉన్న ఫ్యాన్స్ ని డిస్టర్బ్ చేయడం ఇష్టం లేక పోస్టర్ తో సరిపెట్టారు.ఇప్పుడు మరో సాంగ్ కోసం రంగం సిద్ధమైపోయింది. దినేష్ మాస్టర్ కొరియోగ్రఫీలో శనివారం నుంచి దీని షూట్ మొదలుపెట్టబోతున్నట్టు సమాచారం. ఇందులో కూడా క్రేజీ నృత్య భంగిమలు ఉంటాయని తెలిసింది. హరీష్ శంకర్ ముందు పలు సవాళ్లున్నాయి. తేరి రీమేకనే ప్రచారం ఉస్తాద్ భగత్ సింగ్ హైప్ మీద తీవ్ర ప్రభావం చూపించింది. ఇప్పుడిది ఒరిజినల్ కథని ఆయన చెబుతున్నారు కానీ తెరమీద చూశాక తప్ప అభిమానులు నమ్మలేని పరిస్థితి. ఇదలా ఉంచితే హైప్ లో పీక్స్ ని చూసిన ఓజి తర్వాత వస్తున్న సినిమాని హరీష్ శంకర్ డైరెక్ట్ చేశారు. సో ఆ హిట్టుని హీటుని అదే రీతిలో కొనసాగించాలి. అందుకే అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ ఉండేలా స్క్రిప్ట్ లో పలు మార్పులు చేసుకున్న హరీష్ శంకర్ మీద గబ్బర్ సింగ్ రేంజ్ విజయం ఇవ్వాల్సిన అతి పెద్ద బాధ్యత నెత్తి మీద ఉంది. ఇవి కాకుండా మిస్టర్ బచ్చన్ చేసిన గాయం పెద్దదే. రవితేజకో మర్చిపోలేని హిట్టు పడుతుందనుకుంటే పెద్ద డిజాస్టర్ దక్కింది.





## హైప్ పెంచుతున్న హీరోయిన్ పోస్ట్

టాలీవుడ్ యంగ్ హీరోయిన్ చిత్ర శుక్ల 'దక్ష' మూవీతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. మెడికల్ అండ్ సైకలాజికల్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ సినిమాలో మంచు లక్ష్మీ ప్రసన్న, సిద్ధిఖీ, కలెక్షన్ కింగ్, పద్మశ్రీ అవార్డు గ్రహీత మోహన్ బాబు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. డైమండ్ రత్నబాబు అందించిన కథతో తెరకెక్కుతున్న ఈ మూవీకి వంశీ కృష్ణ మల్లా దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో విశ్వంత్, మహేష్, విరేన్, తంబి దొరై, సముద్రఖని, కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రాన్ని మంచు ఎంటర్టైన్మెంట్స్, శ్రీ లక్ష్మీ ప్రసన్న పిక్చర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. అచ్చు రాజమణి సంగీతం అందిస్తోంది. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ మూవీ సెప్టెంబర్ 12న థియేటర్స్‌లోకి రాబోతుంది. ఈ విషయాన్ని తెలుపుతూ మూవీ మేకర్స్ హీరోయిన్ చిత్ర శుక్ల పాత్రకు సంబంధించిన పోస్టర్‌ను షేర్ చేశారు. ఇందులో ఆమె 'మిథిలా' పాత్రలో నటిస్తున్నట్లు వెల్లడించారు. ఇక ఈ విషయాన్ని తెలుపుతూ చిత్ర ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఓ ఆసక్తికర పోస్ట్ పెట్టింది. "మిథిలా ముఖం అమాయకంగా కనిపిస్తుంది. కానీ మీరు తెలుసు అనుకున్న.. ప్రతి దాన్ని బద్దలు కొట్టే రహస్యాలతో ఆమె పాత్ర ఉండబోతుంది. ప్రపంచంలో సున్నితమైన స్వరంతో ఉంటుంది. కానీ ఆమె సైలెన్స్‌ను బలహీనతగా పొరపాటు పడకండి. నియమాలను తిరగరాయడానికి 'దక్ష' మీ ముందుకు వస్తోంది" అనే క్యాప్షన్ జత చేసింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన పోస్ట్ ప్రేక్షకుల్లో హైప్ పెంచుతోంది.

# ఓనం స్పెషల్.. దిల్ రాజు భార్య చీరకట్టులో మెరిసిపోయిందిగా..!

ఈ ఏడాది సెప్టెంబర్ 5న మూడు పండుగలు ఒకేసారి రాగా, దేశవ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది. నేడు ఉపాధ్యాయ దినోత్సవం, మిలాద్-ఉన్-నబి, కేరళ రాష్ట్రంలో ఓనం.. ఈ మూడు వేడుకలు ఒకే రోజు రావడం విశేషం. ఇందులో ఓనం పండుగ కేరళలో చాలా ఫేమస్. కేరళలో అత్యంత ప్రాముఖ్యత కలిగిన ఈ పండుగని మలయాళీలు చాలా సంతోషంగా జరుపుకుంటారు.అయితే ఈ పండుగ సందర్భంగా ప్రముఖ నిర్మాత దిల్ రాజు భార్య తేజస్వినీ ఎంతో అందంగా ముస్తాబై సోషల్ మీడియాలో మెరిసింది. కేరళ ట్రెడిషనల్ వైట్ అండ్ గోల్డ్ చీరకట్టులో తేజస్వినీ ఆకట్టుకుంది. తన పండుగ లుక్ ఫొటోలు సోషల్ మీడియా వేదికగా షేర్ చేస్తూ, అందరికీ "ఓనం శుభాకాంక్షలు" తెలిపింది. ఓనం పండుగను పురస్కరించుకుని పలువురు సినీ ప్రముఖులు కూడా బ్యూటీఫుల్ మూమెంట్స్ ని సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకుంటున్నారు. తేజస్విని ఫొటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. "అందం అంటే ఇదే", "సింపుల్ అండ్ ఎలిగెంట్", "మలయాళ అమ్మాయి అనిపిస్తోంది" అంటూ నెటిజన్లు కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. గతంతో పోలిస్తే తేజస్వినీ ఇప్పుడు సోషల్ మీడియాలో మరింత యాక్టివ్‌గా మారింది. తన పర్సనల్ మరియు ప్రొఫెషనల్ లైఫ్ కు సంబంధించిన ఫొటోలు, వీడియోలను తరచూ ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకుంటోంది. ఓనం అంటే కేవలం పండుగ మాత్రమే కాదు, అది కేరళ సంస్కృతి, సంప్రదాయం.ఇది మహాబలి చక్రవర్తి ఆగమనాన్ని స్వాగతించే సందర్భం. సంప్రదాయ వస్త్రధారణ, పూకలం (పూల ముగ్గులు), సద్య (విందు భోజనం)లతో మలయాళీలు ఈ పండుగను ఘనంగా జరుపుకుంటారు. ఈ విధంగా, దిల్ రాజు భార్య తేజస్వినీ తన ట్రెడిషనల్ లుక్‌తో ఓనం వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గతంలో ఎక్కువగా భర్త దిల్ రాజు, తనయుడు అన్వి రెడ్డితో కలిసి దిగిన ఫోటోలు లేదా వీడియోలు షేర్ చేసేది తేజస్విని. కానీ ఇప్పుడు ఆవిడ పర్సనల్ ఫోటోలు ఎక్కువగా షేర్ చేస్తున్నారు.అవి తెగ వైరల్ అవుతున్నాయి.



Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com